VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★★ Regd No. 203

విశాలాంధ్ర

70764

విశాలాంధ్ర	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4.62	రు. 5.00
3 నెలలకు	13.86	15.00
6 నెలలకు	27.72	30.00
సంవత్సరమునకు	55.44	60.00

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 18 పైసలు
చందావివరాలు

సంపుటి 21 సంచిక 114 | విజయవాడ 20-7-71 మంగళవారం | 6 పేజీలు 15 పై.

రూర్కెలా ఉక్కు కర్మాగారం ప్రమాదంపై దర్యాప్తు కమిటీ

న్యూఢిల్లీ, జూలై 19

రూర్కెలా ఉక్కు కర్మాగారంలోని మెల్టింగ్ విభాగంలో జరిగిన [illegible] దర్యాప్తు చేసేందుకు ఉన్నతాధికార [illegible] నియమించినట్లు [illegible] ఉక్కు మంత్రిత్వ శాఖ [illegible] తెలిపారు.

ప్రకటించినవాటికన్నా అధికంగా పాక్‌కు అమెరికా ఆయుధాలు

చట్టాలు, ఆర్డినెన్సులు సమ్మెలను ఆపలేవు

ప్రభుత్వానికి శ్రీరాములు హెచ్చరిక

హైదరాబాద్, జూలై 19

సమ్మెలను శాశ్వతంగా నిషేధిస్తూ ఒక బిల్లును తీసుకరావాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను, అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు నేడొక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.

ఆ ప్రకటనలో యింకా యిలా అన్నారు:

"సమ్మె అనేమాటకే ప్రభుత్వం బెదిరిపోతున్నది. సమ్మెలను అణచి వేసేందుకు అదనపు అధికారాలు కావాలని అనవసరంగా ఆరాటపడుతున్నది. చట్టాలు, ఆర్డినెన్సుల ద్వారాగాక సమస్యలను కూలంకషంగా అర్థం చేసుకొని వాటిని సత్వరమే పరిష్కరించాలి అన్న భావంతో సమ్మెలను నివారించవచ్చు

ఇప్పటికైనా ప్రభుత్వం యీ బిల్లును ఉపసంహరించుకోవచ్చు. సమ్మెలకు అసలు కారణం ఏమిటో ఆలోచించవచ్చు.

ప్రభుత్వం నిరంకుశాధికారాల వత్తిడికి లొనై ఈ బిల్లును శాసనం చేస్తే, సమ్మెలను, చట్టాలు, ఆర్డినెన్సులు ఆపలేవన్న నగ్న సత్యాన్ని గుర్తించక తప్పదు

ఈ బిల్లును వ్యతిరేకించి, పరిస్థితిలోని వాస్తవాలను ప్రజల దృష్టికి తేవాలని లెజిస్లేటర్లకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మల్లారెడ్డి అరెస్టు

న్యూఢిల్లీలో

హైదరాబాద్, జూలై 18

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గద్దెల మల్లారెడ్డిని నేడు న్యూఢిల్లీలో పోలీసులు అరెస్టు చేశారని యు.ఎన్.ఐ. వార్తా సంస్థ తెలుపుతోంది. ఆయనను కరీంనగర్ జిల్లాకు తీసుకు వస్తున్నామని పోలీసు అధికార్లు హైదరాబాద్‌లో తెలిపారు.

వైద్య చికిత్సకై శ్రీమల్లారెడ్డి మాస్కో వెళ్ళనున్నారు. మాస్కో వెళ్ళే విమానం ఎక్కబోతుండగా పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌నుండి వచ్చిన వార్త ఆధారంగా పోలీసులు ఈ అరెస్టు చేశారు.

ప్రేలుడు పదార్థాల చట్టం క్రింద శ్రీ మల్లారెడ్డిని అరెస్టు చేశామని పోలీసులు చెప్పారు. ఇటి పరిస్థితులలో ఆయనను విదేశాలకు పంపడం సాధ్యంకాదని పోలీసులు చెప్పారు

విచారణ జరపడానికి శ్రీ మల్లారెడ్డిని కరీంనగర్‌కు తీసుకు వస్తున్నామని పోలీసులు చెప్పారు.

హైకోర్టు తీర్పుపై అప్పీలుకు సుప్రీంకోర్టు అనుమతి

మెడికల్ కళాశాలల సీట్ల విషయంలో -

న్యూఢిల్లీ, జూలై 19

రాష్ట్రంలో సాంఘికంగాను, విద్యా విషయకంగాను, వెనుకబడిన కులాలవారికి మెడికల్ కళాశాలల్లో సీట్లను రిజర్వు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు చెల్లనేరదని ఆంధ్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీలు చేసుకోవడానికి ఆంధ్ర ప్రభుత్వానికి నేడు సుప్రీం కోర్టు ప్రత్యేక అనుమతి యిచ్చింది.

హైకోర్టు తీర్పు అమలు జరపవలసిన అక్కర లేకుండా స్టే యివ్వవలసిందిగా ప్రభుత్వం పెట్టిన దరఖాస్తును కోర్టు త్రోసిపుచ్చింది

ఆంధ్ర ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం, అభ్యర్థుల కులం ప్రాతిపదికపై, మంచి అర్హతలుకల విద్యార్థులను త్రోసిపుచ్చి, అర్హతలేని విద్యార్థులకు ప్రోత్సాహం యిచ్చేందుకు సెలక్షన్ కమిటీకి 1970 ఆగస్టులో మెడికల్ కళాశాల ఎం.బి.బి.ఎస్. పరీక్షలలో అధికారం సంక్రమింపజేసినందుకు శ్రీ బలరాం, మరో 38 మంది అభ్యర్థులు ప్రభుత్వ ఉత్తర్వును హైకోర్టులో సవాలు చేశారు

దరఖాస్తుదారుల తెలియజేసిన అభ్యంతరాలన్నిటినీ హైకోర్టు అంగీకరించి, 31 మంది పిటిషనుదార్లకు మెడికల్ కళాశాలల్లో సీట్లు యివ్వవలసినదని హామీ యిచ్చి, రిట్ పిటిషన్ దాఖలు చేసుకున్నది.

హైకోర్టు ఉత్తర్వుపై స్టే యివ్వవలసిందిగా ప్రభుత్వం సుప్రీం కోర్టులో అప్పీలు చేసింది.

రాజ్యసభలో విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ వెల్లడి:

భారత్-అమెరికా సంబంధాలు దెబ్బతినగలవని హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 19

పాకిస్తాన్‌కు వెళుతున్న అమెరికా ఆయుధాలు ప్రభుత్వం బహిరంగంగా అంగీకరించిన వాటికన్నా ఎక్కువగా వుండవచ్చునని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో తెలియ చేశారు

ఈ సమస్యపై శ్రీ భూపేష్ గుప్త ప్రవేశ పెట్టిన సావధాన తీర్మానానికి సమాధానంగా ప్రకటన చేస్తూ పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా కొనసాగితే దాని ప్రభావం కారణంగా అమెరికా ద్విపక్ష సంబంధాలపై పడుతుందని, అంతేకాక ఈ ఉపఖండంలో శాంతి, స్థిరత్వానికే ప్రమాదకరం కాగలదని అమెరికాకు భారత్ తెలియచేసిందని శ్రీ సింగ్ అన్నారు

పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరా చేయటమంటే, పాకిస్తాన్ సైనిక పాలకుల కిరాతక కృత్యాలను ప్రోత్సహించడమే కాగలదు. బంగ్లాదేశ్ ప్రజలకు వ్యతిరేకంగా పాకిస్తాన్ సైనిక పాలకుల కొమ్ముకాసినట్లు కాగలదని విదేశాంగమంత్రి పేర్కొన్నారు.

రాజ్యసభలో పోయినవారం యీ విషయమై చర్చించి నెలరోజులు అయినా అమెరికా వైఖరిలో మార్పు రాకపోవటం విచారకరమన్నారు.

పాకిస్తాన్‌కు పంపిస్తున్న సైనిక సామగ్రి విలువ 150 లక్షల డాలర్లు వుంటుందని సెనెటరు చర్చి యిటీవల ప్రకటించినది దాదాపు వాస్తవం కావచ్చును.

అంత విలువగల ఆయుధాలు ప్రస్తుతం సరఫరా చేస్తుండవచ్చును. దాని [illegible] లభించే విడిభాగాలు, మారణాయుధాలు తిరిగి ఎవి చేయించేందుకు ఉపకరిస్తాయి

ఈ విషయంలో భారత్ అభిప్రాయాలను అమెరికాకు నిర్ద్వంద్వంగా తెలియచేయటం జరిగిందన్నారు.

ఓర్పును పాటించవలసిందిగా భారత దేశాన్ని కోరుతున్న అమెరికా, పరిస్థితిని తీవ్రతరం చేసే వైఖరిని తీసుకోవటం ఆశ్చర్యకరమన్నారు

భూపేష్ డిమాండ్

చర్చ సందర్భంగా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా మాట్లాడుతూ వాషింగ్టన్‌లో వివాదాస్పదమైన శ్రీ యల్.కె. ఝాని వెనక్కు పిలిపించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ డిమాండ్‌ను శ్రీస్వరణ్ సింగ్ త్రోసిపుచ్చారు.

శ్రీ ఝా బాగా పని చేశారు. అతిథేయ దేశం వైఖరిపై ఆధారపడి రాయబారి పనిని నిర్ణయించలేం అని శ్రీ సింగ్ అన్నారు.

పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా పట్ల నిరసన వ్యక్తం చేయటంలో తన అధికారాన్ని శ్రీ ఝా ఉపయోగించలేదని శ్రీ గుప్తా పేర్కొన్నారు

శ్రీ గుప్తా అభిప్రాయంతో స్వరణ్‌సింగ్ ఏకీభవించలేదు ఆయుధ సరఫరా, హత్యాకాండను మన్నించడం, అత్యాచారాలను ప్రోత్సహించడం కాగలదని శ్రీ ఝా తన నిరసన వ్యక్తంలో పేర్కొన్నారని ఈ భాష తీవ్రంగానే వున్నదని స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు

టిక్కాఖాన్ ఇంటిపై దాడి

అగర్తలా, జూలై 19

పశ్చిమ పాక్ సైనిక నియంతలచే తూర్పు బెంగాల్ గవర్నర్‌గా నియమింపబడిన జనరల్ టిక్కాఖాన్ వ్యక్తిగృహంపై బంగ్లాదేశ్ విముక్తియోధులు జూలై 7న పగలు దాడిచేసినట్లు ఆలస్యంగా ఇక్కడికి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది.

విముక్తియోధులు ఒక జీపులో కూర్చొని, జీపు వెళుతుండగా టిక్కాఖాన్ భవనంపై కాల్పులు జరిపారు కాల్పులలో, భవనంముందు కాపలావున్న ఒక సైనికుడు మరణించగా మరో సైనికుడు తీవ్రంగా గాయపడ్డాడు.

ప్రభుత్వరంగ పరిశ్రమల లాభాల్లో కార్మికులకు వాటా

కేరళ ప్రభుత్వ పరిశీలన

తిరువనంతపురం, జూలై 19

ప్రభుత్వరంగం పరిశ్రమలలోని కార్మికులకు లాభాలలో వాటా కల్పించే పథకాన్ని ప్రవేశ పెట్టే విషయాన్ని కేరళ ప్రభుత్వం పరిశీలిస్తున్నది

రాష్ట్ర పారిశ్రామిక మంత్రి శ్రీ యన్. ఇ. బలరామ్ రాష్ట్ర శాసనసభలో నేడీ విషయాన్ని వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వరంగ పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు ప్రవేశం కల్పించబడుతుందని ఆయన చెప్పారు.

కేరళ ప్రభుత్వ రంగంలో ఆరు పరిశ్రమలున్నాయన్నారు. కేరళ కెమికల్స్ లిమిటెడ్ యాజమాన్యంలోని కార్మిక ప్రతినిధులను ఎన్నుకొనేందుకై ఎన్నికలు జరిగాయన్నారు. ఇతర పరిశ్రమలలో గూడ యిందుకై తగిన చర్యలు తీసుకొనటం జరిగిందన్నారు.

"శాల్యూట్"తో "అపోలో" సంధానానికి యత్నాలు

వాషింగ్టన్, జూలై 18

అమెరికా మానవసహిత అంతరిక్ష నౌక "అపోలో"ను సోవియట్ అంతరిక్ష పరిశోధన వేదిక "శాల్యూట్"తో అనుసంధించే ప్రతిపాదనను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు, అమెరికా అంతరిక్ష పరిశోధన విభాగం సీనియర్ అధికారి నేడు తెలియచేశారు

అనుసంధాన ఉమ్మడి పరిశోధనను గురించి అధ్యయనం ప్రారంభమయిందని నాసా డిప్యూటీ అధిపతి డెరిమైన్సు వెల్లడించారు.

న్యూయార్కు టైమ్సు పత్రికకిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ కార్యక్రమంపట్ల అంతరిక్ష లేబరేటరీను 1974 నాటికి ప్రారంభించవచ్చునని, దీనితో అంతరిక్షానికి వెళ్ళివచ్చే షటిల్ సర్వీసు ప్రారంభమవుతుంది.

చంద్రునినుండి ప్రయాణీకులతిరిగివచ్చే సందర్భంలో వదిలిపెట్టే రాకెట్లను అంతరిక్ష వాహనాలను ఉపయోగించే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్నారు. సోవియట్ అంతరిక్ష వేదికతో అనుసంధించే విధంగా యంత్రాలను ఏర్పాటు చేయాలి

అంతరిక్ష సహకారంపై సోవియట్ శాస్త్రవేత్తలు, నాసా ప్రతినిధులు గత నెలలో చర్చలు జరిపారు.

మరుపిళ్ళ చిట్టి మృతి

విజయవాడ, జూలై 19

స్థానిక కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ మరుపిళ్ళ చిట్టి గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో నిన్న సాయంత్రం 6.30 గంటలకు మరణించారు.

ఆయన కొంతకాలంగా అస్వస్థులై ఉన్నారు. నిన్న మధ్యాహ్నం ఆయనను గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. అనంతరం కొద్ది గంటలకే ఆయన మృతి చెందారు.

శ్రీ చిట్టి వయస్సు 74 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఇద్దరు మగపిల్లలు ఉన్నారు.

శ్రీ మరుపిళ్ళ చిట్టి భౌతికకాయాన్ని రాత్రి విజయవాడ తీసుకొని వచ్చారు.

వారి భౌతికకాయాన్ని ప్రజలు [illegible] చూచుటకు వీలుగా వారి ఇంటిముందు ఎత్తయిన ప్రదేశంలో వుంచారు

వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో భౌతిక

(మిగతా 2 వ పేజీలో)

స్వల్పకాల బి.ఇడి. కోర్సు రద్దు

హైదరాబాద్, జూలై 19

ఆంధ్ర ప్రాంతంలో స్వల్పకాల బి.ఇడి. కోర్సు 1970 సెప్టెంబరు నుండి రద్దయింది. అయితే తెలంగాణా ప్రాంతంలో ఒకటి రెండు సంవత్సరాలు మాత్రమే కొనసాగించి రద్దు చేయటం జరుగుతుందని శాసన మండలిలో విద్యాశాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు, శ్రీ వి. భుజంగరావు ప్రభృతులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

రెండు సంవత్సరాల సెకండరీగ్రేడ్ ట్రెయినింగ్ పొందిన ఉపాధ్యాయులు క్రమేణ పట్టభద్రులయితే వారి సౌకర్యార్థం ప్రవేశపెట్టిన ఈ స్వల్పకాల కోర్సును తొలగించడంవల్ల అలాంటి ఉపాధ్యాయులు నష్టపోతున్నారని, కనీసం 9 నెలల బి.ఇడి. కోర్సునైనా పూర్తిచేసేటందుకు అట్టి ఉపాధ్యాయులకు తగిన అవకాశం కల్పించాలని శ్రీ వి. వి. రామారావు ప్రభృతులు పట్టుపట్టారు.

ఉన్నత పాఠశాలలో బి.ఇ.డి. ట్రెయినింగ్ పొందిన ఉపాధ్యాయుల కొరతవున్నప్పుడు స్వల్పకాలకోర్సు ప్రవేశపెట్టటం జరిగిందని, అయితే ప్రస్తుత పరిస్థితి మెరుగు కావటం చేత స్వల్పకాల కోర్సును ఎత్తివేయటం జరిగినది అని మంత్రి అన్నారు.

వెంటనే బంగ్లాదేశ్‌ను గుర్తించాలి: రాష్ట్ర శాసనమండలిలో అన్ని పక్షాల డిమాండ్

హైదరాబాద్, జూలై 19

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని తక్షణమే గుర్తించాలని, ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో నేడు ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెస్ సభ్యులు కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా సభ్యులు పై విధంగా డిమాండ్ చేశారు.

గవర్నరు ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానాన్ని కాంగ్రెస్ సభ్యులు శ్రీ యస్. వెంకటసుబ్బయ్య ప్రతిపాదించారు.

ఈ సందర్భంగా శ్రీ వెంకటసుబ్బయ్య బంగ్లాదేశ్ సమస్యను ప్రస్తావిస్తూ 1947 లో జరిగిన దేశ విభజన ఫలితంగానే బంగ్లాదేశ్ ఏర్పడిందని అన్నారు దేశ విభజనను మన నాయకులు అంగీకరించి చారిత్రాత్మకమైన తప్పిదాన్ని చేశారని అన్నారు. ప్రపంచ అభిప్రాయంకోసం వేచిచూచే బదులు బంగ్లాదేశ్‌ను గుర్తించటంలో భారతదేశం అగ్రగామి పాత్రవహించాలనిఅన్నారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించాలన్న డిమాండ్‌ను కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులంతా బలపరిచారు

జిల్లా మహాసభలపై శ్రీ రాజశేఖరరెడ్డి సూచన

హైదరాబాద్, జూలై 19

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యన్. రాజశేఖరరెడ్డి జిల్లా మహాసభలపై క్రింది సూచనలు చేశారు.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం ఆగస్టు 14 నుండి 20 వ తేదీ వరకు జరుగుతుంది అందుచేత ఆగస్టు 12 నుండి 22 వ తేదీవరకు జరిగే జిల్లామహాసభలకు జాతీయ సమితి సభ్యులలో ఏ ఒక్కరూ హాజరు కాలేరు ఈ కారణంగా జిల్లా కమ్యూనిస్టు సమితి మహాసభలను ఆగస్టు 12 వ తేదీ ముందుగా గాని, ఆగస్టు 22 తరువాత గాని నిర్వహించాలి

శ్రీశైల ప్రాజెక్టు అధికార్ల నిరంకుశ చర్య

500 మంది కార్మికులతొలగింపుకై నిర్ణయం

(విశాలాంధ్ర విలేఖరి)

శ్రీశైలం జూలై 19

దాదాపు 500 మంది మస్టర్ రోల్ వర్క్‌చార్జ్‌డ్ కార్మికులను జూలై 21 రిట్రెంచ్ చేసేందుకై శ్రీశైలం ప్రాజెక్టు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు

ఎంప్లాయీస్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు శ్రీ పూర్ణయ్య జూలై 7న సూపరింటెండెంట్ ఇంజనీర్ను కలుసుకొని కార్మికులను రిట్రెంచ్ చేయవద్దని కోరారు అవసరంగావున్న కార్మికులను రాష్ట్రంలోని యితర ప్రాజెక్టులలో చేర్చవచ్చునని సలహా యిచ్చారు

కార్మికులను నిర్దాక్షిణ్యంగా రిట్రెంచ్ చేసిన ప్రాజెక్టు ప్రాంతంలో తీవ్రమైన పరిణామాలు ఉత్పన్నం కాగలవని శ్రీ పూర్ణయ్య సూపరింటెండెంట్ ఇంజనీరును ఒక దశలో హెచ్చరించారు.

రిట్రెంచ్‌మెంటును తీవ్రంగా వ్యతిరేకిస్తూ జూలై 11న కార్మికులు పెద్ద ప్రదర్శనను జరిపారు.

గత సంవత్సరం సెప్టెంబరులో ప్రాజెక్టు అధికారులు 602 మంది కార్మికులను రిట్రెంచ్ చేశారు. యూనియన్ రెండుమాసాలపాటు ఆందోళన జరిపింది. యూనియన్ నాయకులు భాస్కరన్ పిళ్ళై, రామిరెడ్డిలు యీ ఆందోళనలో తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేశారు. భవిష్యత్‌లో ఎలాంటి రిట్రెంచ్‌మెంట్ వుండదని విద్యుత్ శాఖామంత్రి, ముఖ్యమంత్రి ఆ సమయంలో హామీ యిచ్చారు

హామీలకు విరుద్ధంగా నిరాధార కారణాలతో రిట్రెంచ్ చేస్తున్నారు. [illegible] ప్రాజెక్టులో తీసుకొనే పనులు రిట్రెంచ్ చేస్తున్నారు. కార్మికుల యూనియన్‌గాక స్థానిక వర్తకుల అసోసియేషన్, కంట్రాక్టర్లు అధికారుల చర్యను వ్యతిరేకిస్తున్నారు. పార్లమెంట్ సభ్యులు, ప్రముఖ శాసన సభ్యులు రిట్రెంచ్‌మెంట్‌ను ఆపుచేయవలసిందిగా కోరుతూ టెలిగ్రాములు పంపారు

ఏ ఒక్క కార్మికుని రిట్రెంచ్ చేయవద్దని ప్రాజెక్టు అధికారులకు సలహా ఇవ్వవలసిందని ప్రత్యామ్నాయ ఉపాధికల్పన చేయాలని యూనియన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

తీవ్రమైన పరిణామాల బాధ్యతను ప్రాజెక్టు అధికారులే వహించవలసి వుంటుందని యూనియన్ హెచ్చరించింది.

ఐ.రా.స. నిపుణులకు ఆహ్వానం

న్యూఢిల్లీ, జూలై 19

గంగా - కావేరీ నదుల అనుసంధానానికి ప్రభుత్వం ప్రతిపాదించిన స్కీమ్ యీ పథకాన్ని పరిశీలించే నిమిత్తం ఐ.రా.స. నిపుణుల బృందాన్ని ఆహ్వానించటం జరిగిందని కేంద్ర జల విద్యుత్ శాఖ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడు రాజ్యసభలో తెలియజేశారు.

గంగానది మిగులు జలాలను దక్షిణాదికి తీసుకురావటమే ఈ పథకం వుద్దేశ్యమని శ్రీ రాజ్‌నారాయణ్ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు ఈ పథకంవల్ల దక్షిణ బీహార్‌లోని మెట్టప్రాంతాలకు, హజారీబాగ్ జిల్లాలకు నీటిపారుదల సౌకర్యాలు లభించగలవన్నారు.

రాయలసీమబోర్డుకు చట్టబద్ధ అధికారం

శాసన మండలిలో కాంగ్రెసు సభ్యుని సూచన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూలై 19

రాయలసీమబోర్డును చట్టబద్ధ అధికారాలు గల బోర్డుగా ఏర్పాటు చేయాలని రాయలసీమలో ప్రభుత్వ రంగంలో పరిశ్రమలను నెలకొల్పాలని నేడు శాసన మండలిలో గవర్నరు ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై చర్చను ప్రారంభిస్తూ కాంగ్రెసుపార్టీ సభ్యుడు శ్రీ వివర్తి వెంకట సుబ్బయ్య కోరారు.

కృష్ణానది జలాలను పెన్నకు తరలించి తద్వారా కొంత ప్రాంతానికి నీటిపారుదల సౌకర్యాలు కల్పించాలని గోదావరి నీటిని కృష్ణ నదిలో కలపాలని అందుకు పథకాలు బ్రిటిష్ కాలంనుండి కూడా వున్నాయని శ్రీవివర్తి అన్నారు.

పట్టణ ఆస్తులపై పరిమితి విధించటాన్ని బలపరుస్తూ గరిష్ఠపరిమితి మూడు లక్షలకు మించి వుండకూడదని తన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు.

అనంతపురం సభ్యుడు జూపూడి యజ్ఞనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలను కార్యాలయాలను వికేంద్రీకరణ చేయాలని, హైకోర్టు బెంచ్ ఒకటి రాయలసీమ, సర్కారు జిల్లాల కేంద్రస్థానమైన నగరంలో పెట్టాలని సూచించారు.

గరిష్ఠపరిమితి ఆర్డినెన్సులు జారీచేస్తేనే ప్రభుత్వానికి తోడ్పాటు :

బీహార్ కమ్యూనిస్టు కార్యవర్గ తీర్మానం

పాట్నా, జూలై 19

ప్రస్తుతం వున్న భూ గరిష్ఠ పరిమితిని, పట్టణ ప్రాంతాల మీద నిర్ణయించిన గరిష్ఠ పరిమితిని అమలు జరపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్సులు జారీచేస్తే ప్రభుత్వానికి తోడ్పాటు యిచ్చే విషయాన్ని పరిశీలించడానికి సుముఖంగా వున్నట్లు బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఒక తీర్మానాన్ని నిన్న ఆమోదించింది.

జూలై 18న ప్రారంభమైన సమావేశంలో ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటు ఉపసంహరించిన విషయం గుర్తుచేసింది.

సమావేశాలు కమిటీ కార్యకలాపాలను [illegible] అంగీకరించిన [illegible] కాంగ్రెస్ పార్టీ [illegible] కార్యక్రమం [illegible].

రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి హామీ

న్యూఢిల్లీ, జూలై 19

వివిధరకాల వస్తువులను ఉత్పత్తి చేయవలసిందిగా బయటి సంస్థలను అడిగినంత మాత్రాన ఆర్డినెన్సు ఫ్యాక్టరీల ఉత్పత్తి శక్తి ఏ విధంగాను దెబ్బతినదని రక్షణ ఉత్పత్తి శాఖ సహాయమంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు లోక్‌సభకు హామీ యిచ్చారు. [illegible] కేంద్ర [illegible] అధికారం [illegible] శ్రీ రామ [illegible] సమాధానం ఇచ్చారు.

టైర్ల ఉత్పత్తి ఫ్యాక్టరీల స్థాపనకు అనుమతి

న్యూఢిల్లీ, జూలై 19

దేశంలో టైర్ల ఉత్పత్తిని పెంచే నిమిత్తం మరో 11 ఫ్యాక్టరీలను నిర్మించడానికి కేంద్రం అనుమతించిందని పారిశ్రామిక అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ మొయినుల్ హక్ చౌదరి నేడు రాజ్యసభలో తెలియజేశారు

ఈ 11 ఫ్యాక్టరీలు [illegible] 8 లక్షల 40 వేల టైర్లను [illegible] అన్నారు.

ప్రస్తుతం వున్న టైర్ల ఫ్యాక్టరీల ఉత్పత్తి [illegible] అనుమతించేందుకు [illegible].


కష్టాల్లోనే నిత్యం కాపురముంటాడండి
చిట్టిపేకలో ఎంతో వెలుగులిరిగిన మనుషుడండి
సిసింద్రీ చిట్టిబాబు
LAKSHMI

అమాయకురాలు
తల్లిదురదృష్టం కూతురిని వెంటాడుతుందా?
వయసులో కాలుజారిన కన్నెపిల్లకరుణామయగాథ!

లండన్‌లో అమెరికా, చైనా వ్యతిరేక ప్రదర్శనలు

4 వేల మంది తూర్పుబెంగాలీలచే

లండన్, జూలై 19

పశ్చిమ పాకిస్తాన్ సైనిక పాలకులకు సైనిక, ఆర్థిక సహాయం చేస్తున్నందుకు నిరసన వ్యక్తంచేస్తూ నేడిక్కడ 4 వేల మంది తూర్పు బెంగాలీయులు అమెరికా, చైనా వ్యతిరేక ప్రదర్శనలు చేశారు.

ప్రదర్శనలు అమెరికా రాయబార కార్యాలయం ముందు, చైనా ఛార్జి-డి-ఎఫైర్సు కార్యాలయం ముందు జరిగాయి.

ప్రదర్శకులు నిరసన పత్రాన్ని అమెరికా రాయబార కార్యాలయం అధికారులకు అందచేశారు. చైనా కార్యాలయం వారు మాత్రం నిరసన పత్రాన్ని తీసుకోలేదు.

రెండు భవనాలకు ఉక్కు శిరస్త్రాణాలను ధరించిన పోలీసులు కాపలా కాచారు.

గుజరాత్‌లో భారీ వర్షాలు

అహమ్మదాబాద్, జూలై 18

గుజరాత్ అంతటా నేడు నాలుగవ రోజు భారీ వర్షాలు పడ్డాయి. ఈ వర్షాల వల్ల రైళ్ళు ఇతర వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

సౌరాష్ట్ర ప్రాంతంలో రైళ్ళ రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. సౌరాష్ట్ర జనతా, సౌరాష్ట్ర మెయిలు 6 గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

జామ్‌నగర్ వద్ద అజినది పొంగుతున్నదని, జోడియా-అంబాలా రహదారి మార్గంలో వున్న వంతెన నీటిలో మునిగిపోయిందని వరద నిరోధక కేంద్రంనుంచి వచ్చిన సమాచారం తెలిపింది.

ప్రకటన

డాక్టరు నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, విజయవాడ 1971 సం॥ బి.ఎ.ఎం.ఎస్. డిగ్రీ కోర్సునందు ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కొరకు జీవ భౌతికశాస్త్రములతో పి.యు.సి. లేక దానికి సమమైన అర్హతలుగల అభ్యర్థులు ది. 26-7-71 సాయంత్రం 5 గంటల వరకు కళాశాల ప్రిన్సిపాల్‌కు దరఖాస్తులు పంపవచ్చును.

ఈ దిగువ సూచించిన పద్దు క్రింద సరియైన ప్రభుత్వ ఖజానాలో ఒక రూపాయి చెల్లించి ఆ చలానాను వ్యక్తిగతంగాగాని లేక స్వంత చిరునామాగల 0.25 పైసల విలువగల తపాలా బిళ్ళలు అంటించి పోస్టు కవరుతోసహా పోస్టుద్వారాగాని దాఖలుచేసి దరఖాస్తు పత్రములను ప్రిన్సిపాల్, డాక్టరు నోరి రామశాస్త్రి, ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలం, విజయవాడ (రాజారంగ అప్పారావు వీధిలోని రాజకుమారి టాకీసు ఎదుట) నుంచి తేది 26-7-71 సాయంత్రం 5 గంటలలోగా పొందవచ్చును.

"XXIII Medical
(a) Medical Schools & Colleges - Fees 3 - Ayurvedic Colleges - Dr. Nori Rama Sastry Govt. Ayurvedic Collage- Vijayawada Cost of Application for Admission'

గమనిక: చెక్కులు, పోస్టలు ఆర్డర్లు, మనియార్డర్లు అంగీకరింపబడవు

డా. ఎస్. వెంకటేశ్వరశాస్త్రి
ప్రిన్సిపాల్
డాక్టరు నోరి రామశాస్త్రి ప్రభుత్వ
ఆయుర్వేద కళాశాల, విజయవాడ.

రాజ్యాంగాన్ని సవరించడం అవసరం

శ్రీ గే అభిప్రాయం

న్యూఢిల్లీ, జూలై 1

ప్రాథమిక హక్కులను సవరించేందుకు పార్లమెంటుకు అధికారం లేదని గోలక్‌నాథ్ కేసులో యిచ్చిన తీర్పు ఫలితంగా సృష్టింపబడిన సంక్షోభాన్నుండి బయట పడేందుకు, 368వ అధికరణాన్ని జాగ్రత్తగా ఆలోచించి సవరించడం ఒక్కటే మార్గమని కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి శ్రీ ఆర్.యస్. గే అన్నారు.

ఇకముందు రాజ్యాంగానికి సవరణలు ప్రవేశపెట్టేందుకు ప్రస్తుతం అవసరమయ్యే మెజారిటీ కంటె ఎక్కువ మెజారిటీ అవసరమని నిర్ణయించి, రాజ్యాంగాన్ని సవరించడం, మరింత కష్టతరమయ్యేలా చేయాలని "బ్యాంకుల జాతీయకరణ- రాజ్యాంగం" అనే శీర్షికతో శ్రీ గే రాసిన కొత్త పుస్తకంలో ఒక ప్రతిపాదన చేశారు.

ప్రస్తుతం పార్లమెంటు ఉభయ సభలలోను 50 శాతం మంది హాజరైన, ఓటు చేసిన సభ్యులలో మూడింట రెండు వంతుల మంది సభ్యులు అనుకూలంగా ఓటు చేస్తే రాజ్యాంగ సవరణబిల్లు ఆమోదించబడుతుంది.

గోలక్‌నాథ్ కేసు విషయంలో సుప్రీం కోర్టు తన అభిప్రాయాన్ని మార్చుకొనే అవకాశం కలదని శ్రీ గే భావిస్తున్నారు.

విజయవాడ బస్సు ప్రమాదాలలో మృతుల సంఖ్య

హైదరాబాద్, జూలై 19

విజయవాడ మునిసిపాలిటీ లిమిట్సులో 1970 మొదటి 8 నెలలలో జరిగిన బస్సు ప్రమాదాలలో 22 మంది చనిపోయారు.

ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

ఇన్ని ప్రమాదాలు జరిగినా,నిబంధనలలో స్పీడ్‌లిమిట్ మీటర్లను ప్రభుత్వం ప్రవేశ పెట్టటంలేదని మంత్రి అన్నారు.

విజయవాడలో 1970 డిసెంబరు 27వ తేది నుండి 31 వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ సైన్స్ ప్రదర్శనవలన రు. 23,676 లు ఖర్చయిందని విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీఅప్పికట్ల జోసెఫ్ ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

1972లో కేరళ ఎన్నికలు

కేరళ కాంగ్రెస్ జోస్యం

త్రిచూరు, జూలై 18

ఆరు మాసాలలోపుగా శ్రీ అచ్యుతమీనన్ మంత్రివర్గం అధికారంనుంచి పడిపోతుందని, శాసనసభ ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమవుతున్నదని కేరళ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ కురువిలాకున్నేల్ నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

ఇక్కడ బీహారులో వస్తున్న పరిణామాలు శ్రీ అచ్యుతమీనన్ మంత్రివర్గానికి ప్రమాదకరమని ఆయన అన్నారు.

ఐ. రా. స. లో చైనా ప్రవేశానికి బ్రిటన్ తోడ్పాటు

వాషింగ్టన్, జూలై 18

ఐక్యరాజ్య సమితిలో చైనా ప్రవేశానికి అనుకూలంగా యీ సారి ఓటు చేస్తానని బ్రిటన్, అమెరికాకు తెలియచేసింది. అమెరికా ఎటువంటి వైఖరితీసుకున్నా బ్రిటన్ చైనా సభ్యత్వాన్ని బలపరుస్తుంది.

ఈ విషయాన్ని అమెరికా అధికారులు నేడిక్కడ తెలియచేశారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన అసెంబ్లీలో చైనాకు ప్రాతినిధ్యం లభించకుండాచేసే ఎటువంటి అమెరికా తీర్మానాన్ని బలపరచేదిలేదని హీత్ ప్రభుత్వం అమెరికాకు తెలియచేసింది.

ఇతర దేశాలు అంటే కెనడా ఇటలీ దేశాలు బ్రిటన్‌ను అనుసరించవచ్చును. అందువలన చైనా సభ్యత్వాన్ని అడ్డుకొనే ప్రయత్నమేదైనాచేస్తే అమెరికా ఘోరమైన ఓటమిని ఎదుర్కొనవలసి వస్తుంది.

అయితే నూతన పరిణామాల వలన చైనా ప్రవేశాన్ని అమెరికా బలపరిచినా తైవాన్ బహిష్కరణను బలపరచదు.

అయితే అధ్యక్ష సలహాదారుడు హెన్రీ కిసింజర్ చైనా ప్రధానితో జరిపిన చర్చలు దృష్టిలో పెట్టుకుని నూతన విధానాన్ని రూపొందించారు. దానిని త్వరలో ప్రకటించవచ్చును.

ఈ సంవత్సరాంతం లోపల తైవాన్‌లో వున్న బ్రిటీష్ కాన్సలును ఉపసంహరించుకుంటారు. తరువాత బ్రిటన్, చైనాలు పూర్తి దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకుంటాయి

బంగ్లాదేశ్‌లో పాక్ పాలకుల జనహత్య

కాశ్మీర్ ముఖ్యమంత్రి విమర్శ

శ్రీనగర్, జూలై 18

పాకిస్తాన్ సైన్యం బంగ్లాదేశ్ ప్రజలపై జరుపుతున్న జనహత్యను కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్ విమర్శించారు.

ఇక్కడకు 120కిలో మీటర్ల దూరంలో వున్న లోలాబ్ లోయలో స్థానిక ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ 1947 లో పాకిస్తాన్ ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులను సవివరంగా వివరించారు. అధికార దాహంతో బంగ్లాదేశ్‌లో లక్షలాదిమంది ప్రజలను సైనిక పాలకులు మూకుమ్మడిగా హత్యచేస్తున్నారన్నారు

ఎన్నికయిన ప్రతినిధులకు అధికారాన్ని బదిలీచేయాలని బంగ్లాదేశ్ ప్రజలు కోరుతున్నారు అయితే ఈ కోర్కెకు బదులుగా వారికి తుపాకిగుండ్లు లభించాయన్నారు

తూర్పు భాగాన్ని కాలనీగా చేసేందుకు అవామీలీగ్ నాయకులను, మేధావులను విద్యార్థులను, డాక్టర్లను, ఉపాధ్యాయులను చంపివేసేందుకు యాహ్యాఖాన్ ముఠా కుట్ర పన్నిందన్నారు. యాహ్యాఖాన్ జరుపుతున్న యీ చర్యలు హిట్లర్, చంఘీజ్‌ఖాన్‌ల చర్యలతో సరిపోల్చవచ్చని పేర్కొన్నారు.

ఈ వాస్తవాలు కాశ్మీర్ ప్రజలకేకాక మొత్తం ముస్లిం ప్రపంచానికే గుణపాఠాన్ని నేర్పుతాయని అన్నారు.

భారత్‌లో చేరాలని కాశ్మీర్ ప్రజలు 1947 లో తీసుకున్న నిర్ణయం తెలివైనదని ప్రస్తుత ఘటనలు రుజువు చేశాయి. మహమ్మద్ అలీజిన్నా ప్రకటించిన రెండు దేశాల సిద్ధాంతాన్ని కాశ్మీర్ ప్రజలు మొదట తిరస్కృతం చేశారని ముఖ్యమంత్రి అన్నారు

ఉద్యోగుల-కార్మిక సమైక్యత ప్రాతిపదికగా ఉద్యమం

ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ సమావేశంలో శ్రీరామకృష్ణారావు ఉద్ఘాటన

విజయవాడ, జూలై 19

ఇటీవల కాలంలో ఉద్యోగుల ఉద్యమ సందర్భంలో ఆవిర్భవించిన కార్మికుల, ఉద్యోగుల సమైక్యతను పునాదిగా భవిష్యత్ ఉద్యమాన్ని నిర్మించాలని, పోరాటాలను విస్తృతపరచుటకు ఆయత్తం కావాలని, ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) కౌన్సిల్ రెండోరోజు సమావేశంలో రాష్ట్ర ఎన్. జి. వో. సంఘాధ్యక్షులు, జె. సి. ఎ. కన్వీనర్ శ్రీ బి. బి. రామకృష్ణారావు ప్రసంగిస్తూ అన్నారు.

ప్రదేశ్ ఫెడరేషన్ కౌన్సిల్ రెండోరోజు సమావేశంలో నాలుగు సంఘాల తరఫున శ్రీ బి. బి. రామకృష్ణారావు, ప్రదేశ్ టీచర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి రాష్ట్ర మున్సిపల్ కార్మిక నాయకులు శ్రీ కూనాడ సీతారామయ్య, పశ్చిమ కృష్ణా ఎన్.జి.వో. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె దాలినాయుడు, ఎ.పి.టి.ఎఫ్. [illegible] కార్యదర్శి ఎస్ వెంకటరామయ్య తమ సౌహార్దతను, సహకారాన్ని వ్యక్తం చేస్తూ [illegible].

సమావేశాన్ని ప్రారంభించుతూ రాష్ట్ర జె. సి. ఎ. కార్యవర్గ సభ్యులు శ్రీ శ్రీరామమూర్తి ప్రసంగించుతూ సమ్మె కాలంలో కార్మికులు, ఉద్యోగులు అపూర్వ త్యాగాలు ప్రదర్శించారని ఈ త్యాగాలు వృథా కావని, సమ్మె అనుభవాలను స్వీకరించి, మిగిలిన సమస్యల పరిష్కారానికి తీవ్ర కృషి జరపాల్సి వుందని అన్నారు.

ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ పి. విజయరామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ వార్షిక పరీక్షలపై చేసిన ప్రకటన హర్షించ తగిందేనని. అయితే విద్యార్థుల స్థాయిని పరీక్షించుటకు శాస్త్రీయ విధానాలను అన్వేషించాలి అన్నారు

మున్సిపల్ కార్మికులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించడానికి అవసరమైన రు. 30 లక్షలు లేవని చెప్పిన ప్రభుత్వం గజిటెడ్ ఉద్యోగులపై కోటి రూపాయలు ఖర్చు పెట్టడానికి పూనుకోవడం చూస్తే, ఉన్నతవర్గాల పట్ల ప్రభుత్వానికున్న మమకారం వెల్లడవుతున్నదని అన్నారు

మిగిలిపోయిన సమస్యలపై ఆందోళన సాగించాలని శ్రీ విజయరామరాజు ఈ క్రింది సూచనలను చేశారు:

ఫెడరేషన్ పక్షాన రెండువేలమంది ఉపాధ్యాయులు హైదరాబాద్ వెళ్ళి శాసనసభ్యులను కలుసుకొని, సహకారాన్ని పొంది, శాసనసభ ద్వారా ప్రభుత్వంపై వత్తిడి తేవాలని. వేలాది ఉపాధ్యాయుల సంతకాలను సేకరించి ప్రభుత్వానికి విజ్ఞప్తి పత్రాలను పంపాలని, స్థానిక సమస్యలపై కూడా ఆందోళన కార్యక్రమాలను చేపట్టాలని సూచన చేశారు.

సమావేశంలో శ్రీయుతులు జి. మిషక్, కె. నాగముని బి. వి. సుబ్బయ్య, చిక్కం నాగేశ్వరరావు తీర్మానాలను, నిబంధనావళికి సవరణలను ప్రతిపాదించగా చర్చించి, ఆమోదించారు

సమావేశంలో ఆమోదించిన తీర్మానాలు: ఉద్యోగుల, కార్మికుల వారి త్యాగాత్మకమైన సమ్మె సందర్భంగా మే 12 వ తేదీన తిరుపతిలో పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన శ్రీ బదరీనారాయణ కుటుంబానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారికుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని సమావేశం వ్యక్తం చేసింది

రోదసీ పరిశోధనలో అంతరిక్షంలో 24 రోజులు సంచరించి అమూల్యమైన విజ్ఞాన శాస్త్ర విషయాలను సేకరించి, తిరిగి వస్తూ మరణించిన రష్యన్ వ్యోమగాములు ముగ్గురికి సమావేశం శ్రద్ధాంజలి ఘటించింది.

సమ్మె విరమణ సందర్భంలో ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ప్రభుత్వ నిర్ణయానికే వదిలినప్పటికీ ప్రభుత్వం బాధ్యతారహితంగా, హుందాగా వ్యవహరించకపోవటం వల్ల ఉద్యోగులకు తీవ్ర అసంతృప్తి కల్గింది. ప్రకటన వెలువడిన పిమ్మట సమ్మెలో పాల్గొనని ఉద్యోగులకు 30పాయింట్లు తాత్కాలికంగా ప్రకటించటమూ, ఉద్యోగుల సమైక్యతను విచ్ఛిన్నం చేసే ప్రభుత్వ నీచ ఎత్తుగడగా [illegible] అట్టి ఉద్యోగులు నిరాకరించాలని విజ్ఞప్తి చేసారు.

సమ్మె కాలానికి జీతం ఇవ్వ నిరాకరించడం ప్రజాస్వామిక ఉద్యమాలనువిచ్ఛిన్నం చేసే చర్యగా సమావేశం భావిస్తూ, నోషనల్ జీతాన్ని కోరుతున్నామని చెప్పే ప్రభుత్వం విధానం ఇదికాదని, వెంటనే సమ్మె కాలపు జీతాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ తీర్మానించారు

హైకోర్టు ఉద్యోగులకు వర్తింపజేసిన విధానాన్ని ఇతరులకు సమ్మె కాలపు జీతం విషయంలో వర్తింపజేయాలని తీర్మానంలో పేర్కొన్నారు.

1970 సంవత్సరంలో సమ్మె విరమణ సందర్భాన ప్రభుత్వం వాగ్దానం చేసిన లింక్డ్ స్కేలు, పెన్షన్‌స్కీము సెలక్షన్ గ్రేడ్ పోస్టులు, వదిలివేయబడిన కేడర్లకు వేతన నిర్ణయం, బి. యి. డి. పోస్టుల్లో పనిజేస్తున్న పోస్టు గ్రాడ్యుయేట్సుకు రు 200-415 స్కేలు ఇవ్వడం తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

ఇంకా మరికొన్ని తీర్మానాలు ఉపాధ్యాయుల రక్షణ సమస్యలపై సమావేశంలో ఆమోదించారు.

నూతన కార్యవర్గం:

రాత్రి జరిగిన ప్రతినిధుల సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది.

అధ్యక్షులు శ్రీ వై. పురుషోత్తం, ఉపాధ్యక్షులు శ్రీయుతులు జి. మిషక్, చిక్కం నాగేశ్వరరావు, ఉప్పులేటి ప్రసాదరావు, శ్రీమతి కె. సరస్వతి, ప్రధాన కార్యదర్శి శ్రీపి. విజయరామరాజు, కార్యదర్శులు శ్రీయుతులు బి. వి. సుబ్బయ్య, దంతులూరి సత్యనారాయణరాజు, కె. నాగమునిలను ఎన్నుకున్నారు.

మరి [illegible] కార్యవర్గ సభ్యులు శ్రీమతి జి. కోమలారాణి, శ్రీమతి డి. భూలక్ష్మి, శ్రీ యస్. ఎ. రహ్మాన్, శ్రీ యం. సీతారామయ్య, శ్రీ టి. రామన్నలను కోఆప్టు చేసుకున్నారు.

కార్యవర్గ సభ్యులుగా అన్ని జిల్లా శాఖల కార్యదర్శులు కూడా వుంటారు.

శ్రీ పి. విజయరామరాజు అధ్యక్షులుగా 'ఉపాధ్యాయవాణి' పత్రిక సంపాదకవర్గాన్ని కూడా సమావేశంలో ఎన్నిక చేశారు.

మతోన్మాదులపై కఠిన శిక్షలు

శ్రీ చంద్రజిత్ యాదవ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 18

ప్రజలలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టేందుకు యత్నించేవారిని శిక్షించేందుకు అవసరమయితే భారత శిక్షాస్మృతిలో తగిన మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్ నేడిక్కడ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు

రెండురోజులపాటు ఇక్కడ జరిగిన మతతత్వ వ్యతిరేక సదస్సు ముగింపు సందర్భంగా ఆయన ప్రసంగించారు. మనం సమైక్యంగా ఉండాలంటే మన సమాజానికి సెక్యులర్ పునాది ఉండాలి. దీనికి కృషి అవసరం. బంగ్లాదేశ్ మనకు నేర్పే గుణపాఠమిదేనని అన్నారు

ప్రస్తుత పరిస్థితులలో సోషలిజం ఎంత ముఖ్యమో సెక్యులరిజం కూడా అంతే ముఖ్యమన్నారు

హిందూ - ముస్లిం ఐక్యతకు ఏర్పడిన మతతత్వ సంస్థల ప్రమాదం పట్ల అప్రమత్తతతో ఉండాలని, సదస్సు నిర్వహించిన కాంగ్రెస్ వాయు సబ్ కమిటీ ప్రజలకు ఒక తీర్మానంలో హెచ్చరించింది. బంగ్లాదేశ్ సమస్యపై జనసంఘ్ ఆర్. యస్. యస్. ల వక్ర భాష్యాలనుతప్పించుకోవాలని పిలుపునిచ్చింది

ద్విజాతి సిద్ధాంతం, మతం ప్రాతిపదికగా జాతీయవాదం నిర్మించబడ్డవనే నమ్మకాన్ని బంగ్లాదేశ్ బద్దలు చేసింది. హిందూ, ముస్లిం మతతత్వవాదులీసత్యాన్ని గుర్తించడంలేదు పైగా ఈ పోరాటం హిందూ ఇండియా, ముస్లిం పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్నదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విధంగా వారు దెబ్బతిన్న ద్విజాతి సిద్ధాంతానికి జీవంపోస్తున్నారని ఆ కమిటీ తీర్మానం తెల్పింది.

"అఖండ భారత సిద్ధాంతమునీ, భారత పాక్‌లపరస్పర హిందూ ముస్లిం ప్రజలమార్పిడి జరగాలనీ ప్రమాదకరమయిన సిద్ధాంతాలు చెప్తూ, మతతత్వ విషాన్ని ప్రజలకెక్కించ జూస్తున్నారని జనసంఘ్, ఆర్. యస్. యస్.లను సదస్సు ఖండించింది

నిక్సన్ హానోయ్ వెళ్ళే ప్రతిపాదన లేదు

సాన్ క్లెమెంటు (కాలిఫోర్నియా), జూలై 18

వియత్నాం సమస్యపై చర్చించేందుకు అధ్యక్షులు నిక్సన్ హానోయ్ వెళ్ళే ఆలోచన లేదని అధ్యక్ష భవన ప్రతినిధి అన్నారు.

పికింగ్ పర్యటన అనంతరం హానోయ్ సందర్శించాలని నిక్సన్‌ను ఆహ్వానించినట్లు బ్రిటన్ పత్రికల్లో వచ్చిన వార్తపై ప్రతినిధి వ్యాఖ్యానించారు. శాంతియుత పరిష్కారాన్ని కనుగొనేందుకు అవకాశం వుంటే హానోయ్ వెళ్తానని బ్రిటన్ పత్రిక ప్రకటించింది

అటువంటి ఏర్పాటేమీ లేదు అని ప్రతినిధి అన్నారు.

సోమసుందరం మృతికి సంతాపం

న్యూఢిల్లీ, జూలై 19

ప్రస్తుతం రాజ్యసభ సభ్యులైన శ్రీ జి. పి. సోమసుందరం (డి. ఎం. కె.) మృతికి నేడు రాజ్యసభ తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది

1968 ల సంవత్సరంలో శ్రీ సోమసుందరం తమిళనాడు నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

కావేరీ నదీ జలాల వివాదం

కేంద్ర మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూలై 19

కావేరీ నదీజలాల సమస్యను సామరస్య పూర్వకంగా అన్ని పక్షాలకు న్యాయం కలిగేటట్లు చేయడానికి కేంద్ర ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదని ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ సమస్యను మధ్యవర్తి పరిష్కారానికి నివేదించాలన్న తమిళనాడు, కేరళ ప్రభుత్వాల వైఖరిపై కేంద్రం అభిప్రాయం ఏమిటని సభ్యులు ప్రశ్నించగా ఆయన యీ విషయం చెప్పారు.

ఈ వివాదంపై ఒప్పందం కుదరకపోతే తగు సంబంధమైన నిబంధనలు వుండనే వున్నాయని అన్నారు.

కావేరీ నదీజలాల వివాదాన్ని ట్రిబ్యునల్‌కు పంపాలన్న తమిళనాడ్, కేరళ ప్రభుత్వాల వాదనను కేంద్రం గమనించిందనీ, అయితే అంతర్ రాష్ట్రనదీజలాల వివాదాల చట్టం క్రింద ట్రిబ్యునల్ తీర్పు తుది తీర్పు అనీ, సుప్రీంకోర్టుకు కూడా వెళ్ళ దానికి వీలుండదని రావు చెప్పారు.

కాబట్టి యీ వివాదాన్ని యితర మార్గాల ద్వారా పరిష్కరించాలని కేంద్రం ఆలోచిస్తున్నదని చెప్పారు.

ఆయా రాష్ట్రాలలో చర్చలు జరిగాయి. విభేదాలు కొన్ని తగ్గిపోయాయి అయితే కొన్ని యింకా వున్నాయి.

ఈ సమస్య పరిష్కారం కావాలంటే అన్ని పక్షాలు సహకరించాలి.

ఇక్బాల్ సింగ్ నియామకం

న్యూఢిల్లీ, జూలై 19

భారత ఆహార సంస్థ అధ్యక్షులుగా శ్రీ ఇక్బాల్‌సింగ్ నేడు పదవిని స్వీకరించారు.

చిట్టి మృతి

(1 వ పేజీ తరువాయి)

కార్యాన్ని దర్శించారు.

శ్రీ చిట్టి మరణానికి సంతాపసూచకంగా నేడు పట్టణంలో వివిధ వ్యాపార సంస్థలు మూసివేశారు.

శ్రీ చిట్టి 1898 సం॥లో జన్మించారు.

ప్రస్తుతం వయస్సు 74 సంవత్సరాలు. ఆయన వరుసగా 20 సంవత్సరాలు నగర కాంగ్రెసు కమిటీకి అధ్యక్షులుగా పనిచేశారు. 1962 సంవత్సరంలో జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థిగా మూడుసార్లు శాసనసభకు ఎన్నికైనారు

శాసనసభ సంతాపం

హైదరాబాద్, జూలై 19

గత రాత్రి గుంటూరులో మరణించిన శాసనసభ్యులు శ్రీ మరుపిళ్ళ చిట్టికి నేడు శాసనసభ సంతాపం ప్రకటించింది. ఆయన మృతికి సంతాప సూచకంగా నేడు శాసనసభ వాయిదాపడింది

శ్రీ చిట్టి మృతికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఆమోదించింది. శ్రీ చిట్టి ప్రముఖకాంగ్రెస్‌పార్టీ నాయకులనిస్వాతంత్ర్య పోరాటంలో ఆయన అనేక మార్లు జైలుకు వెళ్ళారని ముఖ్యమంత్రి తన తీర్మానంలో పేర్కొన్నారు. కార్మిక వర్గాన్ని సమీకరించి అనేక పోరాటాలు విజయవంతంగా శ్రీ చిట్టి నిర్వహించారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ స్వర్ణ వేమయ్య ఇతర ప్రతిపక్ష నాయకులు, సభ్యులు శ్రీయుతులు జి. లచ్చన్న, యన్. రామచంద్రారెడ్డి టి. వి. యస్. చలపతిరావు ఎ. మాధవరావు, ఆర్. సత్యనారాయణరాజు, శ్రీమతి ఈశ్వరీబాయ్ ఇంకా అనేకమంది ఇతర సభ్యులు శ్రీ చిట్టి మృతికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తంచేస్తూ ప్రసంగించారు.

శాసనసభ తరఫున శ్రీ చిట్టి మృతికి సంతాపం వ్యక్తంచేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు డిప్యూటిస్పీకర్ శ్రీ వాసుదేవ నాయక్ సంతాప సందేశాన్ని పంపారు.

(యు. యన్. ఐ.)

ముఖ్యమంత్రి శ్రద్ధాంజలి

విజయవాడ, జూలై 19

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడకు వచ్చి చిట్టి భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం వుంచారు.

చిట్టి కుటుంబసభ్యులకు తమ సానుభూతిని తెలిపారు

"స్వాతంత్ర్యయోధుడు, ప్రముఖ కార్మిక నాయకుడు, నా సన్నిహితుడు శ్రీ మరుపిళ్ళ చిట్టి మృతిచెందారని తెలుసుకుని విచారించాను" అని ఆయన అన్నారు

కేరళ పి. యస్. పి. అధ్యక్షుని సస్పెన్షన్

న్యూఢిల్లీ, జూలై 19

ప్రజాసోషలిస్టుపార్టీ చైర్మన్ శ్రీ యన్. జి. గోరే, కేరళ పి. యస్. పి. అధ్యక్షులు శ్రీ అత్తింగల్‌గోపాలపిళ్ళై, మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి నేడు సస్పెండ్ చేశారు.

సస్పెండు చేయబడిన కార్యవర్గ సభ్యులలో కేరళ పార్టీ కార్యదర్శి శ్రీ శంకరప్పన్‌నాయర్, మంత్రివర్గంలోని పి. యస్. పి. మంత్రి శ్రీ యన్. కె. బాలకృష్ణన్‌లు వున్నారు.

మంత్రివర్గంనుండి ఉపసంహరించుకోవాలనే జాతీయ కార్యవర్గం నిర్ణయాన్ని ధిక్కరించినందువలన శ్రీ గోరే యీ చర్య తీసుకున్నారు.

పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ సురేంద్ర మోహన్ ఒక ప్రకటనచేస్తూ కేరళ పరిస్థితిని పరిశీలించేందుకు సమావేశమయిన స్థాయి కమిటీ పార్టీ ఆదేశాలను ధిక్కరించిన రాష్ట్ర కార్యవర్గాన్ని రద్దుచేసి, శ్రీ యన్. కె. శేషన్ నాయకత్వానగల కమిటీకి గుర్తింపు నిచ్చిందని తెలిపారు. ఈ గుర్తింపును జాతీయ కార్యవర్గం దృవీకరించవలసి వున్నది

సస్పెన్షన్ ఉత్తర్వును పార్టీ మహాసభ ఆమోదించదు

గోపాలపిళ్ళై

తిరువనంతపురం, జూలై 19

కేరళలో ప్రముఖ సభ్యుల సస్పెన్షన్‌ను పి. యస్. పి. యస్. యస్. పి. ల విలీనాన్ని ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ మహాసభ దృవీకరించదని కేరళ పి. యస్. పి. అధ్యక్షులు శ్రీ అత్తింగల్ గోపాలపిళ్ళై నేడిక్కడ అన్నారు.

జాతీయ మహాసభ బులంద్‌షహర్‌లో జరుగుతుంది

విలీనం తరువాత కూడా మొత్తం పార్టీ సభ్యులు 60 వేల మందిలో ఎక్కువభాగం ప్రజాసోషలిస్టు పార్టీలోనే వుండిపోతారని శ్రీ గోపాలపిళ్ళై అన్నారు. పి. యస్. పి. లాగానే వుండిపోవాలని మెజారిటీ సభ్యులు భావిస్తున్నారు. ప్రజాతంత్ర సోషలిస్టుశక్తుల ఐక్యసంఘటనలను బలపరచాలని వారు కోరుతున్నారు.

పార్టీనుండి సస్పెండ్‌చేస్తూ శ్రీ గోరె జారీచేసిన ఉత్తర్వులను ప్రస్తావించగా అది అనుకోని పనేమీ కాదన్నారు శ్రీ గోపాలపిళ్ళై.

పార్లమెంటు సభ్యులు శ్రీ శశికుమార్, మరో 8 మంది శాసనసభ్యులు సంయుక్తంగా సంతకంచేసిన లేఖ బీహార్ రాష్ట్రంనుండి అందిందని, ఆ లేఖలో కేరళ శాఖను వారు [illegible] ప్రకటించారని శ్రీ పిళ్ళై అన్నారు.

మూతబడిన ఫ్యాక్టరీల స్వాధీనానికి శాసనం

కేరళ ప్రభుత్వ పరిశీలన

తిరువనంతపురం, జూలై 19

రాష్ట్రంలో మూసివేయబడివున్న పారిశ్రామిక సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు వీలుగా ఒక శాసనాన్ని తీసుకువచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు కేరళ శాసనసభలో పరిశ్రమలమంత్రి శ్రీ యన్. ఇ. బలరాం తెలియచేశారు

పారిశ్రామిక సంస్థల సహాయ చట్టం క్రింద, ఈ పరిశ్రమలను స్వాధీనం చేసుకోవటంలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ బలరామ్ చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 11 పారిశ్రామిక సంస్థలు, అందులో ఎక్కువభాగం జీడిపప్పు, పెంకు ఫ్యాక్టరీలు మూతపడి వున్నాయని ఆయన చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 8 ఫ్యాక్టరీలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకుందని ఆయన చెప్పారు

మూసివేయబడిన జీడిపప్పు ఫ్యాక్టరీలను రాష్ట్రప్రభుత్వం స్వాధీనం చేసుకొనేందుకు కేంద్రం ఆర్థిక సహాయం చేస్తానని వాగ్దానం చేసిందని. అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రు 20 లక్షలు మాత్రమే ఇవ్వటానికి సిద్ధంగా వున్నదని ఆయన తెలిపారు.

జీడిపప్పు ఫ్యాక్టరీలను స్వాధీనం చేసుకునేందుకు యీ 20 లక్షలు సరిపోవని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలిపిందని, ఇందుకుగాను కనీసం రు 40 లక్షలు అవసరమవుతాయని కేంద్రానికి తెలియజేయటం జరిగిందని శ్రీ బలరాం చెప్పారు.

రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభంలో వున్న జౌళి మిల్లులను, జౌళి కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం చేసిన సూచనను గురించి ప్రశ్నించగా, ఒక మిల్లు గురించి జౌళి కార్పొరేషన్ దర్యాప్తు జరుపుతున్నదని, శ్రీ బలరాం చెప్పారు. మిగతా మిల్లులపై దర్యాప్తు ఒక వారంలో జరుగుతుందని భావిస్తున్నామని చెప్పారు.

రాష్ట్రంలో జీడిపప్పు పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర నిపుణుల బృందం తమ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిందని శ్రీ బలరాం తెలియజేశారు. ఆ నివేదిక కాపీ రాష్ట్ర ప్రభుత్వానికి కొద్దిరోజుల క్రితం అందిందనీ, ఆ నివేదిక రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నదని శ్రీ బలరామ్ తెలిపారు.

మూసివేయబడిన కొన్ని జీడిపప్పుఫ్యాక్టరీలను స్వాధీనం చేసుకున్న జీడిపప్పు కార్పొరేషన్‌కు తగినంత ముడి జీడిపప్పు లభ్యం కావటంలేదన్నారు ముడి జీడిపప్పును ఎక్కువ మొత్తంలో కేటాయించవలసిందిగా యస్. టి. సి. ని కోరటం జరిగిందని ఆయన చెప్పారు.

మూసివేయబడిన మరికొన్ని జీడిపప్పు ఫ్యాక్టరీలను కార్పొరేషన్ స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ అభిప్రాయమని ఆయన అన్నారు.

లఘు పరిశ్రమల అభివృద్ధికి కేంద్రం చర్యలు

న్యూఢిల్లీ, జూలై 19

జపాన్ పద్ధతిలో లఘు పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకై పట్టుబద్ధమైన కొన్నిచర్యలు తీసుకొనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

పారిశ్రామికాభివృద్ధిశాఖ డిప్యూటీమంత్రి శ్రీ సిద్ధేశ్వరప్రసాద్ రాజ్యసభలో నేడీ విషయాన్ని ప్రకటించారు.

శ్రీ కృష్ణకాంత్, తదితరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ ప్రసాద్ యీ విషయాన్ని తెలియజేశారు జపాన్ లఘుపరిశ్రమల అభివృద్ధిని పరిశీలించిన బృందం సమర్పించిన నివేదిక ప్రాతిపదికపై ప్రభుత్వం యీ విషయాన్ని పరిశీలిస్తున్నది. జపాన్ లఘు పరిశ్రమల అభివృద్ధికి అనుబంధ పరిశ్రమలు ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు

లఘు పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొనటంలేదని పెక్కుమంది సభ్యులు తీవ్రంగా విమర్శించారు. ముడి పదార్థాలను సరిగా సరఫరా చేయటంలేదని, పెద్ద పరిశ్రమలు లఘుపరిశ్రమలను దెబ్బతీసేందుకు ప్రభుత్వం వీలు కల్పిస్తుందని సభ్యులు విమర్శించారు. లఘు పరిశ్రమలకు ముడి పదార్థాలు సరఫరా చేయుటలో పెక్కు అవకతవకలు వున్నాయని, ఋణ సౌకర్యాలు సరిగాలేవని సభ్యులు అన్నారు

లఘు పరిశ్రమలకు ముడి పదార్థాలు సరిగా లభించటంలేదని మంత్రి అంగీకరించారు లఘు పరిశ్రమల ప్రగతిని దెబ్బతీసేందుకు ఎవరు ప్రయత్నించినా ప్రభుత్వం సహించదన్నారు.

అత్యవసరమయితే మినహా లఘు పరిశ్రమలలో విదేశీ సహకారాన్ని అనుమతించటం లేదని మంత్రి తెలియ జేశారు.

కేంద్ర ప్రభుత్వ రంగంలోనే నూనె త్రవ్వకం

కేంద్రప్రభుత్వ రంగంలోనే నూనెను వెలికి తీయాలని, ఉత్పత్తి చేయాలనేది ప్రభుత్వ విధానమని కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ పి. సి. సేథీ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఉత్తమ ప్రజా సేవకుడు

శ్రీ రఘుపతిరావుకు పలువురి శ్రద్ధాంజలి

విజయవాడ, జూలై 19

ఉత్తమ ప్రజాసేవకుడు, కమ్యూనిస్టు ఉద్యమాభిమాని శ్రీ పాటిబండ్ల రఘుపతిరావు సంస్మరణార్థం, చిన్న మదిరజాలూరు జానకీపురంలో జరిగిన సభలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు.

చుట్టుప్రక్కల గ్రామాలనుండి, రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుండి రెండు వేల మంది హాజరైన సంస్మరణసభకు కాంగ్రెస్ నాయకులు శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ రఘుపతిరావు ఈ నెల 4 వ తేదీన హృద్రోగం వల్ల అకస్మికంగా, జానకీ పురంలో తమ స్వగృహంలో మరణించారు.

సంస్మరణ సభలో రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ ఉద్దరాజు రామం ప్రజాశక్తి సంపాదకులు,శ్రీబొమ్మారెడ్డి, విశాలాంధ్ర విజ్ఞానసమితి కార్యదర్శి శ్రీ పొన్నం వీరరాఘవయ్య, శ్రీ కాట్రగడ్డ నారాయణరావు, ఖమ్మంజిల్లా మార్క్సిస్టు నాయకులు శ్రీ బోడేపూడి వెంకటేశ్వర్లు డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి తదితరులు శ్రీ రఘుపతిరావు ప్రజాహిత కార్యక్రమాలు, అభ్యుదయ ఉద్యమాల పట్ల కనపరచిన కార్యదీక్షను, కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన అందజేసిన ఆర్థిక నైతిక సహాయాన్ని స్మరిస్తూ, శ్రద్ధాంజలి ఘటించారు (వి. ప.)

రు. 19.34 కోట్ల లోటుతో బెంగాల్ బడ్జెట్

లోక్‌సభలో సమర్పణ

న్యూఢిల్లీ, జూలై 19

రు. 19.34కోట్లు లోటు వున్న పశ్చిమ బెంగాల్ 1971-72 బడ్జెట్ లోక్‌సభలో నేడు ప్రవేశ పెట్టబడింది

ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ లోక్‌సభలో బడ్జెట్‌ను నేడు ప్రవేశ పెట్టారు.

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతిపాలన వున్నందున లోక్‌సభలో యీ బడ్జెట్ ప్రవేశపెట్టబడింది.

లోటును పూర్తి చేయటం సాధ్యం కాదని, పశ్చిమ బెంగాల్ నెలకొనివున్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా లోటు వుండటం తప్పనిసరి అయిందని శ్రీ గణేశ్ అన్నారు.

శరణార్థుల సహాయ కార్యక్రమాల వ్యయాన్ని కేంద్రప్రభుత్వం భరిస్తున్నప్పటికి, రాష్ట్ర ఆర్థికపరిస్థితిపైన, ప్రభుత్వ యంత్రాంగంపైన ప్రభావం పడిందన్నారు.

మైసూరు బడ్జెట్

రు. 11.72 కోట్ల లోటుగల మైసూరు 1971-72 బడ్జెట్ లోక్ సభలో నేడు ప్రవేశ పెట్టబడింది.

మైసూరులో రాష్ట్రపతిపాలన వున్నందున కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ గణేశ్ బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశ పెట్టారు.

బడ్జెట్ నూతనపన్నుల ప్రతిపాదనలేవీ లేవు

గుజరాత్ బడ్జెట్

న్యూఢిల్లీ, జూలై 19

రు. 1.29 కోట్లు లోటుగల గుజరాత్ బడ్జెట్‌ను లోక్‌సభలో ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె ఆర్. గణేశ్ నేడు ప్రవేశ పెట్టారు

బడ్జెట్‌లోని లోటును పొదుపు పద్ధతుల ద్వారా పూరించటం జరుగుతుందన్నారు. గుజరాత్‌లో రాష్ట్రపతిపాలన వున్నందున బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశ పెట్టటం జరిగింది.

రాజస్థాన్ మంత్రివర్గ విస్తరణ వాయిదా

న్యూఢిల్లీ, జూలై 19

సమీప భవిష్యత్తులో రాజస్థాన్ మంత్రి వర్గాన్ని విస్తరించే సూచనలు కనిపించటం లేదు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో 15 నిమిషాలపాటు చర్చలు జరిపిన అనంతరం రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్ పత్రికలవారితో మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణను వాయిదావేయాలన్న తన అభిప్రాయాన్ని ప్రధానికి తెలిపానన్నారు.

[illegible] ఏవి నిశ్చయమని భావిస్తే [illegible] ప్రధాని తనకు చెప్పారని ఆయన అన్నారు.

టెండరు నోటీసు

రేపల్లె మునిసిపాలిటీ

ఈ క్రింది పనులు చేయుటకు నిర్ణీత ఫారములో సీలు వేసిన టెండర్లు మునిసిపల్ కమీషనరుగార్కిగాని, వారివలన అధికారము పొందబడినవారికిగాని తేదీ 5-8-1971 సాయంత్రము 4 గంటల లోపుగా అందజేయవలసినదిగా మునిసిపల్ రిజిష్టర్డు కాంట్రాక్టర్లు కోరబడుచున్నారు. సదరు టెండర్లు ఆదేరోజు సాయంత్రము గం 4-30 ని॥ హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ఒక్కొక్క టెండరు షెడ్యూలు ఫారము ఖరీదు రూ 1/- ఈ రుసుము తేదీ 4-8-1971 లోపుగా మునిసిపల్ ఖజానాలో చెల్లించి సదరు ఫారము పొందవచ్చును. టెండరు ముందుగా ఒక్కొక్కపనికి ఎదురుగా చూపిన ధరావత్తు చెల్లించి ఆ ఫారమును టెండరుతో జతపరచవలయును.

నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	ధరావతు	పూర్తిచేయు కాలము
1.	1971-72 సంవత్సరమునకు ప్యాచ్ మెటలు సప్లయి చేయుట	[illegible]000/-	2[illegible]0/-	1 నెల
2.	మునిసిపలి హైస్కూలులో వి పాత షెడ్డు స్థానంచుట్టూ దిమ్మెలుకట్టి షెడు నిర్మించుట	5800/-	290/	1 నెల
3.	మునిసిపల్ పరిధిలో క్రొత్త 4 నెం. బోరింగుపంపు దించుట	1000/-	50/-	1 నెల
4.	1971 - 72 సం॥ బోరింగ్ పంపులు రిపేరు చేయుటకు విడి భాగములు సప్లయి చేయుట	1690/-	85/-	1 నెల

కమీషనరు
రేపల్లె మునిసిపాలిటీ
16-7-71

'బ్లాక్ బిల్లుకు' వ్యతిరేకంగా నిరంతర పోరాటం

తూర్పు గోదావరి జిల్లా ట్రేడ్ యూనియన్స్ కార్యకర్తల సమావేశంలో డా॥ గౌడ్ పిలుపు

రాజమండ్రి, జూలై 18

రాష్ట్ర కార్మికమంత్రి ప్రవేశ పెట్టనున్న 'బ్లాక్ బిల్లు'కు వ్యతిరేకంగా, అది చట్టంకాకుండా వుండేందుకు ప్రతి ట్రేడ్ యూనియన్, ప్రతి కార్మికుడు జీవన్మరణ సమస్యగా నిర్విరామ పోరాటం సాగించాలని ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డా॥ రాజబహదూర్ గౌడ్ తూర్పు గోదావరిజిల్లా ట్రేడ్ యూనియన్ కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చారు.

స్థానిక పొట్టి శ్రీరాములుగ్రంథాలయంలో ఈ నెల 18వ తేదీన జరిగిన తూర్పు గోదావరి జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యకర్తల సమావేశానికి శాసనసభ్యులు, కార్మిక నాయకులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి అధ్యక్షత వహించారు. ఈ బిల్లులో అనేక హంగులను కాంగ్రెసు వారి ట్రేడ్ యూనియన్లతో సహా అన్ని ట్రేడ్ యూనియన్ల నాయకులూ వ్యతిరేకించారు. దానిపై శ్రీ సంజీవరెడ్డి బిల్లులో తీసుకువస్తానని చెప్పిన మార్పులను తీసుకురాకుండా కార్మికులకు మరింత అపకారం తెచ్చిపెట్టే బిల్లులోలేని క్లాజులను తెచ్చిపెట్టు తున్నారు. జనంలోంచి ఆందోళనవస్తేనే తప్ప ఈ బిల్లు ఆగదు. ఈ బిల్లురాకుండా అన్నికాలం ఆందోళనలు చేసి ఒకరోజు నిరవధిక సమ్మెకు కార్మికవర్గం సిద్ధంగా ఉండాలి. అని శ్రీ ప్రభాకర చౌదరి ఉద్ఘాటించారు.

ఈ సమావేశానికి తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడ, పిఠాపురం, గొల్లప్రోలు అమలాపురం మొదలైన ప్రాంతాలలోని వివిధ కార్మిక సంఘాల నుండి సుమారు 70 మంది కార్యకర్తలు హాజరయ్యారు.

"సోషియల్ వీవర్స్ మృతికి, సామర్లకోట షుగర్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక ప్రస్తుత కార్యదర్శి శ్రీ ఉప్పాల గోవిందరావు అకాలమరణానికి సంతాప సానుభూతులను ప్రకటిస్తూ కొద్ది నిముషాలు మౌనంగా నిలబడి, నివాళు లర్పించారు.

డా॥ రాజబహదూర్ గౌడ్ "పారిశ్రామిక సంబంధాల బిల్లు" కార్మిక వర్గానికి ఎంత ప్రమాదం తెచ్చిపెట్టేదో వివరిస్తూ "ఈ బిల్లు చట్టరూపం ధరిస్తే" కార్మికులు తమ హక్కుల సాధన కోసం సాగించే చట్టబద్ధమైన హక్కులన్నీ పోవటమేకాక అనేక ఇబ్బందులు చుట్టుకుంటాయన్నారు.

డా॥ గౌడ్ యింకా యిలా అన్నారు:

ఈనాడు మంత్రి సంజీవరెడ్డి తీసుకురానున్న బిల్లులో అభివృద్ధి నిరోధక వాదాలన్నీ పొందుపరచబడ్డాయి. ఏదైనా యూనియన్ గుర్తింపుగాని, రద్దుగాని యీ బిల్లుద్వారా వస్తుంది.

ఎంతో ప్రజాదరణ గల యూనియన్ గుర్తింపు పొందాక, సమ్మె జరిగితే యూనియన్ ఆ సమ్మెను ఆపాలి. అలా ఆపకపోతే అక్రమ చర్యగా నేరం ఆరోపించి యూనియన్ నాయకులకు 6 నెలల జైలు శిక్ష, 1000 రూపాయల జరిమానా విధించేందుకు బిల్లులో నిబంధన రూపొందించ బడింది. రెండు మూడు సంవత్సరాల పాటు ఆ నాయకుడు యూనియన్ లోనూ ఎన్నుకో బడకూడదు. యూనియన్ గుర్తింపు రద్దవుతుంది.

సమ్మెలో వుండగా మిల్లులోకి పోతాననే వారిని ఏ విధమైన దౌర్జన్యం జరపకుండా కేవలం పనివారిని లోపలికి పోనీయకుండా అడ్డుచేయడంకూడా అక్రమ విధానమే, యజమానుల ఇంటిముందు ప్రదర్శనలు చేయకూడదు. అలా చేస్తే యూనియన్ గుర్తింపు పోతుంది.

యజమాని ఒకవ్యక్తరం రాస్తే గుర్తింపు పోతుంది. ఏదైనా ఒక ట్రేడ్ యూనియన్ అయినా 14 రోజుల సమ్మె నోటీసు ఇవ్వకుండా సమ్మె చేయరాదు. ఇది కేవలం కార్మికులపట్ల 'బ్లాక్ బిల్లు' యజమానులకు మరింత రక్షణకల్పించి ప్రతి కార్మికుడిని మరింత కృంగదీస్తుంది. పెట్టుబడిదారీ విధానంలో ఇలాంటి చట్టాన్ని అంగీకరించ వీలులేదు. కార్మికుడు సమ్మె చేయనని హామీ ఇవ్వాలంటున్నారు. మరి యజమాని ఉత్పత్తి ఆపుచేయనని హామీ ఇచ్చేదెవరు? ఉత్పత్తి ఎప్పుడైతే సరుకు నిల్వపడిపోయిందని యజమాని లాకవుట్ ప్రకటిస్తే ఏమి చేయాలి? అన్నారు.

దుష్పరిణామంలోనే యీ చట్టాన్ని తెస్తున్నారు. కొంపలే ఎదిరిస్తాం, కార్మికులుసమ్మె హక్కును కోల్పోయి, సంప్రదింపులతో సమస్యలు పరిష్కారమౌతాయా? [illegible] ఇప్పుడున్నచట్టాల కన్నా మంచి చట్టం కోసం పోరాటం అవసరం. ఇలాంటి చెడు చట్టానికి వ్యతిరేకంగా మరింత పోరాటం అవసరం.

ప్రభుత్వ [illegible] పెద్ద అగాధం ఉన్నప్పుడు సమ్మెలు తప్పవు. సమ్మె లేకుండా ఏదీ సాధించ లేని స్థితిలో ఇలాంటి చట్టాలు కార్మికులకు ఎంతో హానికరం. సమరశీలంగా పోరాడే యూనియన్లకి గుర్తింపు లేకుండా వారికి అనుకూలమైన యూనియన్లకి మాత్రమే గుర్తింపు వచ్చేలా ఈ చట్టం ఉపకరిస్తుంది. ఇవన్నీ ఎన్నికల ముందూ ఘోషలిడం, తరువాత పెట్టుబడిదారీ విధానాన్ని పెంచే పద్ధతులు అని డా॥ గౌడ్ అన్నారు.

ఈ పారిశ్రామిక సంబంధాల బిల్లుకి వ్యతిరేకంగా కార్మికులు, ప్రజా సమీకరణ చేసి, వివిధ ఆందోళనా పద్ధతుల ద్వారా నడిపించి చట్టం అమలులోకి రాకుండా చూడాలి. అన్నారు. అనంతరం ఎన్. జి. ఓ. ల సమ్మె ఏర్పడ్డ స్థితిపై వివరణ యిచ్చారు.

ఇంకాజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి ముళ్ళపూడి సూర్యనారాయణ, గొర్లంక ముత్యంరాజు, సనాప బ్రహ్మానందం, బొల్లంగి సుబ్బారావు, సి. గణపతి, అడ్వొకేట్ శ్రీ పి. సుబ్రహ్మణ్యం ప్రభృతులు ప్రసంగించారు.

తదనంతరం శ్రీ ఎ. వి. రమణయ్య ప్రవేశ పెట్టిన క్రింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

తీర్మానం

రాష్ట్ర కార్మికమంత్రి రానున్న శాసనసభ సమావేశంలో ప్రవేశపెట్టనున్న "పారిశ్రామిక సంబంధాల బిల్లు"లోని షరతులు కార్మికుల ప్రాథమిక హక్కు అయిన సమ్మెను నిషేధించటమేగాక సమిష్టి బేరాల కార్మికుల ప్రధాన హక్కులకు నష్టం కలిగించే విధంగా వుంది. అందుచేత ఈ బిల్లును ఉపసంహరించాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది.

ప్రభుత్వం ఈ బిల్లును శాసనం చేయ కూడదని కోరుతూ కార్మిక సంస్థలన్నీ నిర్విరామంగా ఆందోళన చేయాలని ఈ సమావేశం కార్మికవర్గానికి విజ్ఞప్తి చేసింది.

రిక్షా కార్మికులకు రుణాలకై విజ్ఞప్తి

అమలాపురం స్టేట్ బ్యాంక్ ఏజెంటుకు మెమొరాండం

అమలాపురం, జూలై 19

జాతీయం చెయ్యబడిన బ్యాంకులనుండి రిక్షాలు కొనుక్కొనే నిమిత్తం రిక్షా కార్మికులకు, తదితర పేద ప్రజానీకానికి రుణాలు యివ్వవలసిందిగా తాలూకా కమ్యూనిస్టు సమితి, రిక్షా కార్మికుల యూనియన్ తరపున స్థానిక స్టేట్ బ్యాంక్ ఏజెంటు ద్వారా ప్రభుత్వానికి మెమొరాండం అందజేశారు.

శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి రాయవార వర్గం తరఫున మెమొరాండం సమర్పించారు.

గుంటూరు జిల్లాలో టీచర్ల అంతులేని అక్రమ బదిలీలు

ప్రభుత్వ జోక్యానికై ఉపాధ్యాయ నాయకుని డిమాండ్

గుంటూరు, జూలై 19

గుంటూరుజిల్లాలో ఉపాధ్యాయుల అక్రమ బదిలీలకు అంతులేకుండా పోయింది. ధరలు విపరీతంగా పెరిగి ఆర్థిక యిబ్బందిపడే యీ పరిస్థితిలో బదిలీలను ఉపాధ్యాయులు భరించలేకుండా వున్నారు. కనుక ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కనీసం ఈ సంవత్సరం మైనా బదిలీలను ఆపి పునరావాసం కలిగించాల్సిందిగా జిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) ప్రధాన కార్యదర్శి శ్రీ వి. జీవన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

అభివృద్ధి కార్యక్రమాల సంగతి మరచి ఉపాధ్యాయులను బదిలీ చేయటమే సమితుల పనిగా భావించి అక్రమ బదిలీలకు కూడా వెనుకాడటం లేదని ఆయన విమర్శించారు. ఉపాధ్యాయులు ఎప్పుడు బదిలీ చేయబడ్డామోనని భయంతో తమ పనిని విస్మరించి పెద్దవాళ్ళ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి దాపురించిందని, దానివల్ల పిల్లల విద్యాస్థాయి పడిపోతున్నదని పేర్కొన్నారు.

సమ్మె కాలానికి జీతాలు లేక, పనిచేసిన కాలానికి జీతాలురాక, అప్పులు అందక, అప్పులవారికి సమాధానం చెప్పలేని స్థితిలో ఈ బదిలీల జాడ్యం జిల్లా మొత్తంగా వ్యాపించిందని, మూలిగే నక్కపై తాటి కాయ పడ్డట్లుగా అక్రమ బదిలీల కాగితాలు అందుతున్నాయని, దాంతో ఆర్థికంగా కృంగిపోయిన ఉపాధ్యాయలోకం తల్లడిల్లి పోతున్నదని శ్రీ జీవన్ తమ ప్రకటనలో వివరించారు.

ప్రత్తిపాడు సమితిలో ఫెడరేషన్ కార్యకర్తలపై కత్తిగట్టి అకారణంగా తమ చిత్తంవచ్చినట్లు బదిలీలు చేస్తున్నారని, పొన్నూరు సమితిలో ప్రస్తుతానికి 110 బదిలీలు జరిగాయని, అమృతలూరు సమితిలో 103 బదిలీలు, తెనాలి సమితిలో 100 బదిలీలు జరిగినటు వార్తలందాయని, అన్ని సమితుల జీతాలు, అప్పులూ [illegible] టంలో ప్రస్తుతానికి, బదిలీల వేటలో వున్నాయని. సంవత్సరం మధ్య కాలంలో బదిలీలు చేయరాదనే ప్రభుత్వ ఉత్తర్వులను సహా అమలు జరపటంలేదని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆర్.టి.సి. ఛైర్మన్‌కు భీమవరం ప్రెస్‌క్లబ్ మెమొరాండం

భీమవరం, జూలై 18

భీమవరానికి ఆర్. టి. సి. ఛైర్మన్ శ్రీ సమాజాద్దీన్ వచ్చిన సందర్భంలో భీమవరం ప్రెస్‌క్లబ్ ఒక మెమొరాండంను సమర్పించుతూ, గుర్తింపు పొందిన పత్రికా విలేకరులకు తగ్గింపు రేట్లకు ఆర్. టి. సి. బస్సు ప్యాసులు ఇవ్వాలని కోరటం జరిగింది. దానిపైన ఛైర్మన్ విజయవాడ, గుంటూరు తదితరచోట్ల ఇచ్చినట్లుగా గుర్తింపు కార్డుల యిస్తామని, పాసులు విషయం ఆలోచిస్తామని అన్నారు.

భీమవరంనుండి విశాఖపట్టణానికి, ఆర్. టి. సి. బస్సు వేయాలని, హైదరాబాద్‌కు, మరొక బస్సు వేయాలని, కాకినాడ, రాజమండ్రి అమలాపురాలకి కూడా అదనంగా బస్సులు వేయాలని కోరారు.

ప్రస్తుతం వున్న బస్‌స్టాండును మార్చకుండా దానిని అభివృద్ధి చేయాలని, బస్‌స్టాండ్ మార్చితే ఆర్. టి. సి. కి రాబడి తగ్గిపోవటమే కాకుండా ప్రయాణీకులకు తీవ్రమైన అసౌకర్యం కల్గుతుందని తెలియ చేశారు.

భీమవరం డిపోలో పేరుకు 60 బస్సులు వున్నా, వాటిలో 20 బస్సులుమాత్రం పూర్తి కండిషన్‌లో వున్నాయి మిగిలిన 40 బస్సులు కండిషన్‌లోలేక రోజూ ఆగిపోవటంవల్ల ప్రయాణీకులకు అసౌకర్యంగా వుంది. బస్సులను కండిషన్‌లోవుంచి ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. (వి. వి.)

ఒంగోలు జిల్లాలో టీచర్ల జీతాలు నాస్తి

ఒంగోలు, జూలై 11

ఒంగోలు జిల్లా ఏర్పడిన తర్వాత 1971 ఏప్రిల్‌లో లోకల్‌ఫండ్ ఆఫీసును తెరిచారు. ఇంతలో సమ్మె ప్రారంభమైనందున నెల్లూరు, గుంటూరు, కర్నూలు జిల్లాలనుండి లోకల్‌ఫండు ఎక్కౌంట్ల వివరాలు ఒంగోలు ఆఫీసుకు రాలేదు.

ఫలితంగా సమ్మె అనంతరం ఉపాధ్యాయులకు రావలసిన జీతాల మొత్తాలను అన్ని జిల్లాలు విడుదల చేసినా, ఒంగోలు జిల్లాకు అలాట్‌మెంటు రాలేదు.

అందువలన ఉపాధ్యాయులకు ఏప్రిల్ నెల 11 రోజుల జీతంగాని, జూన్ నెల 24 రోజుల జీతంగాని, ఒక నెల అడ్వాన్సు జీతంగాని ముట్టనందున నానా యిబ్బందులు పడుతున్నారు.

అందువలన ప్రభుత్వం జిల్లాలోని సమితులనుండి తగిన వివరాలు తెప్పించి వెంటనే ఒంగోలు లోకల్‌ఫండు ఆఫీసుకు తగిన అలాట్ మెంటును విడుదలచేసి, కనీసం జూలై నెలాఖరుకైనా ఉపాధ్యాయులకు పై మొత్తాన్ని అందించాల్సిందిగా ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) అధ్యక్షులు శ్రీ వై. పురుషోత్తం విజ్ఞప్తి చేస్తున్నారు.

---

134 మంది టీచర్ల బదిలీ

ముమ్మిడివరం సమితిలో

ముమ్మిడివరం, జూలై 18

ఉపాధ్యాయులు సమ్మె విరమించి పనులలో చేరి నెల రోజులు దాటినా ఏప్రిల్, జూన్ జీతాలు యిప్పటివరకు యివ్వకపోగా ముమ్మిడివరం సమితిలో అకారణంగా 134 మంది ఉపాధ్యాయులను దూర ప్రాంతాలకు బదిలీచేశారు.

వీరిలో అనేకమందిని వారు బదిలీకికోరక పోయినప్పటికీ కోరినట్లుగా ఉత్తర్వులలో వ్రాశారు.

గత పంచాయతీ సమితి మధ్యంతర ఎన్నికలలో తమ అనుగుణాలలో నడవలేదని సిండికేటుకు చెందిన యిరువురు సర్పంచ్‌లు కక్షతో యీ బదిలీలు చేయించినట్లు తెలుస్తున్నది.

పంచాయతీ సమితినుండి జీతాలు ముమ్మిడివరం సమితికి బదిలీ చేయబడిన విద్యావిస్తరణాధికారికూడా వారికి పక్షముగా వున్నట్లు రూఢిగా తెలియవచ్చింది

బదిలీల గురించి పంచాయతీరాజ్ కార్యదర్శి విచారణ జరిపించి అక్రమ బదిలీలను ఆపుచేయాలని ఉపాధ్యాయులుకోరుతున్నారు.

టీచర్ల జీతాల బకాయిలు

ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి డిమాండ్

అమలాపురం, జూలై 18

ఉపాధ్యాయుల జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) కార్యదర్శి శ్రీ చిక్కం నాగేశ్వరరావు ఒక ప్రకటనలో డిమాండు చేశారు.

1968 ఏప్రిల్ 1 నుండి ప్రాథమికోపాధ్యాయులకు వివిధ పద్దుల క్రింద ఒక్కొక్క టీచరుకు వేలాది రూపాయలు చెల్లించాల్సి వున్నప్పటికీ సమితిలఅధికారులు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ప్రయోజనం లేకపోయిందని. అందుకు కారణాలు విచారించగా, అందుకు అవసరమైన నిధులు ఆయా సమితులకు ప్రభుత్వం విడుదల చేయలేదని తెలుస్తున్నదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కనుక ప్రభుత్వం వెంటనే యీ విషయం పరిశీలించి ఉపాధ్యాయులకు 1968 ఏప్రిల్ నుండి చెల్లించాల్సిన బకాయి జీతాలను చెల్లించేందుకు అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బాలికలపై కక్ష బూనిన హాస్టల్ మేట్రన్

— భువనగిరిలో

భువనగిరి, జూలై 19

భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో మేట్రన్ ఇంద్రావతి అక్కడే నివాసముంటూ సొంతడబ్బు సొమ్ము దుర్వినియోగం చేస్తున్నదికాక ఆమెపై అధికారులకు ఫిర్యాదు చేసిన బాలికలను హాస్టల్‌లో చేర్చుకోకుండా కక్షతో వ్యవహరిస్తున్నది.

ఆమె, ఆమె భర్త హాస్టల్‌లోనే మకాం పెట్టారు. అంతేగాక యీ నెల మొదటి వారంలో వీరి బంధువులు 8 మందిలో వుండి అక్కడే భోజనం పెడ్తూ తిండి కొంటూ కాపుర మున్నారు.

గత సంవత్సరం ఆమె మకాం గురించి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి దృష్టికి వెళ్ళగా, ఆయనవచ్చి ఆమెను వేరే చోట వుండాల్సిందిగా ఆదేశించారు. అయితే నెల రోజుల మాత్రం వేరే రూమ్‌లో వుండి [illegible] భోజనం మాత్రం భార్యాభర్తలిద్దరూ హాస్టల్‌లోనే చేశారు.

ఈ విషయాలపై సుజ్ఞాన, తేజ అనే యిద్దరమ్మాయిలు పై అధికారికి ఫిర్యాదు చేసిందనే కక్షతోనూ, వాళ్ళుచే తన ఆటలు సాగవనే దురుద్దేశంతోనూ హాస్టల్‌లో చేర్చుకోవటం లేదు.

కనుక హాస్టల్ మేట్రన్ ఇంద్రావతిని వెంటనే బదిలీచేసి తక్షణచర్య తీసుకొని ఆ అమ్మాయిలు ఇద్దరిని హాస్టల్‌లో చేర్చుకోవలసిందిగా భువనగిరి పట్టణ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ బి. రామచంద్రయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దౌత్య సంబంధాలకు చైనా షరతులు

వాషింగ్టన్, జూలై 18

గతంలో అనుసరించిన పద్ధతులనే పెకింగ్ యిప్పుడు కూడా అనుసరిస్తే అమెరికా, చైనాల మధ్య ఒప్పందం కుదరటం సులభం కాదు.

1949 లో పెకింగ్‌లో చైనా ప్రజాతంత్ర రిపబ్లిక్ ఏర్పడినప్పుడు ఆ ప్రభుత్వాన్ని సోవియట్ యూనియన్ గుర్తించింది. తరువాత అమెరికా నిరసనవ్యక్తంచేసినా 1950 లో చైనాతో బ్రిటన్ దౌత్యసంబంధాలు ఏర్పాటు చేసుకున్నది.

1960 లో చార్లెస్ డిగోల్ హయాంలో ఫ్రాన్స్ ఆదేశంగా చైనాతో సంబంధాలు ఏర్పాటు చేసుకున్నది.

చైనాను బ్రిటన్ గుర్తించినా పెకింగ్‌లో బ్రిటన్ రాయబారిలేదు. అదేవిధంగా లండన్‌లో చైనారాయబారి లేడు.

తైవాన్‌లోని బ్రిటిష్ కాన్సల్‌ను ఉపసంహరించుకోవాలని చైనా కోరినందు వలననే ఇలా జరిగింది. ఐక్యరాజ్య సమితిలో చైనా ప్రవేశించటానికి పూర్తిగాతోడ్పాటు యివ్వాలని కూడా కోరింది.

అందువలన వాషింగ్టన్ తైవాన్‌తో సంబంధాలు ప్రతెంచుకోకుండా పూర్తి సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని అంగీకరిస్తే ప్రధానమంత్రి చౌ.ఎన్. లై చైనావిధానాన్ని మార్చవలసి వుంటుంది.

ఐక్యరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వం యిచ్చే తీర్మానాలకు అనుకూలంగా ఓటుచేస్తూనే, దానిని అడ్డుకొట్టే అమెరికా యత్నాలను బ్రిటన్ బలపరుస్తూ వచ్చింది.

దౌత్య సంబంధాల ఏర్పాటుకు యీ క్రింది షరతులను చైనా విధించ వచ్చునని ఎ. పి. వార్తా సంస్థ విలేకరి పేర్కొంటున్నాడు.

తైవాన్ నుండి అమెరికా సేనలను దశలవారీగా ఉపసంహరించాలి.

ఐక్యరాజ్యసమితిలో చైనాను చేర్చు కోవటం పట్ల అమెరికా తన వ్యతిరేకత విడనాడాలి.

చైనాలో ఏలం, లేక దగ్గరలో అమెరికా సైనిక [illegible] వ్యక్తి వేయాలి.

ఈ షరతులను తప్పించుకోవటానికి నిక్సన్ ఒకఎత్తు వేయవచ్చు.

సోవియట్ యూనియన్ వ్యతిరేకత అనే చైనా నాయకత్వం బలహీనతను ఉపయోగించుకోవటమే ఆ ఎత్తు కావచ్చును.

గ్రామీణ స్థాయిలో పొదుపు పథకాలు

న్యూఢిల్లీ, జూలై 18

గ్రామీణ ప్రాంతాలలో చిన్న తరహా పొదుపు పథకాల అభివృద్ధికి దేశ వ్యాపితంగా గ్రామాలలో వున్న 60 వేల మందికి పైగా బ్రాంచి పోస్టు మాష్టర్లు ఏజంటేలు కానున్నారు.

పోస్టాఫీసుల్లో 3 సంవత్సరాల, అంతకు పైబడిన సంవత్సరాల డిపాజిట్లను సేకరించిన పోస్టు మాష్టర్లకు ప్రోత్సాహంగా ఆ డిపాజిట్లలో నూటికి రూపాయి చొప్పున కమీషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాలలో పంటలు పెరిగిన దృష్ట్యా దీర్ఘకాలిక పొదుపు పథకాలలో గ్రామీణ సంపన్నులు దాచిపెట్టిన డబ్బు మదుపు పెట్టడానికి అవకాశముందని ప్రభుత్వం భావిస్తున్నది.

పోస్టల్ డివిజన్ స్థాయిలో, సర్కిల్ స్థాయిలో, అఖిలభారత స్థాయిలో అతిహెచ్చు డిపాజిట్లను సేకరించినవారికి బహుమతులు ఇవ్వాలనికూడా నిర్ణయించారు. డివిజన్ స్థాయిలో రు 100, సర్కిల్‌స్థాయిలో రు 250, అఖిలభారతస్థాయిలో రు 500 బహుమతులు ఇస్తారు ఇదికాక ప్రశంసాపత్రాలుకూడా [illegible].

ఉద్యోగాలకు దరఖాస్తులు కోరే పద్ధతికి నిరసన

నిజామాబాద్, జూలై 16

పత్రికా ప్రకటనద్వారా ఉద్యోగాలకై దరఖాస్తులు కోరేందుకు నిజామాబాద్ జిల్లా పరిషత్ రూపొందించిన నిబంధనను నిజామాబాద్ రీజినల్ ఎంప్లాయిమెంటు కమిటీ సభ్యులు శ్రీ జమీలుర్ రహమాన్ ఒక ప్రకటనలో తీవ్రవిమర్శన తెలిపారు.

వేలాది యువకులు ఎంప్లాయిమెంటు ఆఫీసులలో తమపేర్లు నమోదుచేసి తమ సీనియారిటీ ప్రకారం ఉద్యోగాలకై ఎదురు చూస్తుంటారు, కాని దీనివల్ల అలా నమోదు చేయనివారు కూడా దరఖాస్తు చేసి ఉద్యోగాలు పొందేందుకై పెద్ద పెద్ద సిఫారసులు తెచ్చే అవకాశముందని. దానివల్ల పేద యువకులకు అన్యాయం జరుగుతుందని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

తిండి పెట్టినవానిపై తిరగబడి చంపిన ఏనుగు

మద్రాసు, జూలై 18

ఇక్కడికి 45 మైళ్ళ దూరాన తిరుపోరూర్ వద్ద వీరరాఘవస్వామి ఆలయంలో ఒక ఏనుగుకు 65 ఏళ్ళ వృద్ధుడు అరటిపళ్ళ తినిపించబోగా ఆయనను ఆ ఏనుగు [illegible] తొక్కి వేసింది. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో ఆయన మరణించాడు.

రు. 5లు తాత్కాలిక ఇంటి అద్దె అలవెన్సు కేటాయింపు

పాట్నా ఉద్యోగుల సమ్మె విరమణ

పాట్నా, జూలై 18

గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న పాట్నా సచివాలయం, హైకోర్టు ఉద్యోగులు నేడు ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం ఫలితంగా సమ్మెను విరమించారు

వేతనాల పునర్వ్యవస్థీకరణ కమిటీ తన తుది నివేదికను సమర్పించేంతవరకు పాట్నాలోని ఎన్. జి. ఓ లకు రు 5 ల చొప్పున తాత్కాలిక ఇంటి అద్దె అలవెన్సు యివ్వడానికి ప్రభుత్వం అంగీకరించిందని సంయుక్త కార్యాచరణకమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ నరేష్‌చంద్రదస్తా తెలియజేశారు.

కేంద్రరేట్లతో సమానంగా ఇంటి అద్దె అలవెన్సును మంజూరు చేసే సమస్యను వేతనాల పునర్వ్యవస్థీకరణ కమిటీకి నివేదించారు.

సమ్మె చేసిన ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోబోమని, సమ్మెకాలంలో వేతనాలను కోతకోయబోమని ప్రభుత్వం హామీ యిచ్చిందని ఆయన అన్నారు.

అమెరికాలో ఆర్థిక సంక్షోభం

వ్యవసాయ ఆదాయం తగ్గుదల : పారిశ్రామిక ఉత్పత్తుల స్తంభన

న్యూయార్కు, జూలై 18

అమెరికాలో వ్యవసాయ ఆదాయం పడిపోయి, పారిశ్రామిక ఉత్పత్తి స్తంభించిపోవటంతో ఆర్థికరంగం సంక్షోభంలో సతమైపోయింది.

అంతేకాక ధరలు విపరీతంగా పెరిగిపోవటంతో వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసేందుకు ముందుకు రావటం లేదు. ద్రవ్యోల్బణంకొనుగోలుశక్తికి మించి వున్నందువలననే యీ సంక్షోభంఏర్పడింది.

అందువలన రానున్న ఆరు నెలల కాలం వినియోగదారులకు సుఖమయినదేమీ కాదు. ఆర్థికరంగంలో ఆశాజనక సూచనలు కనబడుతున్నాయని కొంతమంది పేర్కొంటున్నప్పటికీ లెక్కలుమాత్రం అందుకు అనుగుణంగా లేవు.

జూన్‌లో కొంత తగ్గినా నిరుద్యోగసమస్య చాల తీవ్రంగా వున్నది. వర్థిల్లోయి గత సంవత్సరంకన్నా కొద్దిగా తక్కువగా వున్నప్పటికీ యుద్ధానంతరకాలంలో [illegible] రేటు పెరిగిపోతున్నది, దీనికితోడు ద్రవ్యోల్బణం.

ప్రభుత్వం తయారు చేసిన లెక్కలు వాస్తవాన్ని మరుగుపరుస్తున్నాయనే అంటాకనకు ఆర్థిక వేత్తలు తెలియచేస్తున్నారు.

న్యూస్‌ప్రింట్ దిగుమతిలో యస్.టి.సి. అవకతవకలు

విస్తృతీక పార్లమెంటరీ కమిటీ నియామకానికై డిమాండ్

బొంబాయి, జూలై 18

న్యూస్‌ప్రింట్ దిగుమతిలో స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ జరుపుతున్న అవకతవకలను వివరిస్తూ వీటి పరిశీలనకై విస్తృతీక పార్లమెంటరీ కమిటీ ఏర్పరచాలని కోరుతూ, ప్రముఖ న్యూస్ ప్రింట్ దిగుమతిదారు శ్రీ యం. వి. దేశాయి ఒక ప్రకటన చేశారు.

వారి ప్రకటనలో ఇలా అన్నారు:

"కెనడాకుచెందిన న్యూస్‌ప్రింట్ ఎగుమతి సంస్థలు. యస్. టి. సి. తో లాలూచీపడి ప్రభుత్వ ధనాన్ని అపారంగా హరిస్తున్నాయి.

న్యూస్‌ప్రింటు యావత్తూ యస్‌టిసి దిగుమతి చేసుకుని, వివిధ వ్యాపార సంస్థలకు కేటాయిస్తుంది.

కెనడాలో వామ్‌కూవర్ కంపెనీ అనే ఎగుమతి సంస్థ ఒకటి ఉంది. ఈ సంస్థ ఎలాంటిదో ఎవరికి తెలియదు ఈ సంస్థకు భారతీయ ఏజెంట్లు డి. యస్. యస్. ఇంటర్నేషనల్ ప్రైవేటు లిమిటెడ్ వారిద్వారా యస్. టి. సి న్యూస్ ప్రింటు కొనుగోలు చేస్తుంది.

పూర్తిగా ప్రభుత్వమే వినియోగించే దిగుమతులపై 2½% రిబేటును దిగుమతి దార్లు పొందవచ్చు. ప్రైవేటుకంపెనీ దిగుమతులు అలాంటివి కావు. దాని ఏజెండ్లు వాటు మీద 2½ శాతం రిబేటు సౌకర్యం పొందుతూనే వచ్చారు. 1961లో ఒకఉద్యోగి ఈ మోసాన్ని బైటపెట్టారు. దాంతో దిగుమతులను విడుదల చేసుకోవటంలో జాప్యం జరిగింది ఇందుకుగాను సింధియా నౌకా కంపెనీ రు. 60 వేల పరిహారం విధించింది. యస్. టి. సి, ఆ మొత్తాన్ని ప్రైవేటు కంపెనీపై నెట్టింది. అలాంటి కంపెనీల ఒక సంస్థ యజమాని నేను ఈ మొత్తాన్ని చెల్లించవలసి వచ్చింది. ఇందు పై అధికారులతో ఎంతోకాలం ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపాను. ప్రయోజనం శూన్యం.

పైన చెప్పిన దిగుమతి సంస్థ ఇలాంటి అనేక మోసాలు చేస్తున్నది. గంధం దిగుమతిలో ఇలాంటి మోసమే చేసింది. దిగుమతి సరుకును ఎక్కువగా లెక్కచూపి (ఓవర్ ఇన్‌వాయిసింగ్) 50 వేల డాలర్లు లోగడ హరించింది

ఇలాంటి కంపెనీద్వారానే యస్. టి. సి. మొందుకు దిగుమతి చేసుకోవాలి.

భారతదేశం ఏటా 20 కోట్ల రూపాయల న్యూస్ ప్రింటు దిగుమతి చేసుకుంటున్నది. ఇందులో పెద్దమొత్తం పై కంపెనీద్వారా దిగుమతి అవుతున్నది

న్యూస్ ప్రింటుకు ధరను చెల్లించటంలో కూడా మోసం జరుగుతున్నది. 1968-69 లో మెట్రిక్ టన్ను ధర సుమారు 137 డాలర్లు. 1969-70 లో సుమారు 153 డాలర్లు. నేడు ప్రభుత్వం సుమారు 170 డాలర్లు చెల్లిస్తున్నది

ఇతర దేశాలలో న్యూస్ ప్రింటు చౌకగా లభిస్తుండగా ఇంతను పెట్టి కెనడాకు చెందిన వామ్‌కూవర్ నుండే ఎందుకు కొనాలనో తెలియదు ఈకంపెనీ వ్యవహారాల [illegible] లేవు వాటాదార్లకు డివిడెండ్లు పెంచటంలేదు. ప్రభుత్వం ఇచ్చిన కోటా ప్రకారం పూర్తి ఉత్పత్తి చేయటంలేదు. ఈవిధంగా నష్టంతో నడుస్తున్న కంపెనీని. ఉద్ధరించటానికా మనం ఆ కంపెనీనుండి దిగుమతి చేసుకోవటం?

యస్.టి.సి. అనేక సరుకుల దిగుమతి చేసుకుంటున్నది. వాటన్నిటి విషయంలోనూ ఇలాంటి ఆరోపణలే ఉన్నాయి. కనుక ఈ విషయంపై విస్తృతీక పార్లమెంటరీ కమిటీద్వారా విచారణ జరిపించటం అవసరం. పెద్ద, చిన్న వార్తా పత్రికల యజమానులు "ఈ డిమాండ్‌ను బలపరచాలి" అని శ్రీ దేశాయి తన ప్రకటనలో తెలియ జేశారు.

వెంకటగిరితాలూకాకు క్లస్టర్ విద్యుత్ స్కీము ముఖ్యమంత్రిచే ప్రారంభం

శ్రీకాళహస్తి, జూలై 18

నెల్లూరు జిల్లా వెంకటగిరి తాలూకాకు కేంద్ర ప్రభుత్వ క్లస్టర్ (గ్రూపు) విద్యుచ్ఛక్తి స్కీముకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ జె వి. నరసింగరావు ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు

ఈ ఉత్సవానికి పలువురు మంత్రులు, శాసన సభ్యులు, ఉన్నతాధికారులు హాజరైనారు.

చల్లపల్లిలో వీడ్కోలు సభ

చల్లపల్లి, జూలై 18

కృష్ణాజిల్లా చల్లపల్లి సెంటర్‌లో పనిచేసే పి. డబ్ల్యు. డి. ఉద్యోగులు శ్రీయుతులు వి. పోతురాజు, షేక్ సిలారు రిటైరైనందున సందర్భంగా యీ నెల 14 న తేదీన వీడ్కోలుసభ జరిగింది. సమావేశానికి [illegible] శ్రీ ఎ. రామేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ఆర్. వి. రెడ్డి, వి. వెంకటేశ్వర రావు (అధికారు) వీరి సేవలను కొనియాడారు. అప్పర్ యూనియన్ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. రామచంద్రకూడా ప్రసంగించారు.

విజయవాడ పట్టణ కాంగ్రెసు నాయకుల దుష్ప్రచారం

విజయవాడ, జూలై 18

విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అసోసియేషన్ను ఈ అసోసియేషన్ రాజకీయ పార్టీలకు అతీతంగా వుండాలని సభ్యులందరూ తీర్మానించుకొన్నారు.

ఈనెల 11 న ఇక్కడ అసోసియేషన్ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. రాష్ట్ర మంత్రి శ్రీ భగవంతరావు, శ్రీ జి. యస్. రాజు, శ్రీ అప్పికట్ల జోసెఫ్ తదితరులు ఆహ్వానింప బడ్డారు.

దళితవర్గాల ప్రజలకు తగు సహాయం చేయవలసిందిగా అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. అయితే యీ అవకాశాన్ని ఉపయోగించుకొని పట్టణ కాంగ్రెసు నాయకులు అవాకులు చెవాకులు మాట్లాడారు

ఏనాడూ కమ్యూనిస్టుపార్టీతో సంబంధం లేని శ్రీ కె. పాపారావు, శ్రీ సుందరం కమ్యూనిస్టుపార్టీ వదలి కాంగ్రెసులో చేరుతున్నట్లు అబద్ధాలు పల్లించారు. కనీసం వీరు కమ్యూనిస్టు పార్టీకి సానుభూతి పరులు కూడా కాదని విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ కమ్యూనిస్టులు ప్రకటిస్తున్నారు.

ఏలూరులో స్టేడియం ఆవశ్యకత

జిల్లా కలెక్టరు హామీ

ఏలూరు, జూలై 18

ఏలూరులో స్టేడియం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత గూర్చి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తేవడానికై ఏలూరు ఫుట్‌బాల్ అసోసియేషన్ వారు యిటీవల ఏర్పాటు చేసిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్.ఆర్. గోవిందరాజన్ అధ్యక్షత వహించారు.

క్రీడాకారుల వాంఛను తాను అర్థం చేసుకున్నానని, ప్రభుత్వంకూడా స్టేడియం నిర్మాణంలో పూర్తి ప్రదర్శిస్తూ వుందని, ఏలూరుస్టేడియమ్‌కై రెండుమూడు లక్షలైనా కనీసం కావలసివస్తుందని కలెక్టరు అన్నారు.

స్టేడియమ్ నిర్మాణానికై సంప్రదింపులు జరిపి స్పోర్ట్సు కౌన్సిలు తదితర సంస్థలనుండి లక్ష రూపాయలు విరాళం వాగ్దానం పొందామని తాను సంక్షేమ నిధినుండి 50 వేలు యిస్తానని, మిగిలిన మొత్తం దాతలనుండి వసూలు చేయుటకు అందర్నీ సహకరించమని కోరారు.

ఈ సందర్భంగా సోవనీరు ఆవిష్కరణ, ఆంధ్ర క్రీడాకారులకు సన్మానం జరిగింది.

ఉపముఖ్యమంత్రి సోవనీరును విడుదల చేస్తూ క్రీడారంగం ఆవశ్యకతను తెలిపారు

ఆంధ్ర క్రీడారంగానికి ఖ్యాతి తెచ్చిన క్రీడాకారులైన శ్రీయుతులు టి యస్. రామయ్య, యస్. భుజంగరావు, యం. హెచ్. రహీం, పి. వి. సుబ్బారావు, యస్. సరహోదు, కె. రామమూర్తి, యస్. నాభూషణం, కె అప్పలనాయుడు, కె. సుదర్శనరావు తదితరులను సన్మానించారు.

ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడైన శ్రీ పి. రామకోటేశ్వరరావు ఉపముఖ్యమంత్రికి విశతి పత్రాన్ని అందజేశారు. (వి. వి.)

రేడియో

బుధవారం జూలై 21

శక 1893 ★ ఆషాఢ 30

విజయవాడ

357.1 మీ. [840 కిలోసై.]

ఉదయం: 6.00 వందేమాతరం, ఉషోదయం, ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని. కృష్ణకర్ణామృతం, కన్నడ భక్తిగేయాలు: 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 పొలంపనులు: 7.00 తె. వా: 7.15 వెలిది సుబ్బారావు: వేణువు: 7.45 హింది వార్తలు: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 హై. వలె: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 చిత్ర తరంగిణి: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 మహిళాసమాజం: 1.30 ఆం. వా: 1.40 పసిడి పంటలు: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.01 వెలిది సుబ్బారావు: వేణువు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 నందుల శ్రీరామమూర్తి: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 లలిత సంగీతం: 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం: 6.30 మధువన్: హిందీలో కార్యక్రమం: 6.45 వెలుగుబాట: 7.00 తె. వా: 7.15 పంటసీమలు: 7.45 మనిషి ఎవరికోసం: నాటిక: హై. రిలే: 8.15 యువవాణి: 8.35 ఈరోజు పార్లమెంటులో: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 కల్లోలాలకు కారణాలు - ఆర్థిక అసమానత్వం - ప్రసంగం: 9.30 జాతీయ కార్యక్రమం: 9.45 లలిత సంగీతం: 10.00 నందుల శ్రీరామమూర్తి: 10.30 ఆం. వా: 10.35 జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. [740 కిలోసై]

ఉదయం: 6.00 వందేమాతరం: 6.10 భక్తిరంజని: 6.40 గ్రంథ్‌సాహెబ్ పఠనం శబ్దపఠనం: 7.00 తె. వా: 7.15 ఎమ్. భీమ్‌సేన్: 7.45 చిత్రసీమ: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 వి. యస్. అనంతరావు-వీణ: 9.00 వాతావరణసూచన: ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు విజ్ఞానశాస్త్ర పాఠము 10 వ తరగతికి. రూపకం: 12.05 చిత్రసీమ: 12.20 హిందీ పాఠము: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 మహిళా సమాజం శ్రీల కార్యక్రమం: 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా. 2.00 వాతావరణ సూచన, సమాప్తి.

సాయంత్రం: 5.30 వి. రిలే: 5.55 ప్రసార విశేషాలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉ. వా. (హైదరాబాద్, కడపలకు మాత్రమే) 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం: 6.30 గ్రామసీమలు: 7.00 తె. వా: 7.15 కుటుంబ నియంత్రణపై కార్యక్రమం: 7.30 చిత్రసీమ: 7.45 మనిషి ఎవరికోసం - నాటిక: 8.15 జానపద గేయాలు: 8.30 వివాహసంగీతం: 8.35 ఈరోజు పార్లమెంటులో: 8.45 వి. యస్. అనంతరావు-వీణ: 8.45 హిం. వా (కడప మాత్రమే): 9.00 ఆం. వా: 9.15 చిత్రసీమ: 9.30 జాతీయ కార్యక్రమం: 9.45 నడుస్తున్న చరిత్ర: 10.00 ఎమ్. భీమ్‌సేన్: 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (బి)

217.4 మీ. [1380 కిలోసై]

ఉదయం: 6.00 వందేమాతరం: 6.10 భక్తిసంగీత్: 6.35 హిం. వా: 6.40 ఆం. వా: 6.45 శివకుమార్ శర్మ-సంతూర్: 7.15 ఇంగ్లీష్‌కార్యక్రమం 9.10 సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 ఫిల్మిగానే: 2.10 ఉ. వా: 2.20 సుగంసంగీత్: 2.30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ): 2.50 సుగం సంగీత్: 3.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6.30 కదంబ కార్యక్రమం: 8.15 కన్నడములో కార్యక్రమం: 8.45 హిం. వా: 9.00 ఫిల్మిగానే: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.30 జనగణమన. ప్రసార సమాప్తి.

విశాఖపట్నం

322.6 మీ. [930 కిలోసై.]

ఉ॥ 6 నుండి 9 వరకు.

మ॥ 11 45 నుండి 2.30 వరకు

సా॥ 6.30 నుండి రాత్రి 10.35 వరకు

మద్రాసు - (బి)

211.3 మీ. [1420 కిలోసై.]

ఉదయం: 6.50 వందేమాతరం, మంగళధ్వని: 6.55 నేటి కార్యక్రమ వివరణ: 7.00 తె. వా: 7.15 సంగీత [illegible]: 7.30 పి. సరోజ, పి. లలిత: గానం: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 ఆం. వా: 1.40 వాద్యగోష్ఠి 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 ఆం. వా: 6.05 కార్యక్రమ వివరణ: 6.30 ఒకే దేశం, ఒకే ప్రజ: నాటిక: 7.00 తె. వా: 7.15 [illegible]: 8.15 హిందూస్థానీ సంగీతం: 8.35 ఈరోజు పార్లమెంటులో: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 స్పాట్‌లైట్: 9.30 పాశ్చాత్య సంగీతం: (యువవాణి): 10.00 పాశ్చాత్య సంగీతం: 11.00 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విశాలాంధ్ర

1971 జూలై 20 మంగళవారం

అరకొర చర్యలు

గుత్త వ్యతిరేక చర్యలకు అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తున్న రాజ్యాంగ నిబంధనలను మార్చుతామనే వాగ్దానాలతో కాంగ్రెసుపార్టీ అధికారంలోకి వచ్చింది. మధ్యంతర ఎన్నికలు జరపటానికి తక్షణ కారణం కూడా ప్రివీపర్సుల బిల్లుపై ఆర్డినెన్సును సుప్రీం కోర్టు కొట్టివేయడం.

కనుక ఈ సమస్యలను ప్రభుత్వం వెన్వెంటనే చేపడుతుందని ఎవరైనా ఆశిస్తారు కాని జరుగుతున్నది తద్విరుద్ధం నాలుగు నెలలైనా ఇంతవరకు ఒక్క బిల్లు స్వరూపమూ బైటికిరాలేదు.

తాజావార్తలనుసరించి రాజ్యాంగంలోని 368, 13, ఆర్టికల్సును సవరించే బిల్లు ప్రవేశపెట్టి పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ఆమోదించవచ్చునని, మిగతా అంశాలపై బిల్లులు ఒకవేళ ప్రవేశపెట్టినా ఆమోదం మాత్రం జరగదని తెలుస్తున్నది.

గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టుద్వారా ఏర్పడిన అడ్డంకులను తొలగించి, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను సవరించే అధికారాన్ని పార్లమెంటుకు పునఃస్థాపించటం పై సవరణ లక్ష్యం.

ఈ చర్య ఏ మాత్రమూ సరిపోదు రాజభరణాలకు చెందిన 31 వ ఆర్టికల్‌ను, నష్టపరిహారానికి సంబంధించిన 291 ఆర్టికల్‌ను కూడా సవరిస్తే కాని, ఏ ఒక్క ప్రగతిశీల సంస్కరణ సాధ్యం కాదు.

31 వ ఆర్టికల్ ఉండబట్టే ప్రివీపర్సుల రద్దు ఆర్డినెన్సును సుప్రీం కోర్టు కొట్టివేసింది 291 ఆర్టికల్ ఉండబట్టే బ్యాంకుల జాతీయకరణ బిల్లును సుప్రీంకోర్టు కొట్టివేయడమూ, నష్ట పరిహారాన్ని పెంచుతూ ప్రభుత్వం మరొక బిల్లును ప్యాసు చేయటమూ అవసరమైంది ఈఆర్టికల్ ఇలాగే ఉంటే, ప్రభుత్వం స్వాధీనంచేసుకొనే ప్రతిఆస్తికి మార్కెటురేటు ప్రకారం నష్టపరిహారం ఇవ్వవలసి ఉంటుంది. భూ సంస్కరణలు, పట్టణ ఆస్తులపై పరిమితి మొదలైన ఏ ఒక్క చర్యకూడా అమలు జరగదు

ప్రభుత్వానికి లోక్ సభలో మూడింట రెండువంతుల మెజారిటీ ఉంది. చేయదలచుకుంటే ప్రభుత్వం ఏ సవరణనైనా చేయవచ్చు. రాజ్యసభలో మెజారిటీలేదు అనుకున్నా, ఆ ఆటంకాన్ని శశిభూషణ్ ప్రవేశ పెట్టిన అనధికార సవరణ బిల్లు నామోదించటంద్వారా తొల[illegible]ంటు ఉభయ సభల సమావేశంలో బిల్లును ప్యాసు చేయవచ్చు

మనసుంటే మార్గం లేకపోలేదు. ఏ విధంగా చూసినా, ప్రభుత్వం ప్రదర్శిస్తున్న జాప్యానికి సమర్థన లేదు.

ఇందుకు ఒకేఒక కారణమున్నది.

ఎన్నికల పబ్బం గడిచిన వెంటనే, వాగ్దానాలను విస్మరించి సెంట్రిజం వైపు ప్రభుత్వం మొగ్గుతున్నది. మాజీ సిండికేట్ వాదులు కాంగ్రెసులో పెద్ద సంఖ్యలో చేరుతున్నారు. చేరట మేమి కాంగ్రెసు నాయకత్వమే కావాలని చెప్పుకుంటున్నది ఓడిపోయిన సిండికేట్, మితవాద పడకను, కాంగ్రెసు నాయకత్వం కావాలని తెచ్చిపెట్టుకున్నది ఇది ఉద్దేశపూర్వకంగా వేస్తున్న వెనకడుగు.

ఈ ప్రమాదకర ధోరణిని, కాంగ్రెసు వెలుపల, లోపల ఉన్న వామపక్ష ప్రజాతంత్ర శక్తులు సమైక్య ఆందోళన పోరాటాలద్వారా ఓడించవలసి ఉంటుంది.

తూర్పుజర్మనీని రాయబార స్థాయిలో గుర్తించాలి

భారత్-తూర్పు జర్మనీ స్నేహ సంఘ కేరళ రాష్ట్ర మహాసభ డిమాండ్

తిరువనంతపురం, జూలై 18

భారత్-తూర్పు జర్మనీ స్నేహసంఘ కేరళరాష్ట్ర మహాసభ తూర్పు జర్మనీని తక్షణం రాయబార స్థాయిలో గుర్తించవలసిందిగా భారతప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

100 మందికి పైగా ప్రతినిధులు హాజరైన ఈ మహాసభకు జస్టిస్ శ్రీ వి. ఆర్. కృష్ణ అయ్యర్ అధ్యక్షతవహించారు.

మద్రాసులో తూర్పుజర్మనీ కాన్సల్ మహాసభకు శుభాకాంక్షలు అందచేశారు

పట్వారీలనుండి రెవిన్యూ అధికార్ల లంచాలు

అచ్చంపేట తాలూకాలో

అచ్చంపేట, జూలై 10

మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట తాలూకా తహశీల్ కార్యాలయంలో యిపుడు జరుగుతున్న జమాబందీలో రిజిస్ట్రిపస్లు, 50 బి, విరాసత్‌లు అమలు చేయటానికి తాలూకాలోని పట్వారీలనుండి తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు మనిషికి రు. 100 ల నుండి 200 ల దాకా నిర్బంధంగా పెట్టి లంచాలు వసూలు చేస్తున్నారు.

ఎవరైనా పట్వారీలు అలా చేయనిచో వారికి సంబంధించిన కేసులు చేయకుండా అలాగే పెండింగ్‌లో ఉంచుతున్నారు. ముఖ్యంగా యిక్కడ అవకాశాన్నిపురస్కరించుకొని కొందరు ఈ అవకాశవాదులు పేదలకు భూములు యిప్పిస్తామని చెప్పి వారితో దరఖాస్తులు పెట్టించి ఒక్కొక్కరివద్ద రు. 50 నుండి 100 ల వరకు గుంజుతున్నారు. ఒక్క నెలలో పట్టా అవుతాయని మభ్యపెట్టి అన్యాయంగా ఇలాంటి అఘాయిత్యాలను తలపెట్టారు.

"భూములు రాలేదే అని ఎవరైనా అడిగితే వారికి నచ్చచెప్పటం లాంటి మోసాలు జరుగుతున్నాయి. ఈ అన్యాయముల గురించి జిల్లా, తాలూకా యువజన సమాఖ్య దృష్టికి తెచ్చారు. వాటిని ప్రతిఘటిస్తామని యువజన సమాఖ్య వారు వారికి ధైర్యంచెప్పి, యికమీదట దేనిని గురించైనా డబ్బు మాత్రం యివ్వవద్దని వారితో చెప్పారు.

బంగ్లాదేశ్ ఏర్పాటు తథ్యం

శ్రీ జగజీవన్‌రాం ప్రసంగం

బొంబాయి, జూలై 18

పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం అందింపకపోయినట్లయితే స్వేచ్ఛాయుతమైన సార్వభౌమాధికారం గలిగిన బంగ్లాదేశ్ త్వరలోనే ఆవిర్భవిస్తుందని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రాం నేడిక్కడ అన్నారు.

కంటోన్‌మెంటు ప్రాంతాలకే పరిమితమైన పాకిస్తాన్ సైన్యాన్ని ముక్తిఫౌజ్ తీవ్రంగా ప్రతిఘటిస్తున్నది. పాక్ సైన్యానికి ఆయుధ సహాయం అందించకపోయినట్లయితే బంగ్లాదేశ్ ఏర్పాటు తప్పనిసరి అని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్య సాధనకు ముజిబుర్‌రహ్మాన్ ఆయన అనుచరులు సాగిస్తున్న వీరోచిత పోరాటాన్ని చిత్రీకరిస్తున్న "జై బంగ్లాదేశ్" హిందీ చిత్రం ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీ జగజీవన్‌రామ్ ప్రసంగించారు.

ప్రముఖ నటుడు ఐ. యస్. జోహార్ నిర్మించిన ఈ చిత్రానికి వచ్చే డబ్బును బంగ్లాదేశ్ నిధికి యిస్తారు.

వివిధ పార్టీల సహకారానికి శ్రీ రే విజ్ఞప్తి

కలకత్తా జూలై 18

హత్యా రాజకీయాలనుండి పశ్చిమ బెంగాల్‌ను విముక్తి చేయడానికి రాజకీయ పార్టీ లన్నీ సహకరించాలని పశ్చిమబెంగాల్ వ్యవహారాల కేంద్ర మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

కలకత్తా ప్రెస్‌క్లబ్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

"అర్థంలేని హత్యా రాజకీయాలనునిర్మూలించే దెలా?" అనే అంశంపై రేపు జరిగే అఖిలపక్ష సమావేశంలో హోం కార్యదర్శి శ్రీ గోవిందనారాయణ్, కాబినెట్ కార్యదర్శి శ్రీ స్వామినాథన్‌లు పాల్గొంటారని శ్రీ రే తెలిపారు.

ప్రభుత్వ రంగ పరిశ్రమలో స్థానికులను నియమించే సమస్య

హైదరాబాద్, జూలై 18

ప్రభుత్వరంగ పరిశ్రమల్లో స్థానికులు, బయటివారి సంఖ్య ఎంతో లెక్కకట్టేందుకు ఒకకమిటీని నియమించాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నది.

షాపు ఉద్యోగుల ఫెడరేషన్ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ కార్మిక మంత్రి శ్రీ జి. సంజీవరెడ్డి నేడిక్కడ ఈ విషయం తెలిపారు. ప్రభుత్వరంగ పరిశ్రమలలో స్థానికుల పట్ల వివక్షత గురించి వివిధ ట్రేడ్[illegible] చేశాయన్నారు.

కంబదూరు సమితిలో దుర్భరక్షామం

సత్వరమే నివారణ చర్యలు గైకొననిచో ఆకలి చావులు తప్పని దారుణ పరిస్థితి

కంబదూరు, జూలై 18

కంబదూరు సమితిలోని కంబదూరు, మందుర్తి, బ్రహ్మసముద్రం ఫిర్కాలలో దుర్భర క్షామ పరిస్థితి ఏర్పడినప్పటికీ పైరు కొంతమేరకు మొలవనైనాలేదు మొలిచిన పైరులుకూడా వాడిపోతున్నాయి.

వర్షాలు పడతాయనే ఆశతో రైతులు ముంగారు పైరు, జొన్న, సజ్జ, పెసలను నూటికి 40 వంతులదాకా వేశారు.

చెరువులన్నీ ఎండిపోతున్నాయి. సేద్యపు బావులలో నీరు పూర్తిగాతగ్గి, కొన్ని బావులు ఎండిపోయిన స్థితికి వచ్చాయి. వ్యవసాయ కార్మికులు పనులు దొరకక ఆకలితో మాడిపోతున్నారు.

ముఖ్యంగా మందుర్తి ఫిర్కాలో మొత్తం వర్షం లేనందున కరువు ప్రాంతంగా కలెక్టరుచే గుర్తించబడింది. అయితే వ్యవసాయ కార్మికులకు పనులు మాత్రం దొరకడం లేదు గ్రామంలో నూటికి 90 మంది దాకా పస్తులుంటున్నారు.

ఈ నెల 14 న కంబదూరు హరిజనులు 200 మందికి పైగా సమితి ఆఫీసువద్దకువెళ్లి గంజికైనా పోయించమని మొరపెట్టుకున్నారు.

జిల్లా అధికారులు క్షామ ఏరియా ఏర్పరచి సత్వరం క్షామపరిస్థితి నివారణకు చర్యలు తీసుకొననిచో ఆకలిచావులు తప్పని ప్రమాదమున్నది

అంతర్వేదిపాలెంలో హత్యా ప్రయత్నం

అంతర్వేదిపాలెం, జూలై 18

రాజోలు తాలూకా అంతర్వేదిపాలెంలో ఈ నెల 9 న రెండవ ఆట సినిమా అయిన తర్వాత అల్లూరు సూర్యనారాయణరాజు అనే [illegible] అక్కడి కొట్లగరిలో పడుకొని వుండగా నలుగురువ్యక్తులు ఆయన కళ్ళకు గుడ్డ కట్టి, గుర్రపు బండిపై వేసికొని, తీసుకొనిపోయి హింసించి స్టాంపులు అంటించిన తెల్లకాగితాలపై సంతకాలు చేయించుకున్నారు

గుడిమూల గ్రామం దాటిన తర్వాత గోదావరి ఒడ్డున ఉన్న దివ్యరేవుకు తీసుకొని వెళ్ళి ఆయనను హత్య చేసేందుకుయత్నించి తెల్లవారి పోవటంవల్ల తిరిగి ఆయనను గుర్రపుబండిపై యింటికి పంపించివేశారు.

ఆయన గుండె మీద, మొఖంపైన బలమైన గాయాలున్నాయి.

ఈ ప్రాంతంలో ఎప్పుడూ యిలాంటి ఘటన జరిగివుండనందున స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

దానిపై సూర్యనారాయణరాజు కేసుపెట్టినట్లు, దర్యాప్తు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

మురికిపేటను బాగుపర్చుకున్న యువకులు

ఏలూరులో

ఏలూరు, జూలై 18

ఏలూరులోని ఒక మురికిపేటయిన 13 వ వార్డు, సత్యనారాయణపేటను యువకులంతా కలిసి వార్డు కౌన్సిలర్ శ్రీ డి. సింహాచలం, లక్ష్మీనారాయణ, గౌని ఆదినారాయణ కన్నయ్యల నాయకత్వాన బాగుపరచి, ఆ పేట ప్రజలకు స్థలాలను సేకరించారు.

ఈ పేద ప్రజలు బహు కష్టంమీద తమ కష్టంతో ఆ స్థలాలను కొనుక్కొని పట్టాలు సంపాదించుకున్నారు. ఉపముఖ్యమంత్రిని ఆహ్వానించి, సన్మానించి స్వంత స్థలాలు కొనుగోలుకై తాము ఆర్థికంగా పడిన బాధను వివరించి, గృహ నిర్మాణానికిగాను అప్పులు మంజూరు చేయించాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు

ఉపముఖ్యమంత్రి ఉచితసలహా

ఉపముఖ్యమంత్రి సమాధానం చెపుతూ ఆ ప్రాంతపు యువకులు ఐక్యంగా, దీక్షతో కొన్ని సంవత్సరాల మురికి కూపాన్ని నిర్మూలించి, ఆరోగ్యకరమైన వసతులను కల్పించుకున్నందుకు, తమ కాళ్ళమీద తాము నిలబడి నందుకు గొప్పగా ప్రశంసించారు. సహకార సంఘాన్ని నెలకొల్పి బ్యాంకుల ద్వారా అప్పు సేకరించి గృహనిర్మాణానికి పూనుకోమన్నారు

విచిత్రమైన దానం

అయితే, సత్యనారాయణపేట పేద ప్రజలు తమ కష్టార్జితంతో ఇళ్ళస్థలాలను కొనుక్కొని సంపాదించుకున్న పట్టాలను మరొకమారు ఉపముఖ్యమంత్రిచే శాసన సభ్యులైన శ్రీమూలే వెంకటనారాయణ తిరిగి ఆ పేద ప్రజలకు దానం చేయించాడు. అప్పులనుగూర్చి, పేదల బాధలను గూర్చి బడ్జెటు సమావేశంలో ముఖ్యమంత్రితోనూ, ఉపముఖ్యమంత్రితోనూ దీర్ఘంగా మాట్లాడుతానన్నాడు.

(వి. వి.)

చెట్ల రిజర్వేషన్, వేలం పద్ధతికి స్వస్తి

వేలం తేదీలలో ప్రజా ప్రదర్శనలు జరపాల్సిందిగా శ్రీ ధర్మభిక్షం పిలుపు

హైదరాబాద్, జూలై 18

కల్లు దుకాణాలను గీత కార్మిక సహకార సంఘాలకు అప్పగించాలని, చెట్ల రిజర్వేషన్. వేలం పద్ధతికి స్వస్తి చెప్పాలని డిమాండ్ చేస్తూ, 1971 ఆగస్టు వేలంకు ముందుగా అలా జరగనిచో వేలం తేదీలలోను, ఆ తర్వాత ప్రజా ప్రదర్శనలు జరపాలని రాష్ట్ర గీత పనివారల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ధర్మభిక్షం ఒక ప్రకటనలో గీత కార్మికులకు పిలుపిచ్చారు.

ఆ ప్రకటనలో యిలా వుంది:

తెలంగాణా ప్రాంతంలో కాంట్రాక్టు పద్ధతికి వ్యతిరేకంగా గీత కార్మిక సంఘాలు నడిపిన ఆందోళన ఫలితంగా, కల్లుగీత కార్మికులకు సహకార సంఘాలు నివ్వాలని ప్రభుత్వము 1957 సంవత్సరంలో అంగీకరించింది. ప్రథమంలో 7 సహకార సంఘాలనుండి ఆరంభించి ప్రతియేటా 1, 2 వందల సంఘాలకు చొప్పున మంజూరు చేయటం, మిగతా వాటిని వేలం పెట్టటం సాగిస్తూ వుంది. 14 సం|| ల నుండి 1970-71 నాటికి 1423 సంఘాల వరకు మాత్రమే మంజూరు చేయటం జరిగింది, ఇదే విధంగా జరిగితే తెలంగాణా ప్రాంతంలోని 6000 కల్లు దుకాణాలను సహకార సంఘాలకివ్వటకు 50 సంవత్సరాల కాలము పట్టవచ్చు కాంగ్రెసు ప్రభుత్వము "ఏడ్చేవాడి కండ్లు తుడిచినట్లు" సహకారఉద్యమాన్ని అధోగతిపాలు చేసింది. ప్రజలకు సహకార ఉద్యమమంటేనే భయం కలుగునట్లు ప్రదర్శిస్తుంది. ఇలాంటి ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదనుకుంటే, గీత కార్మిక సంఘాలను 12 సంవత్సరముల వరకు పరీక్షించటం దేనికి? సంవత్సరముల దామాషా అద్దెపైన నిర్ణయించినప్పటికి అదనంగా 3% అద్దెపై పన్ను వేయటం దేనికి? ప్రతి సంవత్సరం రిన్యూవల్ పద్ధతి ఎందుకు? ఇవి అన్నీ కంట్రాక్టర్లను మెప్పించేందుకు. సహకార సంఘాలను రద్దుచేసేందుకు అవసరమైన వాతావరణాన్ని సృష్టించుటకు పన్నిన పన్నాగాలు. వీటిని కొనసాగనిచ్చేదిలేదు సహకార సంఘాల కివ్వటంవల్ల ప్రభుత్వాదాయానికి నష్టముండదు. సంఘాలవల్ల గీత కార్మికులకు వృత్తి గ్యారంటీ ఆదాయంలో పెరుగుదల ఉంటుంది

1968-69 ప్రభుత్వ లెక్కలు పరిశీలిస్తే 1853 సహకారసంఘాల కివ్వబడిన దుకాణాలవల్ల రూ|| 1,47,91,111 రెంటల్సు (అద్దెపన్ను)ఆదాయంవచ్చింది 4070 షాపుల వేలంవల్ల 5,85,94,093రు ఆదాయం వచ్చింది, అనుభవంలో సహకార సంఘాల కివ్వటం ద్వారాగూడ రెవిన్యూ నష్టం లేకుండా కాపాడుకోవచ్చునని కనబడుతుంది. ఐనప్పటికి తెలంగాణా ప్రాంతంలో వున్న 6000 షాపులకు సహకార ఉద్యమాన్ని వ్యాపింప చేయుటకు ప్రభుత్వంనిరాకరిస్తుంది. ప్రభుత్వం ఇప్పటివరకు అనుసరిస్తూఉన్న కంట్రాక్టరు అనుకూల పద్ధతిని దెబ్బతీయుటకు గీతకార్మికులు కదలాలి.

వారసత్వపు ఆస్తిలా వస్తున్న బూజుపట్టిన అబ్కారి చట్టం

భూస్వాములు, వారికిష్టం వచ్చినప్పుడు రిజర్వు చేసుకొనవచ్చని అబ్కారి [illegible] చట్టం ఆదేశిస్తుంది. ఇలాంటి బూజుపట్టిన చట్టాన్ని కాంగ్రెసు ప్రభుత్వం తమ వారసత్వంలో వచ్చిన ఆస్తిలాగా భుజాన వేసుకొని లాగుకొస్తున్నారు. భూస్వాములు స్వార్థపరులు గ్రామపెత్తందార్లు రిజర్వేషన్ పద్ధతి నుపయోగించుకొని, ఎన్నికలలో ఓట్లు వేయలేదనియో, అబ్కారి వసూళ్ళనుండి వాటా ఇవ్వటం లేదన్న నెపంతో చెట్ల రిజర్వు చేస్తున్నారు. వీరి ఈ పద్ధతివల్ల ప్రభుత్వానికి చెట్ల పన్ను, అద్దె పన్ను దెబ్బతిని సగం ఆదాయం నష్టం వస్తుంది. పేద గీత కార్మికులు వృత్తులు లేక బ్రతుకుటకు వలసలు వెళ్ళుచున్నారు.

దోచుకుంటున్న కాంట్రాక్టర్లు

ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధచట్టం ఎత్తివేసిన తర్వాత గీత కార్మికులకు గీత సంఘాలకు దుకాణములనిచ్చే పద్ధతిని ఆరంభించలేదు, వేలంలో రెంటల్సు పెంచుటకు ధైర్యంతో ముందుకు వచ్చిన వడ్డీవ్యాపారులకు, భూస్వాములకు దుకాణాలను అప్పగిస్తున్నారు. 4, 5 వేల మేరకు, నీరా, తాటిబెల్లం పరిశ్రమపేరుతో దుకాణములను సంఘాలకిచ్చారు. డబ్బు సంపాదించాలన్న కోరికతో వచ్చిన కాంట్రాక్టర్లు కెమికల్సు కలిపి. [illegible] సమానంగా విషం పెంచి ప్రజలను దోచుకుంటున్నారు. ఆంధ్రలో నాటుసారాయి మార్కెటులో సాగకుండా ప్రభుత్వం కట్టుదిట్టాలు చెయ్యాలి కల్లు చౌకగా ప్రజలకు అందునట్లు చేయాలి. ఆ పని నెరవేరాలంటే, గీతవృత్తి నేరుగా గీచేవాడికి అప్పగించటం, సహకార సంఘాలను నెలకొల్పడం జరగాలి

గీత కార్మికులు రాష్ట్ర వ్యాపితంగా వెంటనే తమ కోర్కెలు సాధించుకునేటానికి ముందు ఆ తర్వాత గూడాను, కాంట్రాక్టు పద్ధతిని, చెట్ల రిజర్వేషను పద్ధతిని రద్దుచేసి, నేరుగా గీత కార్మిక సహకార సంఘాలకు దుకాణముల అప్పగించుమనరకు తాలూకా, జిల్లా స్థాయిల్లో ప్రదర్శనలు. సమ్మెలు చేయుటకు పూనుకోవాలని కోరుతున్నాను.

రాష్ట్ర అబ్కారీ పాటదార్ల, గీత కార్మికుల మహాసభ

రాజమండ్రి, జూలై 18

రాష్ట్ర అబ్కారి పాటదార్ల, గీత కార్మికుల ప్రథమ మహాసభ యిక్కడికి 4 మైళ్ళ దూరంలోని ధవళేశ్వరంలో శాసన సభ్యులు శ్రీ కె. ప్రభాకరరావు అధ్యక్షతన జరిగింది.

సభలో శ్రీ ప్రభాకరరావు మాట్లాడుతూ దొంగసారా అమ్మకందార్ల వల్ల పాటదార్లకు, గీత కార్మికులకు భారీ నష్టాలు సంభవించి పాట సొమ్ము కూడా చెల్లించలేని స్థితిలో పడుతున్నారని దానిపై ఎక్సైజు శాఖ సక్రమంగా పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు

ఐక్య, ఆందోళన ద్వారా పాటదార్లు, గీత కార్మికులు తమ కోర్కెలు సాధించాలని, ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు రాయబారం వెళ్ళాలని సూచించారు.

పశ్చిమ గోదావరిజిల్లా అబ్కారీ పాటదార్ల సంఘ అధ్యక్షులు శ్రీ ఎంపాన చంద్రశేఖర రావు ఎక్సైజ్ సలహా బోర్డులో అబ్కారీ పాటదార్లకు ప్రాతినిధ్యం వుండాలన్నారు.

ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ బి. గోపాల కృష్ణయ్య అబ్కారీ పాటదార్లకు మూడునెలల పాటుసొమ్ము రెమిషన్ యివ్వాలన్నారు.

తూర్పు గోదావరిజిల్లా గ్రంథాలయోద్యోగుల సంఘం ఏర్పాటు

కాకినాడ, జూలై 18

తూర్పుగోదావరిజిల్లా గ్రంథాలయోద్యోగులు ఈ నెల 9 న కాకినాడలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సమావేశమై జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్షులు శ్రీ కె. వి. కొండలరావు సమక్షంలో జిల్లా ఉద్యోగుల సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

సంఘ అధ్యక్షులుగా శ్రీ జబ్బార్ షరీఫ్ ఉపాధ్యక్షులుగా శ్రీ వి. ఆర్. వి. నారాయణ రాజు, కార్యదర్శిగా శ్రీ త్రిపురారి కేశవ రావు, సహాయకార్యదర్శిగా శ్రీ బి సూర్యనారాయణరాజు, కోశాధికారిగా శ్రీ సి. హెచ్ వి. సుబ్బారావు, కార్యవర్గ సభ్యులుగా మరో 11 మంది ఎన్నికయ్యారు.

ఛైర్మన్, కార్యదర్శులకు సన్మానం

ఈ సందర్భంగానే తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థకు ఎన్నికైన కొత్త ఛైర్మన్ శ్రీ కె వి. కొండలరావుకు సన్మానం చేశారు.

పెద్దాపురం బ్రాంచి లైబ్రేరియన్ శ్రీ టి కేశవరావు స్వాగతం చెప్పా శ్రీ కొండలరావు పట్టుదల, దీక్షగలవారని అన్నారు.

అదే సందర్భంలో కృష్ణా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా పనిచేసి, తూర్పు గోదావరి జిల్లాకు బదిలీ అయి వచ్చిన శ్రీ వి. చంద్రశేఖరరావుకు స్వాగతం చెప్పారు. తూర్పు గోదావరి జిల్లాలో 17 సంవత్సరాలు కార్యదర్శిగా పనిచేసి, కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థకు బదిలీ అయిన శ్రీ కె వి. రమణమూర్తికి వీడ్కోలిచ్చారు.

శ్రీయుతులు కొండలరావు చంద్రశేఖరరావు, రమణమూర్తి తమకు జరిగినసన్మానానికి ఉచితరీతిన కృతజ్ఞతలు తెలియజేశారు. సభలో శ్రీయుతులు సూర్యనారాయణరాజు వి. ఆర్. వి. నారాయణరాజు, రామచంద్రరావు తదితరులు మాట్లాడారు. శ్రీ వి. ఎస్. ఆర్. నాయి వందన సమర్పణ చేశారు.

పశ్చిమగోదావరిజిల్లా పంచాయతీరాజ్ వర్క్సు ఉద్యోగుల సమావేశం

భీమవరం, జూలై 18

పశ్చిమ గోదావరిజిల్లా పంచాయతీరాజ్ వర్క్సు ఇన్‌స్పెక్టర్సు, గ్యాంగ్‌మజ్దూర్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం ఈనెల 11 వ తేదీన తణుకులో శ్రీ కె వెంకట్రాజు అధ్యక్షతన జరిగింది.

జిల్లాయూనియన్ అధ్యక్షులు శ్రీ ఎస్. హెచ్, సన్యాసిరావుప్రవేశ పెట్టినతీర్మానాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు

వర్క్ ఛార్జిడ్ అనే పదాన్ని తొలగించి పూర్తికాల ఉద్యోగులుగా పరిగణించాలని, ఇంక్రిమెంట్లు, ప్రావిడెంటుఫండు సౌకర్యాలు కలుగజేయాలని, కోరుతూ తీర్మానించారు.

త్వరలో జిల్లా మహాసభ జరపాలనికూడా మరో తీర్మానం చేశారు.

గ్రామీణ,పట్టణప్రాంతాలలో చౌక డిపోలు: నల్లగొండ జిల్లా కమ్యూనిస్టుసమితిడిమాండ్

నల్లగొండ, జూలై 18

రాష్ట్ర వ్యాపితంగా ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోయిన దృష్ట్యా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చౌక డిపోలు తెరిచి పేద, మధ్యతరగతి ప్రజానీకానికి సహాయపడవలసిందిగా నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం నల్లగొండలో యీ నెల 15, 16 తేదీలలో శ్రీ ఎం అనంతరెడ్డి అధ్యక్షతన జరిగింది.

జిల్లా వ్యాపితంగా జరిగిన శాఖా సమావేశాలను సమీక్షించి. తాలూకా కమ్యూనిస్టు సమితుల మహాసభలు జరపాలనీ, త్వరలో జిల్లా కమ్యూనిస్టు సమితి మహాసభ జరపాలనీ నిర్ణయించారు.

ఆగస్టు 1, 2 తేదీలలో నల్గొండ తాలూకా మహాసభ, 3, 4 తేదీలలో హుజూర్‌నగర్ తాలూకా, 5, 6 తేదీలలో రామన్నపేట తాలూకా 7, 8 తేదీలలో దేవరకొండ తాలూకా, 9, 10 తేదీలలో సూర్యాపేట తాలూకా, 11, 12 తేదీలలో మిర్యాలగూడెం తాలూకా. 13, 14 తేదీలలో భువనగిరి తాలూకా మహాసభలు, జిల్లా మహాసభలు ఆగస్టు 18, 19, 20 తేదీలలో దేవరకొండపట్టణంలోను జరపాలని జిల్లాసమితి నిర్ణయించింది.

ఆహారధాన్యాల ధరలు పెరిగిపోవడంవల్ల ఏర్పడిన తీవ్ర పరిస్థితిపై జిల్లా సమితి చర్చించి, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పేద, మధ్యతరగతి ప్రజానీకానికి నీడగా వుండేటట్లు చౌక డిపోలు తెరవవలసిందిగా డిమాండ్ చేసింది ఇతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి నిమిత్తం దొంగ వ్యాపారస్తులకు లైసెన్సులు జారీచేయవద్దని జిల్లా సమితి హెచ్చరించింది

ఎన్నికల నిమిత్తం వ్యాపారస్తులవద్ద నుండి నిధులు వసూలు చేస్తున్నారని, ఈ పరిస్థితిని అవకాశంగా చేసుకుని వ్యాపారస్తులకు బియ్యం ఎగుమతినిమిత్తం లైసెన్సులు జారీచేస్తున్నారని కాంగ్రెసు ఎం. ఎల్. ఎ లను, కొందరు మంత్రులను కూడా హెచ్చరించింది. పోచంపాడు ప్రాజెక్టు కాలువల వెడల్పు, లోతు పెంచవలసిందిగా ప్రాంతీయ కమిటీ చేసిన సిఫార్సులకు జిల్లా కమ్యూనిస్టు సమితి మరొక తీర్మానంలో బలపరచింది. ఆ విధంగా పెంచడం ద్వారా కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలలో అదనంగా 20 లక్షల ఎకరాల భూమికి ఇరిగేషన్ సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు. నదీజలాలనుండి తగిన వాటా నీరు ఈ ప్రాజెక్టుకులభించేట్లు, జలాలకు సంబంధించిన వివాదం త్వరలో పరిష్కారం చేసుకోవడానికి చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. కల్లుగీత పరిశ్రమలో కాంట్రాక్టు పద్ధతికి స్వస్తిచెప్పి కల్లుగీత కార్మికుల సహకార సంఘాలను నెలకొల్పవలసిందిగా కోరారు.

చెట్ల రిజర్వుచేసే పద్ధతి భూస్వాములు, అధిక లాభాపేక్షపరులు పేద గీత కార్మికులను దోపిడీ చెయ్యడానికి వినియోగించుకుంటున్నారని. అందుచేత ఆ పద్ధతిని రద్దుచెయ్యవలసిందిగాకోరారు. గీత కార్మికుల కోర్కెల సాధనకు వారిని సమీకరించవలసిందిగా పార్టీ శాఖలకు విజ్ఞప్తి చేసింది.

చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం

విజయవాడ, జూలై 19

కృష్ణాజిల్లా లోని చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం మచిలీపట్టణంలో యీనెల 15 వ తేదీన జరిగింది. సమావేశానికి శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షత వహించారు. చేనేత సహకార సంఘాల ప్రముఖులు పలువురు సమావేశానికి హాజరయారు.

చేనేతబట్టపై సంవత్సరం పొడవునా 5 శాతం రిబేటు యివ్వాలని, సంవత్సరంలో 45 రోజులు స్పెషల్ రిబేటు 10 శాతం యివ్వాలని. నిర్వహణ పెట్టుబడికి రుణాలు యిచ్చే విషయంలో రిజర్వు బ్యాంక్ షరతులను సులభతరం చెయ్యవలసిందిగాను, యింకా మరికొన్ని తీర్మానాలు చేశారు.

ప్రెస్ కార్మికుని మృతికి సంతాపం

ఏలూరు, జూలై 18

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు కార్మికుడు సన్యాసిరావు మృతికి రాష్ట్ర ప్రెస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ బవిరెడ్డి అప్పారావు, రాష్ట్ర యూనియన్ తరఫున సంతాపం వ్యక్తం చేశారు.

వ్యాఖ్యలు-విమర్శలు

ఫ్యూడల్ అట్టహాసం - దారిద్ర్యం

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మన దేశం వదిలి పెట్టివెళ్ళి దాదాపు 24 ఏండ్లు పూర్తి కావస్తున్నది. కాని వారి కాలం నాటి ఆడంబరాలు, అట్టహాసం మన ప్రభుత్వ యంత్రాంగంలో చెక్కు చెదర కుండా వున్నాయి. రాష్ట్రపతి భవన్, రాజ భవన్‌లు యిందుకు ప్రత్యక్ష నిదర్శనాలు

మరొకవైపు బూర్జువావర్గ పరిపాలన క్రింద స్వతంత్ర భారత దేశం అనుసరిస్తున్న పెట్టుబడిదారీ పంథా దుష్ఫలితంగా దారిద్ర్యం తాండవిస్తున్నది. అయినా 'సోషలిస్టు' నినాదాలతో ప్రజలను మభ్యపెట్టడానికి పాలకవర్గం ప్రయత్నిస్తోంది.

కేంద్రబడ్జెట్‌తో 'బీదరికాన్ని పారద్రోలడం' కాక బీదరికాన్ని వృద్ధిచేసే [illegible] తీసుకున్నది. ఆర్థిక వ్యత్యాసాల తగ్గింపుకు ఏదో చేయబోతున్నామని. నిరుద్యోగ నివారణకు రు. 50 కోట్లు కేటాయించామని బహుళ ప్రచారం చేసుకుంటున్నారు.

మాటలు కోటలు దాటుతున్నా కాలు గడపదాటదన్న సామెత బూర్జువావర్గ పాలకులకు పక్కాగా వర్తిస్తుంది.

నిరుద్యోగ నిర్మూలన కార్యక్రమానికి కేటాయించిన రు. 50 కోట్లలో సద్వినియోగ మయ్యేదెంతో ఎవరైనా హామీ ఇవ్వగలరా? అయినా బ్రహ్మరాక్షసికి ద్రాక్షపండు ఏమూలకుసరిపోతుంది?

స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాన్ని ఆక్రమించుకొని కోట్లకు పడగలెత్తిన పెద్దమనుషులున్నారు. వందలకోట్ల రూపాయలు పన్నులు ఎగరాయిలున్నదీ ఈ పెద్దలే. వారికి కష్టం కలిగించడం పాలకవర్గానికి యిష్టంలేదు.

మరొవైపున బీదరికాన్ని పారద్రోలుతాం అని నినాదాలిస్తున్నారు.

ప్రభుత్వ యంత్రాంగంలోని దుబారాతో పాటు రాజభవన్‌ల సరంజామా ప్రభుత్వ ప్రకటనలను అపహాస్యం చేస్తున్నది.

ఫ్యూడల్ భోగాలకు ప్రతీకలుగావున్న 19 రాజ్‌భవన్‌లు వెయ్యిఎకరాలస్థలాన్ని ఆక్రమించుకొని వున్నాయి. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ 342 ఎకరాలు. ఇటీవలవరకు సిమ్లాలో రాష్ట్రపతి నివాస్‌గావున్న భవనం 331 ఎకరాలు. హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయం 80 ఎకరాలు ఆక్రమించి వున్నాయి.

ఒక్క రాష్ట్రపతి భవన్ పైన(సాలీనా) 48 లక్షలు ఖర్చవుతుందని అంచనా.

రాష్ట్రపతి వేతనం నెలకు రు. 10 వేలు, గవర్నర్ వేతనం 5500. అద్దె చెల్లించాల్సిన పనిలేదు. ఇక అనేక అలవెన్సులు. ఉచిత సౌకర్యాలు, ప్రత్యేక హక్కులు ఎన్నో వున్నాయి.

తాను లేదా తన కుటుంబ సభ్యులు ధరించడానికి. వాడటానికి విదేశాలనుండి ఏ వస్తువులు దిగుమతి చేసుకున్నా గవర్నర్ కస్టమ్సు సుంకం చెల్లించనక్కరలేదు

తమ హోదాకు తగ్గట్లు వ్యవహరించడానికి గవర్నర్‌లకు గ్రాంటులు కూడా లభిస్తాయి వినోదం. కార్ల నిర్వహణ, సిబ్బంది, ప్రయాణపు ఖర్చుల క్రింద తమిళనాడు గవర్నరుకు రు. 3 లక్షల 20 వేలు, మహారాష్ట్ర గవర్నరుకు రు. 5 లక్షలు, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌కు రు. 3 లక్షల 70 వేలు, ఉత్తరప్రదేశ్ గవర్నర్‌కు రు. 3 లక్షలు పంజాబ్ గవర్నర్‌కు రు. 2 లక్షల 3 వేలు, బీహారు గవర్నర్‌కు రు. 1 లక్ష 94 వేలు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు రు. 2 లక్షల 73 వేలు లభిస్తాయి మిగతా గవర్నర్లందరికీ కూడా ఈ విధంగా లక్షలకొలది కేటాయించబడింది.

అంతేగాక తోటల పెంపకం. విద్యుచ్ఛక్తి, నీరు, పన్నులు వగైరా క్రింద తమిళనాడు గవర్నర్‌కు రు. 1 లక్ష 35 వేలు, మహారాష్ట్ర గవర్నర్‌కు రు. 6 లక్షల 50 వేలు లభిస్తోంది. రాష్ట్రానికీ, రాష్ట్రానికీ ఇది మారుతుంటుంది.

ఇక యెక్కడైనా అధికార ఉత్సవాలకు గవర్నర్‌లు హాజరైతే ముందు వెనుక కార్ల హోరు, సైరన్‌ల మోతలు చెవులు గింగురుమంటూ సాగుతాయి

బ్రిటిష్ కాలం మాదిరే నేడుకూడా గవర్నర్‌లను ప్రజలకు యింత దూరంగా వుంచడంలో ఔచిత్యం అర్థంకాదు.

ప్రజల సొమ్మునుగొట్టి వసూలుచేస్తున్న ధనాన్ని కొద్దిమంది భోగాలకోసం దుర్వినియోగం చేయడం శోచనీయం.

[illegible] సోషలిజంగూర్చి చేసే ప్రకటనలనుఇదిఅపహాస్యంచేస్తున్నది.

గవర్నర్ల నియామకం సంగతి చెప్ప నేఅక్కర్లేదు. రాష్ట్రపతి ప్రజాప్రతినిధులచే ఎన్నుకోబడాలి గవర్నర్‌లకదేమీ అక్కర్లేదు కేంద్ర ప్రభుత్వ పాలకుల దయ ఏజెంట్లే.

ఎన్నికల్లో ఒక నియోజకవర్గ ప్రజలచే తిరస్కరించబడ్డ వ్యక్తిని దొడ్డిత్రోవన గవర్నర్లను చేస్తున్నారు. దేశ ఐక్యత పరిరక్షణ కొరకు అనే పేరుతో ఒకనాడు సృష్టించబడ్డ గవర్నర్ పదవులు రాను రాను పాలక పార్టీ రాజకీయ నాయకులకు పునరావాస కేంద్రాలుగా తయారైనాయి.

గవర్నర్ సాధారణ భవనంలో నివసించినంత మాత్రాన ఆయన పదవికి, అధికారాలకు భిన్నతవరంనాడు. గవర్నర్ నివాసాన్ని మార్చాలని తమిళనాడు ప్రభుత్వంనిర్ణయించడం హర్షించదగినది.

భారతీయుని సగటు ఆదాయం సాలీనా రు. 525. కనీసం సగం జనాభా అంటే 25 కోట్ల మంది రోజూ కడుపునిండా తిండిలేకుండా జీవిస్తున్నారు. కొన్ని కోట్ల మంది తలదాచుకోడానికి నీడలేక అలమటిస్తున్నారు.

కొద్దిమందిగవర్నర్‌లకు లక్షోప లక్షలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న తీరుకూ ప్రజల జీవనాన్ని పోల్చిచూస్తే పాలక వర్గాల 'సోషలిజాన్ని' సులభంగా అర్థం చేసుకోవచ్చు.

కాంగ్రెస్ పాలకులు స్థాపించే సమసమాజం ఇదేనేమో.

ప్రభుత్వ యంత్రాంగంలోని(మంత్రులు ఉన్నతాధికారులతో సహా) దుబారా, ఆడంబరాలకు స్వస్తి చెప్పడంతోపాటు, ఆర్థిక వ్యవస్థపై గుత్త వర్గాలపట్టును దెబ్బ తీయాలి.

ఆర్థిక వ్యవస్థలో సమూలమైన సంస్కరణలు ప్రవేశపెట్టనిదే, పెట్టుబడిదారీ అభివృద్ధి పంథాను విడిచిపెట్టి, పెట్టుబడిదారీ సేతరపంథాను చేపట్టనిదే దేశం ఒక్క అడుగు కూడా ముందుకు వేయజాలదు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడవు.

ఇటువంటి ప్రజాహిత చర్యలు తీసుకోకుండా, 'దారిద్ర్యాన్ని పారద్రోలుతాం' అని ఎన్ని ప్రకటనలు చేసినా ప్రయోజనం సున్నకుసున్న హళ్ళికిహళ్ళి.

సామాజిక విప్లవానికి గుత్త పత్రికల విద్రోహం

శ్రీ చలపతిరావు ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జులై 18

ప్రజాప్రయోజనాలకు భిన్నంగా సామాజిక విప్లవానికి విద్రోహం తలపెడుతూ, భావప్రకటనా స్వేచ్ఛను కాల రాస్తున్న గుత్త పెట్టుబడిదార్లకు పత్రికలపైగల పట్టును తొలగించాలని 'నేషనల్ హెరాల్డ్' పత్రిక సంపాదకులు శ్రీ చలపతిరావు నేడిక్కడ డిమాండ్ చేశారు.

రాజ్యాంగ సవరణ సమస్యపై జరిగిన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల గోష్ఠిలో ఆయన పాల్గొన్నారు.

పత్రికలపై గుత్తసంస్థలపట్టు గురించి ఆయన ఒక పత్రం సమర్పించారు.

పత్రికా స్వేచ్ఛ- భావప్రకటనా స్వాతంత్ర్యాలకు సంబంధించి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఎ) (2) ను తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు.

"ఈ సవరణ లేకుండా ఏ తరహా స్వేచ్ఛకు అర్థమే లేదని, స్వేచ్ఛ పేరు చెప్పుకుంటున్న గుత్తపత్రికలు ప్రజాప్రయోజనాలకు భిన్నంగా సామాజిక విప్లవానికి విద్రోహం తలపెడుతున్నాయి" అని శ్రీ చలపతిరావు విమర్శించారు. యాజమాన్యం, పని విధానంలో మార్పు ఉన్నప్పుడే పత్రికలు ప్రజా ప్రయోజనాలను కాపాడుతాయి. పుటలను బట్టి ధర నిర్ణయించాలని ప్రెస్ కమిషన్ చేసిన సిఫార్సు సబబుగా ఉంటుందనీ. దీనివలన తగిన పోటీ ఉంటుందనీ ఆయన అన్నారు.

పత్రికా స్వేచ్ఛ అనేది ఊక పదమై పోయింది. సమానత్వం, న్యాయంకోసం ఏతరహానయినా నిరోధించడానికి ఈ పత్రికల పిండారీలు, థగ్గులు, ఈ పదాన్ని అదే పనిగా వల్లిస్తున్నారు.

అందుకని ఈ అసమానతను సరి చేయడానికి ఆర్టికల్ 19 ని సవరించాలి. అందువల్ల ప్రజాతంత్ర స్వేచ్ఛా పత్రికా ప్రపంచం పెరగగలదు ప్రజలకు సేవ చేయగలదు.

గత 16 సంవత్సరాలుగా ప్రెస్ కమిషన్ సిఫార్సులను పత్రికలు అమలు జరపక పోవడం విచారకరమని గృహ నిర్మాణ స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ అన్నారు.

ఈ సమస్య మరింత తీవ్రస్థాయికి చేరిందనీ, పత్రికా స్వేచ్ఛకు మున్నెన్నడూ లేనంతగా ప్రమాదమేర్పడిందనీ అన్నారు. పత్రికలను తమ చేతిలో పెట్టుకున్న గుత్త పెట్టుబడిదార్లు భావప్రకటనా స్వేచ్ఛనుకూడా అరికడుతున్నారని శ్రీ గుజ్రాల్ అన్నారు.

పత్రికల సంపాదకీయ స్వేచ్ఛ అనే మాటలో ఆస్తి సంపాదనలో పోటీ అనే పదంలో ఉన్నంత భ్రమే ఉన్నదని కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘునాథరెడ్డి అన్నారు. పత్రికా స్వేచ్ఛకు నిజమైన అర్థంలో రక్షణ ఇస్తూ రాజ్యాంగాన్ని సవరించాలన్నారాయన.

'గవర్నరుకు ధన్యవాదాలర్పించ నక్కరలేదు'

హైదరాబాదు, జులై 19

శాసనసభకాని, శాసనమండలికాని గవర్నరుకు ధన్యవాదాలర్పించవలసిన అవసరం లేదని నేడు శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయం అయిన వెంటనే శ్రీ పి. వి. రాఘవాచారి పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవదీశారు.

నేడు ప్రశ్నోత్తరాల తర్వాత, శాసనసభ శాసనమండలుల సంయుక్త సమావేశంలో మొన్న గవర్నరు ప్రసంగానికి ధన్యవాదా లర్పించే తీర్మానంపై చర్చ ప్రారంభం కానున్న సమయంలో పి. వి. రాఘవాచారి లేచి పై అభ్యంతరం తెలిపారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి మనకు సంక్రమించిన సంప్రదాయమనీ దీన్ని పట్టుకు ప్రాకులాడవలసిన పని లేదని పైగా మన రాజ్యాంగం ప్రకారం గవర్నరుగాని, రాష్ట్రపతిగాని శాసన సభలోను, పార్లమెంటులో ప్రసంగించడం వారి విధి అనీ అన్నారు. గవర్నరు చదివే ఉపన్యాసాన్ని మంత్రివర్గం తయారు చేస్తుందనీ అందులో గవర్నరుకు చదవడం తప్ప మరే బాధ్యత లేదనీ, అందుచేత గవర్నరుకు ధన్యవాదా లర్పించవలసిన పని లేదనీ శ్రీ రాఘవాచారి పేర్కొన్నారు.

పాయింట్ ఆఫ్ ఆర్డరును అధ్యక్షస్థానంలో వున్న శ్రీ పిడతల రంగారెడ్డి త్రోసివేస్తూ, ఇది చాలాకాలంగా సాగుతున్న సంప్రదాయమనీ, రూలింగ్‌పై చర్చించినప్పుడు యీ విషయాన్ని ప్రస్తావించవచ్చునని అన్నారు.

బ్రిటన్‌తో చైనా రాయబార స్థాయి సంబంధాలు

పెకింగ్, జులై 18

చైనా - బ్రిటన్ దౌత్యసంబంధాలను రాయబారస్థాయికి పెంచే అవకాశాలపై చైనా ప్రస్తుతం బ్రిటన్‌తో చర్చలు జరుపుతున్నదని ప్రధానమంత్రి చౌ-ఎన్-లై నేటి రాత్రి ఇక్కడ తెలియచేశారు.

రెండు దేశాల మధ్య 1950 లో దౌత్య సంబంధాలు ఏర్పడిన దగ్గరనుండి అవి ఛార్జిడ్ అఫైర్సు స్థాయిలోనే వున్నాయి

ఫ్రెంచి పార్లమెంటరీ ప్రతినిధి వర్గం సమావేశంలో చౌ-ఎన్-లై యీ విషయాన్ని తెలియచేశారు. అయితే యిప్పటికీ కొన్ని యిబ్బందులున్నాయని వివరించారు.

వచ్చే అక్టోబరులోపల ఉన్నత స్థాయీ ప్రతినిధివర్గాన్ని ఫ్రాన్స్ పంపడం జరుగుతుందని తెలియజేశారు.

శ్రీ తంగప్పన్‌నాయర్ వివరణ

కొచ్చిన్, జులై 18

కేరళ ఐక్యసంఘటనలో కొనసాగడానికి అవకాశం యివ్వాలని పి. యస్. పి. రాష్ట్ర సమితి చేసిన విజ్ఞప్తిని జాతీయ నాయకత్వం త్రోసిపుచ్చినప్పటికీ నేను రాష్ట్ర మహాసభ తీసుకొన్న నిర్ణయం నుంచి వెనక్కుపోయే సమస్యేలేదని రాష్ట్ర పి. యస్. పి. కార్యదర్శి శ్రీ పి. తంగప్పన్ నాయర్ నేటిరాత్రి యిక్కడ పత్రికా విలేకరులకు వివరించారు.

జులై 21వ తేదీనాటికి ఐక్యసంఘటన నుంచి వైదొలగాలని పి. యస్. పి. జాతీయ నాయకత్వం ఆదేశించింది. రాష్ట్ర పి.యస్.పి. కి సంబంధించినంతవరకు ఆ ఆదేశాన్ని పాటించాల్సిన అవసరంలేదని ఆయన అన్నారు.

శేషన్ ప్రభృతుల తొలగింపు

శ్రీ అత్తింగల్ గోపాలపిళ్ళై నాయకత్వాన ఉన్న రాష్ట్ర పి. యస్. పి. కార్యవర్గం నేటిరాత్రి సమావేశమై మాజీ ఆర్థికమంత్రి శ్రీ యన్. కె. శేషన్‌తో సహా 4 గురు సభ్యులను సస్పెండ్ చేసింది.

మిగతా ముగ్గురు సభ్యులు శ్రీయుతులు అఖిలేశ్వరన్, కృష్ణన్‌కుట్టి, గోపీకాదస్సులు. ఇప్పుడే సస్పెన్షన్‌కు గురైన నలుగురు సభ్యులు, రాష్ట్ర మహాసభ నుంచి వాకౌట్ చేసినవారిలో ఉన్నారు.

వాకౌట్‌లో పాల్గొన్న జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీ పి విశ్వంభరన్‌ను సస్పెండ్ చేయవలసిందిగా జాతీయ కార్యవర్గానికి రాష్ట్ర కార్యవర్గం సిఫార్సు చేసింది.

శేషన్‌గ్రూపు కమిటి

కేరళ రాష్ట్ర పి. యస్. పి. మహాసభ నుంచి వాకౌట్ చేసిన ప్రతినిధులందరూ శ్రీ పి. విశ్వంభరన్ అధ్యక్షతన సమావేశమై 21 మందితో కూడిన కమిటీని ఎన్నుకున్నారు.

శ్రీ యన్. కె. శేషన్ అధ్యక్షులుగా, శ్రీ యస్. యం. సూహ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

శ్రీ శేషన్ నాయకత్వాన ఉన్న కమిటీ నేటిరాత్రి సమావేశమై మంత్రివర్గానికి తమ బలాన్ని ఉపసంహరిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్‌కు తెలియచేయాలని నిర్ణయించింది.

జాతీయ నాయకత్వంతో విభేదించేవారి మహాసభ

పి. యస్. పి. - యస్. యస్. పి.ల విలీనం షరతులపై జాతీయ నాయకత్వంతో విభేదిస్తున్నవారి మహాసభ ఆగస్టు చివరివారంలోగాని, సెప్టెంబరు మొదటలోగాని తిరువనంతపురంలో జరుగనున్నది.

ఈ మహాసభలో అన్ని రాష్ట్రాలనుంచి పి. యస్. పి. కార్యకర్తలు పాల్గొంటారు. క్రొత్త పార్టీ నిర్మాణంతోసహా కార్యక్రమాన్ని ఈ మహాసభలో రూపొందిస్తారు.

విలీనం పత్రంపై తమ భిన్నాభిప్రాయాలను పశ్చిమ బెంగాల్, బీహారు, తమిళనాడ్, ఉత్తర ప్రదేశ్‌లలోని పి. యస్. పి. శాఖలు తెలియజేశాయని రాష్ట్ర పి. యస్. పి. కార్యదర్శి శ్రీ తంగప్పన్ నాయర్ నేటిరాత్రి వెల్లడించారు.

ఈ ప్రాతిపదికపైననే మహాసభను ఏర్పాటు చేయనున్నామని ఆయన చెప్పారు.

మహాసభకు అవసరమైన ఏర్పాట్లు చేయవలసిందిగాను, దేశంలోని వివిధ యూనిట్లకు ఆహ్వానాలు పంపించడానికి రాష్ట్ర పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు గోపాలపిళ్ళై, నాయర్‌లకు రాష్ట్ర కమిటీ అధికారమిచ్చింది.

శ్రీ కె. కె. అబూ వ్యాఖ్య

పార్టీ క్రమశిక్షణను ధిక్కరించి పదవికి అంటిపెట్టుకోవాలనే కొందరు నాయకుల వాంఛ ఫలితంగా పి. యస్. పి. లో చీలిక సంభవించిందని యస్. యస్. పి. కేరళశాఖ అధ్యక్షులు శ్రీ కె. కె. అబూ నేడు వ్యాఖ్యానించారు.

శ్రీయుతులు యన్. కె. శేషన్, విశ్వంభరన్ నాయకత్వాన ఉన్న పి. యస్. పి. ని తమ పార్టీ గుర్తిస్తుందని ఆయన అన్నారు.

పి. యస్. పి.లో, ఇతర పార్టీలలో చీలికను కమ్యూనిస్టుపార్టీ బాధ్యతాలని, తన మంత్రివర్గాన్ని నిలబెట్టుకోవడానికి 'నీతిమైన పద్ధతులను' శ్రీ అచ్యుతమీనన్ ఒడిగట్టుచున్నారని శ్రీ అబూ అర్థరహితమైన ఆరోపణలు చేశారు.

ఆస్తిహక్కు జన్మహక్కు కాదు

న్యూఢిల్లీ, జులై 18

ఆస్తిహక్కు అనేది ప్రభుత్వం జోక్యం చేసుకోలేని పవిత్రమైన జన్మహక్కేమీ కాదని ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాదులు శ్రీ ఆర్. కె. గార్గ్, శ్రీ ఎ. యస్. ఆర్. చారి స్పష్టీకరించారు. ఇది చట్టం సృష్టించిన హక్కేననీ, దానిని మార్చవచ్చుననీ అన్నారు.

"మన రాజ్యాంగం సామాజిక పరివర్తన" అన్న అంశంపై జరుగుతున్న సదస్సులో మాట్లాడుతూ వారు పై విధంగా తెలియచేశారు.

కొంత పరిమితి మించిపోయిన ఆస్తికి రాజ్యాంగపరమైన రక్షణ ఉండరాదనీ, కనీసం నష్టపరిహారంకూడా ఇవ్వరాదనీ శ్రీ మోహన్‌ధారియా, శ్రీ చారి అన్నారు. ఆర్టికల్ 31 (2) లో ఉన్న రక్షణను పూర్తిగా ఉపసంహరించాలని శ్రీ ఆర్. కె. గార్గ్ సూచించారు.

మిశ్రా బ్రాండు సోషలిజం

"ఒకరి గొంతుకోసి మరొకరికి పెడితేనే సోషలిజమని ఒక తప్పు అభిప్రాయం ఉన్నదని శ్రీ యస్. యన్. మిశ్రా సోషలిజానికి స్వంతభాష్యం చెప్పారు. ఆస్తి హక్కు సమస్యపై 'తప్పుడు వైఖరి' కూడదన్నారు. మాజీ రాజాలకు నష్టపరిహారం ఇవ్వరాదన్న శ్రీ మోహన్ ధారియాను ఆయన తీవ్రంగా విమర్శించారు. నష్టపరిహార మనేది నైతిక అవశ్యకత అని అన్నారు. నష్టపరిహారంలేకుండా ఆస్తి హక్కు రద్దుచేసేస్తే దేశంలో సోషలిజమూ రాదు. పేదరికమూ పోదు అని జోస్యం చెప్పారు.

నష్టపరిహార మనేది మహా పవిత్రమనే సూత్రం వీడను మనం వదిలించుకోవాలని శ్రీ ఎ యస్. ఆర్. చారి అన్నారు. ఈ నష్టపరిహారం బడుగ మనిషి సృష్టించుకున్నదే అని ఆయన స్పష్టీకరించారు

రాజ్యాంగంలోని 14, 19, 31 ఆర్టికల్సులో ఇచ్చిన రక్షణను ఉపసంహరించుకోవాలి లేదా సోషలిజం అనేమాటకు తిలోదకాలివ్వాలి అని శ్రీ ఆర్. కె గార్గ్ ఉద్ఘాటించారు.

ఈ గోష్ఠిలో చర్చలపై నివేదిక తయారు చేసేందుకు కార్యదర్శి శ్రీ కృష్ణకాంత్‌కు అధికార మివ్వబడింది. ఈ నివేదిక ప్రధానికి సమర్పిస్తారు.

గోష్ఠిలో వ్యక్తమయిన సాధారణ అభిప్రాయాన్ని శ్రీకృష్ణకాంత్ యిలా వివరించారు:

"రాజ్యాంగంలోని ఏ భాగాన్నయినా సవరించడానికి పార్లమెంటుకు హక్కుండాలి. ప్రాథమిక హక్కులకు, ఆదేశిక సూత్రాలకూ మధ్య వైరుధ్యం ఉండరాదు.

సుప్రీంకోర్టు మూడు తీర్పులలో పెట్టిన అడ్డంకుల్ని ప్రభుత్వం అధిగమించాలి. ఇవి గోలక్‌నాథ్ కేసు, బ్యాంకుల జాతీయకరణ కేసు, రాజభరణాల రద్దు కేసు.

నష్టపరిహారంపై సుప్రీంకోర్టు నిర్ణయం ఇక కొనసాగరాదు. నష్టపరిహారం లేకుండా గాని, పార్లమెంటు నిర్ణయించే నష్టపరిహారంతోగాని ఆస్తిని స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వానికి హక్కుండాలి.

దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థపై పెత్తనం సాగించేందుకు కొందరి చేతిలోనే ఆస్తి కేంద్రీకరించబడరాదు.

ఏ సవరణ తలపెట్టినా సుప్రీంకోర్టు మోకాలడ్డుతున్నందువల్ల పార్లమెంటు పనివిధానమే నిష్ఫలమైపోతున్నదని పార్లమెంటు సభ్యులు శ్రీ డి. పి. సింగ్ అన్నారు.

ప్రాథమిక హక్కుల అధ్యాయాన్ని పార్లమెంటు సవరించవచ్చుగానీ, ఆస్తి హక్కు మాత్రం ఆ అధ్యాయంలోనే ఉండాలని శ్రీ ముల్లా అన్నారు.

ఆస్తిహక్కు జన్మహక్కు కాదని సహాధ్యక్షత వహించిన న్యాయమూర్తి శ్రీ యస్. కె. దాస్ అన్నారు. ఈ ఆస్తిహక్కు అనేది రాజ్యాంగం సృష్టిమాత్రమే అందుకనిదీనిని సవరించవచ్చు. ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు, నష్టపరిహారం సమస్యను పార్లమెంటు నిర్ణయించవచ్చు. చట్టాన్ని దారుణంగా దుర్వినియోగం చేస్తేతప్ప ఆ సమస్యను కోర్టు కెక్కించనక్కరలేదని శ్రీ దాస్ అన్నారు.

నష్టపరిహారాన్ని నిర్ణయించే హక్కు పార్లమెంటుకే ఉండాలని యంగ్‌టర్క్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

పరిమితికి లోపల వున్న ఆస్తిని స్వాధీనం చేసుకుంటే నష్టపరిహారం ఇవ్వాలని శ్రీ మోహన్ ధారియా అన్నారు. ఆస్తి గనక పరిమితికిమించి ఉంటే నష్టపరిహారం ఇవ్వరాదు అన్నారు.

గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు నధిగమించాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 368 ని సవరించాలనీ దీనికిపార్లమెంటుకే అధికారం ఉండాలనీ న్యాయ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. యస్. గె అన్నారు. గోలక్‌నాథ్ కేసును పునఃపరిశీలించాల్సిందిగా సుప్రీంకోర్టును [illegible] అవకాశాలున్నాయి అన్నారు

పాత్రికేయుని హత్య

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, జులై 19

బెంగాలి దిన పత్రిక ఆనంద్ బజార్ పత్రికా విలేకరి శ్రీ రాకల్‌సహాను ఝార్‌గ్రాం లోని బింద్రా వద్ద తన నివాసగృహం సమీపంలో కొంతమంది దుండగులు దాడి చేసి హత్య చేశారు.

శ్రీ సహా నేడు ఉదయం 8 గంటలకు మార్కెట్‌కు వెళుతుండగా దుండగులు దాడి చేసి కత్తులతో పొడిచి చంపారు. ఆయన వయస్సు 40 సంవత్సరాలు.

జోర్డాన్‌తో ఇరాక్ సరిహద్దు మూసివేత

బీరూట్, జులై 19

జోర్డాన్‌తో సరిహద్దు, గగనతలాన్ని మూసివేయాలని ఇరాక్ నేడు నిర్ణయించింది.

పాలస్తీనా గెరిల్లాలపై జోర్డాన్ సైనిక చర్యలదృష్ట్యా యీ నిర్ణయాన్ని తీసుకున్నారు.

బాగ్దాద్‌లోవున్న జోర్డాన్ రాయబారిని వెనక్కి పిలిపించుకోవలసిందిగా ఇరాక్ ప్రభుత్వం నిన్నరాత్రి జోర్డాన్ ప్రభుత్వాన్ని కోరిందని బాగ్దాద్ రేడియో ప్రసారంలో తెలిపారు.

సూడాన్ విజ్ఞప్తి

పాలస్తీనా గెరిల్లాలపై జోర్డాన్ సైన్యం దాడులను నిలుపుచేసేందుకు జోక్యం చేసుకోవలసిందిగా సూడాన్ నేడు అరబ్ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది

పాలస్తీనా ఉద్యమంపై జోర్డాన్ దురాక్రమణ చర్యలను ఖండిస్తూ సూడాన్ ప్రభుత్వం జారీచేసిన ప్రకటన మధ్యాసియా వార్తాసంస్థ ప్రచారం చేసింది.

జేమ్స్‌బాండ్ అడుగుజాడల్లో కీసింగర్

సైగాన్, జులై 19

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ సలహాదారు హెన్రీ కీసింగర్ పాకిస్తాన్‌నుండి పెకింగ్‌కు మారు పేరుతో జేమ్స్‌బాండ్ పద్ధతిలో వెళ్లారు. అభిజ్ఞవర్గాలు నేడీ విషయం తెలిపాయి.

కీసింగర్ ఒక జర్మన్ పాస్‌పోర్టుతో ఈ రహస్య ప్రయాణం చేసిఉండవచ్చని వారు తెలిపారు. ఆయన పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ విమానంలో పెకింగ్ వెళ్ళారు. ఆయనతోపాటు అమెరికా జాతీయ భద్రతా దళానికి చెందిన ముగ్గురు ఉన్నారు. వారు అదే విమానంలో జూన్ 11న పాకిస్తాన్‌కు తిరిగి వచ్చారు.

ఇది రహస్య ప్రయాణం కనుక, వైట్‌హౌస్ స్టాఫ్ విమానంలోగాని, చైనా సైనిక విమానంలోగాని వెళ్ళడానికి వారు సాహసించలేక పోయారు. ఇలా వెళితే ఈ రహస్య ప్రయాణం సంగతి విమాన సిబ్బందికి తెలిసిపోతుందని ఆ వర్గాలు చెప్పాయి. అదీ కాక దారిపొడుగునా ఉన్న రాడార్ కేంద్రాలు సైనిక విమానం ప్రయాణాన్ని పసిగడితే అనుమానం రావడానికి ఆస్కారం ఉందని వారు తెలిపారు

కీసింగర్ పెకింగ్ బయల్దేరి వెళ్తుండగా కీసింగర్‌లాగే వున్న మరో వ్యక్తిని నథియాగలీ ప్రాంతానికి కారులో పంపించారు. కీసింగర్ ఇంకా పాకిస్తాన్‌లోనే ఉన్నారని చూసే వారిని మోసగించడానికి ఈ పద్ధతి అనుసరించారని రావల్పిండి వార్త తెలుపుతోంది. కీసింగర్ పాకిస్తాన్‌లోనే ఉన్నారని ప్రపంచాన్ని నమ్మించేందుకు "జూన్ 9, 10 తేదీల్లో పాక్ సైన్యాధికారి జనరల్ అబ్దుల్ హమీద్‌ఖాన్, రక్షణ కార్యదర్శి ఘియాజుద్దీన్ అహ్మద్‌లు కీసింగర్‌ను కలుసుకుని చర్చలు జరిపారు" అని పాక్ అధికార్లు ఒక పుకారును ప్రచారంలో పెట్టారు.

శరణార్థులకై అదనపు నిధులు

చావన్ వెల్లడి

న్యూఢిల్లీ, జులై 19

బంగ్లాదేశ్ శరణార్థుల సహాయ కార్యక్రమాలకై కేటాయించిన రు. 60 కోట్ల కన్నా అదనంగా నిధులను కేటాయిస్తూ ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో ఆర్థిక మంత్రి శ్రీ చావన్ అదనపు పద్దులను ప్రవేశ పెట్టనున్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చావన్ కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో నేడీ విషయాన్ని వెల్లడించారు.

1971-'72 బడ్జెట్‌లో శరణార్థులకై కేటాయించిన రు. 60 కోట్లను యిప్పటికే ఖర్చుపెట్టడం జరిగిందని అన్నారు.

విశ్వ విద్యాలయాల గ్రాంటులు

శాసన మండలిలో సభ్యుల సూచన

హైదరాబాద్, జులై 19

పి.యు.సి. రద్దుచెయ్యడంవలన ఇంటర్‌మీడియట్‌ను విశ్వవిద్యాలయాలకు అనుబంధించక పోవడంవల్ల రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలకు ఆదాయము తగ్గుతుందనీ, ఆ మేరకు గ్రాంటుల రూపంలో ప్రభుత్వము మూడు విశ్వవిద్యాలయాలకు ఆర్థికసహాయం చెయ్యాలని నేడు శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు.

విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానం చెపుతూ విశ్వవిద్యాలయాలకు బ్లాక్ గ్రాంట్లు నిర్ణయించే టప్పుడు వాటి ఆదాయ వ్యయాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయించుతామని ప్రత్యేకించి ఒక పద్దుకింద యింత ఆదాయం తగ్గింది కాబట్టి ఆ మేరకు గ్రాంటు పెంచవలసి వుందని అనడం ఆయన అన్నారు.

తిరువనంతపురంలో మార్క్సిస్టుల అరెస్టు

తిరువనంతపురం, జులై 19

నేటి ఉదయం మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు యిక్కడ మెయిన్‌రోడ్డుపై రాకపోకలకు అభ్యంతరకరంగా వ్యవహరిస్తూ, డ్యూటీలో వున్న ఒక పోలీసు కానిస్టేబులుపై దాడిచేసినందుకు 22 మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

మెయిన్‌రోడ్డు మీద వున్న [illegible] సర్వీస్ షాపులో సమ్మెను పురస్కరించుకుని మార్క్సిస్టులు ఈ చర్యకు పూనుకున్నారు. పోలీసు కానిస్టేబులు ఆ షాపువద్ద డ్యూటీలో ఉన్నారు.

పార్టు టైమ్ వర్కర్లను పూర్తి కాలం పనివారుగా గుర్తించి, వారి జీతాలు పెంచవలసిందిగా యీ సమ్మె జరుగుతోంది. ఈ షాపు ఎదుట ప్రదర్శన జరపడానికి యత్నించగా, పోలీసులు వారిని చెదర గొట్టారు. అంతకు ముందు, సుమారు 200 మంది మార్క్సిస్టులు శాసన సభ గేటువద్ద ప్రదర్శన జరిపారు.

పాక్ విమానయాన నిషేధంపై భారత్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జులై 19

భారతదేశం మీదుగా పాకిస్తాన్ విమానాలను నడపరాదని భారత ప్రభుత్వం విధించిన నిషేధంపై పాకిస్తాన్ చేసిన ఫిర్యాదును పరిశీలించే అధికారం అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థకు లేదని భారత ప్రభుత్వం తెలియజేసినట్లు నేడు లోక్‌సభలో విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు

భారత వైమానిక సంస్థ విమానాన్ని పాకిస్తాన్ లాహోరుకు బలవంతంగా మళ్ళించిన అనంతరం, ఈ సమస్యపై ఐ. సి. ఎ. ఒ. కు ఫిర్యాదు చేసిందని శ్రీ పి. కె. దేవ్‌కు మంత్రి చెప్పారు దీనిపై భారతదేశం ఐ. సి. ఎ. ఒ. కు ప్రాథమిక అభ్యంతరాలు తెలియజేసింది. కొంతకాలం తర్వాత తిరిగి యీ సమస్య విచారణకు వస్తుంది

ఐ. సి. ఎ. ఒ. సభ్య దేశాలు అన్నింటితో మనకు సంబంధాలు కలవనీ, మన కేసును స్పష్టంగాను, శక్తివంతంగాను తెలియచేస్తున్నామనీ శ్రీ హిరేన్ ముఖర్జీకి మంత్రి హామీ యిచ్చారు

పాకిస్తాన్ బలవంతంగా తరలించుకు పోయిన విమానానికి నష్టపరిహారం అడిగారా అని ప్రశ్నించగా, భారతదేశం ఆ హక్కును రిజర్వు చేసుకుని వుంచుకుందని అన్నారు.

మన విమానాన్ని బలవంతంగా తరలించుకుపోయిన ఇద్దరు వ్యక్తులను భారత్‌కు అప్పగించవలసిందిగా అడుగుతూనే వున్నామని కూడా చెప్పారు

ఏర్పాట్లు లేకుండా శిఖరాగ్ర చర్చలు వినాశకరం

కిసింగర్ ప్రకటన

వైమానికదళ విమానంలో, జులై 19

అన్ని ఏర్పాట్లు జరగకుండా అమెరికా - చైనా శిఖరాగ్ర సమావేశం జరగటం వినాశకరంగా వుంటుందని అధ్యక్షుడు నిక్సన్ సలహాదారుడు డాక్టర్ హెన్రీ కిసింగర్ నిన్న యిక్కడ అన్నారు.

అటువంటి పరిస్థితి ఎన్నడూ రాకుండా నివారించేందుకు ప్రాథమిక ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు.

శాన్ క్లెమెంట్ నుండి వాషింగ్టన్‌కు [illegible] నిక్సన్, కిసింగర్‌లను తీసుకు [illegible] వైమానిక దళం విమానంలో [illegible] కిసింగర్ మాట్లాడుతూ [illegible] పరిణామాలు వస్తాయి. [illegible] పెకింగ్‌లు దృఢ నిర్ణయంతో వుండాలన్నారు.

చైనా ప్రధాన మంత్రి చౌ [illegible] సమర్థుడు. గట్టి మనిషి. చౌ-ఎన్-లై [illegible] అయితే చర్చలు [illegible]. అమెరికా వార్తల గురించి [illegible] తెలుసు అని కిసింగర్ అన్నారు.

చైనా రాజధానికి ఏ విమానంలో వెళ్ళింది తెలియచేసేందుకు కిసింగర్ నిరాకరించారు. తనను గుర్తించకుండా వుండే విధంగా [illegible] చేస్తున్న కారణంగా పెకింగ్ [illegible] నుండి ప్రయాణం చేశానన్నారు.

చౌ-ఎన్-లైతో చర్చించేందుకు తీసుకు [illegible] విషయాలపై [illegible] ఇద్దరు సహాయకులను తీసుకువెళ్ళానని కిసింగర్ అన్నారు. చైనా రాజధానిలో తను ఎక్కడకు వెళ్ళేది ఎప్పుడో కూడా సహాయకులలో ఒకరికి తెలియదు.

చైనా - అమెరికా స్నేహ సంబంధాలపై యిబ్బందులు లేవనే భ్రమలు వారికి లేవు. అయితే పరస్పర గౌరవ ప్రతిపాదనపై చర్చలు జరిగాయన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల శాఖ (రహదారులు మరియు భవనములు)

టెలిగ్రాం "సూపరోడ్స్" టెలిఫోన్ నెం. 20326

చిట్ టెండరు నోటీసు

నెం. 17/71-72 తేది: 7-7-71

సీలువేసిన టెండర్లు "లంప్‌సమ్" కంట్రాక్టు పద్ధతిపై గుంటూరు రహదారులు, భవనములశాఖ, జాతీయ రహదారి సర్కిల్, సూపరింటెండింగు యింజనీరువారిచే యీ దిగువ నుదహరించిన పనులకు, వాటికెదురుగ సూచించిన ప్రకారము రిజిష్టరు అయిన కంట్రాక్టర్లనుండి తేది 19-8-71 మధ్యాహ్నము 3 గంటలకు గుంటూరులోని వారి ఆఫీసువద్ద తీసుకొనబడును.

టెండరు షెడ్యూలు కోరువారు, తాము సివిలు పనులకు సరియగు తరగతిలో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ప్రజా పనుల శాఖలో రిజిష్టరు అయినట్లు దాఖలా చూపవలెను. కంపెనీ కంట్రాక్టర్లు వారియొక్క ఘనతను, ఈ దిగువ పనులలో అనుభవమును ధ్రువపరచుచు సూపరింటెండింగు ఇంజనీరువారికి సంతృప్తికరమైన దాఖలా చూపవలెను.

క్ర. సంఖ్య	పని పేరు	పనికి సంబంధించిన జాతీయ రహదారి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతో సహా రు. పై.	దరావతు సొమ్ము రు.పై.	పని పూర్తిచేయు కాలము	టెండరు పెట్టుటకు అర్హత కలిగిన కంట్రాక్టరు తరగతి
1.	మద్రాసు - కలకత్తా జాతీయ రహదారి నెంబరు 5. కి. మీ. 189.958 నుండి 204.60 (మైలు 118/0 నుండి 127/0) వరకు గల కంకరపు దారును బలపరుచుట మరియు విశాల పరచుట. (Up to Sub base) (రెండవ పిలుపు)	ఒంగోలు	103/-	12,300/-	6 నెలలు	మూడవ తరగతి మరియు ఆపైన
2.	మద్రాసు - కలకత్తా జాతీయ రహదారి నెంబరు 5. కి. మీ 204.60 నుండి 219.228 (మైలు 127/0 నుండి 136/0) వరకు గల కంకరపు దారును బలపరచుట మరియు విశాల పరచుట (up to sub base) (రెండవ పిలుపు)	ఒంగోలు	103/-	10,300/-	9 నెలలు	రెండవ తరగతి ఆపైన

టెండరు షెడ్యూలుకొరకు దరఖాస్తులు 7-8-71 వ తేది సాయంత్రం 5 గంటలలోగా సూపరింటెండింగు ఇంజనీరు, జాతీయ రహదారి సర్కిలు (రహదారులు, భవనములు) గుంటూరు-4 వారికి చేరవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు నాల్గవ కాలములో సూచించిన విధముగ, ఆ మొత్తమును సంబంధించిన మూడవకాలములో సూచించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదార్లు, భవనములు) జాతీయ రహదారి డివిజనువారి ఖాతాకు "III Other Rmittances" పద్దునకు జమచేసిన చలానా మాత్రము జతచేయవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండరు షెడ్యూలు పై సూపరింటెండింగు ఇంజనీరు వారికార్యాలయములో తేది 10-8-71 నుండి 18-8-71 వరకు కార్యాలయము పనిచేయు కాలములో పొందవలెను, పోస్టుద్వారా షెడ్యూలు పంపబడవు.

(సం.) టి. శ్రీనివాస మొదలి,
సూపరింటెండింగు యింజనీరు,
జాతీయ రహదారి సర్కిలు,
గుంటూరు-4.

ఆంధ్రప్రదేశ్‌నందు ఎన్నికల జాబితాలు సవరణ చేయబడుచున్నవి

మీరు ఓటరు కాదా?

(ఎ) మీరు భారతదేశ పౌరులైయుండి

(బి) తేదీ 1-1-1971 నాటికి మీరు 21 యేండ్ల వయస్సువారైనా

మీరు ఓటరు అగుటకు మీకు మరొక అవకాశం లభించింది.

మరల యెన్యూమరేటరు యింటింటికి వస్తున్నాడు. దయచేసి యీ యెన్యూమరేషన్ సిబ్బందితో సహకరించండి. ఈ యెన్యూమరేటరు మీ యింటికి వచ్చినప్పుడు, అర్హులైన అందరిపేర జాబితాను - వారిపేర్లు యింతకుముందే పట్టిలలో ఉన్నాకూడా - తప్పకుండా లెక్కలలో చేర్పండి. యెన్యూమరేషన్ ఫారము నందు సంతకముచేసి, దాని నకలు కాపీ నొకదానిని, మీవద్ద భద్రంగా వుంచుకోండి.

యెన్యూమరేటరు మీ యింటికి రాకపోయినా, లేక మీకు తేదీ 25-7-1971 నాటిలోగా యెన్యూమరేషన్ నకలు కాపీ యివ్వకపోయినా మీరు వెంటనే మీకు సమీపమునగల రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు లేక, గ్రామ ప్రాంతమైన యెడల తహశీల్‌దారుగారికి, మరియు సిటీ అసెంబ్లీ నియోజక వర్గములైనయెడల డిప్యూటీ కమీషనరు, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ (ఫోన్ నెంబరు 42750) లేక అసిస్టెంట్ కమీషనర్ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, సికింద్రాబాద్, (ఫోన్ నెంబరు 72012) ఆయా సందర్భమునుబట్టి తెలియజేయ గోరడమైనది.

ఎస్. ఏ. క్వాదర్
ఛీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసరు.

కిలో బియ్యం 87 పైలకు అమ్మే ఏర్పాటు చేయాలి

కృష్ణా జిల్లా కలెక్టర్‌ను కోరుతూ జిల్లా కమ్యూనిస్టు సమితి తీర్మానం

విజయవాడ, జులై 18

"పెరిగిపోతున్న బియ్యంధరను అదుపులో పెట్టాలని, కిలో 87 పైసలు చొ॥ అన్ని డిపోలలో అమ్మే ఏర్పాటు చేయాలని, కృష్ణాజిల్లా కలెక్టరుకుకోరుతూ జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం తీర్మానించింది.

"కృష్ణాజిల్లా మెట్ట ప్రాంతాలలో యింత వరకు వర్షాలులేనందున కరువు పరిస్థితులేర్పడ్డాయని [illegible] పంటలు దెబ్బతినడం, పండించిన నాటుపొగాకు మార్కెటుమాంద్యం వలన నిల్వవుండిపోవడంతో రైతాంగం పరిస్థితి దారుణమయిందని, వ్యవసాయ కార్మికులు పనులుదొరకక దుర్భరమైన బాధలను అనుభవిస్తున్నారని జిల్లా కమ్యూనిస్టు సమితి తీర్మానంలో పేర్కొన్నది. ప్రభుత్వరుణాలు, బ్యాంకుల రుణాల వసూళ్లు తాత్కాలికంగా నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. కరువు పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరింది."

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం జులై 12,13 తేదీలలో విజయవాడలో శ్రీ మాలెంపాటి [illegible] రావు అధ్యక్షతన జరిగింది. సమావేశం తొలుత సోవియట్ వ్యోమగాములు డొబ్రొవోల్స్కీ, వాల్కొవ్, పెత్సయెవ్ ల మృతికి, తిరువూరు తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ తోలేటి అప్పారావు అకాలమృతికి, ప్రముఖ కమ్యూనిస్టు వృద్ధనాయకులు శ్రీపాటిబండ్ల రఘుపతిరావు మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించింది.

జిల్లా సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు ప్రదేశ్ సమితి నిర్ణయాలు, పార్టీ నిర్మాణ విషయంపై రిపోర్టు యిచ్చారు. జిల్లాలో గరిష్ట పరిమితి చట్టం మినహాయింపుల రద్దు ఫలితంగా వుత్పన్నమైన పరిస్థితిని, బంజరు భూముల పంపిణీ కార్యక్రమాన్ని సమావేశం సమీక్షించింది. జిల్లా పార్టీ మహాసభ అనంతరం సెప్టెంబరు మొదటివారంలో ఉల్లిపల్లి జమీందారుకు చెందిన మిగులు భూములను, మెట్ట తాలూకాల్లో మిగిలి వున్న పోరంబోకు బంజర్లను ఆక్రమించే ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నడపాలని జిల్లా సమితి నిర్ణయించింది. తాలూకా పార్టీ మహాసభలలో భూపోరాటాల కార్యక్రమానికి ప్రాధాన్యత నిచ్చి కార్యాచరణను కార్యకర్తలను, ప్రజలను సంసిద్ధం చేయాలని సమావేశం నిర్ణయించింది.

ఆగస్టు 18వ తేదీలోగా అన్ని తాలూకా, పట్టణ పార్టీ మహాసభల కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది.

కోజికోడ్ యూనివర్శిటీలో జర్మన్ భాష

తిరువనంతపురం, జులై 18

కోజికోడ్ యూనివర్శిటీలో జర్మన్ భాషా బోధనను త్వరలో ప్రవేశ పెట్టనున్నట్లు కేరళ విద్యామంత్రి శ్రీ మహమ్మద్ కోయా నేడిక్కడ చెప్పారు. దీనికయ్యే ఖర్చును భరిస్తామని జి. డి. ఆర్. వాగ్దానం చేసినట్లు ఆయన తెలిపారు.

భారత - జి. డి. ఆర్. మైత్రీమండలి కేరళ శాఖ మహాసభ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ ఆయన పై విషయం తెలిపారు.

సభలో రాష్ట్ర సి పి ఐ, డి. మంత్రి శ్రీ టి. కె. దివాకరన్ ప్రసంగిస్తూ జి. డి. ఆర్.ను భారతదేశం గుర్తించకపోవటం పట్ల విచారం వ్యక్తం చేశారు. జి. డి. ఆర్. ను భారతదేశం గుర్తించేట్లు చేయటం యీ మైత్రీ మండలి ధ్యేయంగా వుండాలన్నారు.

మద్రాసులోని జి. డి. ఆర్. కాన్సల్ జనరల్ హాన్‌దర్‌స్క్యజ్జే, భారత-జి.డి.ఆర్. మైత్రీ మండలి కార్యదర్శి శ్రీ కాటుగడ్డ ప్రసంగించారు.

నౌకల అభివృద్ధి నిధి అడ్వాన్సులు హెచ్చించే అవకాశం

న్యూఢిల్లీ, జులై 18

నౌకల అభివృద్ధి నిధికి యిచ్చే అడ్వాన్సులను చతుర్థ ప్రణాళికలో హెచ్చించే అవకాశం వున్నట్లు నౌకా పరిశ్రమ, రవాణా మంత్రిత్వశాఖ ద్వారా తెలియవస్తోంది.

నౌకల అభివృద్ధి నిధికి రు. 21 కోట్లు రుణాలు యిచ్చే నిమిత్తం బడ్జెటులో అవకాశం కల్పించబడిందని, మంత్రిత్వశాఖ 1970-71 వ సంవత్సర వార్షిక నివేదికలో పేర్కొంది. కాని పెరిగిపోయిన డిమాండ్‌కు అనుగుణంగా ఆ నిధికి రు. 30.5 కోట్లు అడ్వాన్సుగా యివ్వబడింది.

1971-72 సంవత్సరానికి రు. 35 కోట్లు యివ్వబడింది.

ప్రస్తుతం పెరిగి పోయిన ఖర్చుల దృష్ట్యా నౌకల అభివృద్ధి నిధి అడ్వాన్సుల నిమిత్తం చతుర్థ ప్రణాళికలో కేటాయించిన రు. 12.5 కోట్లు చాలవని. ప్రణాళిక చెల్లింపుశరతులను రూపొందించినప్పటి కంటె యిప్పుడు నౌకల ధరలు తీవ్రంగా పెరిగిపోయాయని తెలియజేసింది. అందుచేత, నౌకల అభివృద్ధి రంగ అవసరాల నిమిత్తం కేటాయింపులను ప్రణాళికలో తిరిగి అంచనా వేయవలసివుంది.

ఆ నివేదిక ప్రకారం, వివిధ పథకాల సమీక్ష సంవత్సరాంతంలో పెద్ద మొత్తం రుణం మంజూరు చేయబడినట్లు. నౌకల అభివృద్ధి నిధినుండి దానిని ఖర్చుచేసినట్లు తెలిపింది. గత 11 సంవత్సరాలలో మంజూరు చేయబడిన రుణాల మొత్తంలో 60 శాతం మంజూరు చేయబడింది. ఇదే కాలంలో మొత్తం చెల్లించిన సొమ్ము 33⅓ శాతం వుంది.

చతుర్థ ప్రణాళికలో నిర్ణయించిన 40 లక్షల టన్నుల నౌకల అభివృద్ధి లక్ష్యం మేరకు, నౌకారంగంలో యీ సంవత్సర కాలంలో ప్రధానమైన అభివృద్ధి సాధించబడింది.

కేరళలో పరిశ్రమల అభివృద్ధికి చర్యలు

ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ ప్రసంగం

త్రిచూర్, జులై 19

రాష్ట్రంలో జీడిపప్పు, పీచు, జౌళి, పెంకులాంటి సాంప్రదాయక పరిశ్రమలు ప్రస్తుతం తీవ్రమైన సంక్షోభంలో వున్నాయనీ, సంక్షోభాన్ని నివారించి, పరిశ్రమలను అభివృద్ధి చేయుటకు, రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటున్నదని ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ నిన్న యిక్కడ అన్నారు.

త్రిచూర్‌కు 20 కిలోమీటర్ల దూరంలో ఇరింజలకుడ పరిసర ప్రాంతాలలో [illegible] వద్ద జీడిపప్పు ఫ్యాక్టరీకి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఫ్యాక్టరీని రాష్ట్ర జీడిపప్పు అభివృద్ధి కార్పొరేషన్ తీసుకున్నది.

ఈ ఫ్యాక్టరీ ఒకటిన్నర సంవత్సరాల క్రితం మూతవేయబడింది. ఇప్పుడు 800 మంది కార్మికులకు జీవనోపాధి కల్పించారు.

నిరుద్యోగులైన అనేక మందికి జీవన భృతి కల్పించడానికి రాష్ట్రంలో కీలకమైన పెద్ద పరిశ్రమలు నిర్మించాలని ప్రయత్నిస్తున్నామని శ్రీ అచ్యుతమీనన్ చెప్పారు.

రాష్ట్ర వ్యాపితంగా మొత్తం 9 లక్షల మంది నిరుద్యోగులున్నారనీ, వీరుగాక 17 లక్షలమంది పాక్షికంగా ఉద్యోగాలు చేస్తున్నారని శ్రీ మీనన్ చెప్పారు.

వీరందరికి ఉద్యోగం కల్పించడం చాలా క్లిష్టమైన విషయం అని ఆయన చెప్పారు.

దీర్ఘకాలంగా మూసివేయబడి, యిటీవలనే ప్రారంభించబడిన శీతారామ్ జౌళిమిల్లును ప్రస్తావించారు.

[illegible] కుంతల పరిశ్రమ గూడా త్వరలో తిరిగి ప్రారంభించబడుతుందని. ప్రభుత్వ యాజమాన్యం క్రింద యిది తిరిగి తెరవబడుతుందని ఆయన చెప్పారు.

జీడిపప్పు పరిశ్రమ

జీడిపప్పు పరిశ్రమలోని సంక్షోభాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

మూసివేయబడిన జీడిపప్పు ఫ్యాక్టరీలు తెరవడానికి 40 లక్షల రూపాయలు యిస్తామని ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించారనీ. అయితే కేంద్రం యిప్పుడు 20 లక్షలు మాత్రమే యివ్వడానికి సిద్ధంగా వున్నట్లు వార్తలు వస్తున్నాయని అన్నారు.

పకడ్బందీగా నడిపే జీడిపప్పు ఫ్యాక్టరీలను స్వాధీనపరచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అనుకోవడంలేదని స్పష్టం చేశారు.

అయితే జీడిపప్పు పరిశ్రమపై ప్రభుత్వం ఒక కన్ను వేసి వుంచుతుందని అన్నారు.

ముడిజీడిపప్పు దిగుమతిని రాష్ట్ర వాణిజ్య సంస్థ స్వాధీనం చేసుకోవడం హర్షదాయకమైన అంశం. అయితే కార్పొరేషన్ అనుసరిస్తున్న పంపిణీ విధానాన్ని క్రమబద్ధం చేయాలని ఆయన చెప్పారు.

బెల్లంపల్లిలో ఐ.యన్.టి.యు.సి. సమ్మె విఫలం

బెల్లంపల్లి, జులై 18

బెల్లంపల్లి బొగ్గు గనులలోని గుమాస్తాలు జూన్ 20వ తేదీన ప్రారంభించిన సమ్మె. మందమర్రి డివిజన్‌కు చెందిన 11 మంది గుమాస్తాలు యీ నెల 16వ తేదీన డ్యూటీలలో చేరడంతో విఫలమైంది.

బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్‌లలోని ట్రేడ్స్‌మెన్‌కు జులై 16వ తేదీ నుండి సమ్మె చెయ్యవలసిందిగా కోల్ మైన్స్ లేబర్ యూనియన్ నాయకులు శ్రీయుత్. నాగమ్మారెడ్డి సలహాయిచ్చారు.

తగినంత మంది ముందుకురాకపోవడంతో. ట్రేడ్స్‌మెన్ సమ్మె పూర్తిగా విఫలమైంది. ఐ. యన్. టి. యు. సి. సభ్యులు కొద్ది మంది ట్రేడ్స్‌మెన్ సమ్మె చేస్తున్నారు. అత్యధిక సంఖ్యాకులు పనులకు హాజరవుతున్నారు.

విముక్తిపోరాట ప్రథమ దశలో విజయం

అవామీలీగ్ నాయకుని ప్రసంగం

బొంబాయి, జులై 19

యాహ్యాఖాన్ సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగుతున్న స్వాతంత్ర్య పోరాటం ప్రథమ దశలో ముక్తి ఫౌజ్ విజయం సాధించిందని, తుది విజయం సిద్ధించే రోజు ఎంతో దూరాన లేదని అవామీలీగ్ నాయకులు, బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధి మహమ్మద్ నూరుల్ క్వాదిర్ నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

బొంబాయి రేడియో కేంద్రమునుండి ప్రసారం చేసిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయం చెప్పారు.

అయిన యింకా యిలా అన్నారు:

"శత్రువుపై దెబ్బతీసే స్థితిలో మేము వున్నాం. ముక్తిఫౌజ్ సైనికశక్తి ఎంతో వున్నతంగా వుంది. బంగారు బంగ్లా అయిన బంగ్లాదేశ్ విముక్తి అన్న మా ఏకైక లక్ష్యాన్ని మేము చేపట్టబోతున్నాము".

పశ్చిమపాకిస్తాన్ సైన్యంపై జరుగుతున్న ఈ పోరాటం దీర్ఘకాలం కొనసాగుతుందా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆయన యిలా అన్నారు:

"మార్చి 25 నుండి ఏప్రిల్ చివరకు నేను ఢాకాలో వున్నాను. పాకిస్తాన్ సైన్యంచేసే జన హత్యాకాండను ప్రత్యక్షంగా చూశాను. [illegible] నా తల్లిదండ్రులు యేమైనారో నాకు తెలియదు.

నా భార్య బిడ్డా యేమైనారో తెలియదు. మార్చి 25 న మా యింటికి పోలేకపోయాను. మార్చి 27 న వెళ్ళాను. ఇంటిముందు 500 మంది భౌతికకాయాలు పడివున్నాయి. ఇంట్లోకి వెళ్ళడానికి వీలులేకపోయింది.

ముక్తి ఫౌజ్‌లో చేరిన వారందరి పరిస్థితి యింతే. మా స్వాతంత్ర్య పోరాటం తప్పక ఫలిస్తుంది. ఈ మహా పోరాటంలో సర్వంత్యాగం చేయుటానికి సిద్ధంగావున్నాము.

మరో ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ యిలా అన్నారు:

బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటం చాలా విస్తృతమైంది సాంస్కృతిక ఉద్యమం కంటె, స్వయం ప్రతిపత్తికై జరిగే పోరాటం కంటె యెక్కువ విస్తృతమైంది. ఇది సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగే విప్లవ పోరాటం బంగ్లాదేశ్ పోరాటం, సాంస్కృతిక పోరాటం-అవి లేదా వేర్పాటు ఉద్యమం అని చెప్పటం పొరపాటు. నిజం చెప్పాలంటే ముజిబుర్ రహ్మాన్ తయారుచేసిన ఆరు అంశాల కార్యక్రమం అటు పశ్చిమ పాకిస్తాన్‌కు. యిటు తూర్పుబెంగాల్‌కు వర్తిస్తుంది. సైనిక పాలనక్రింద నలిగిపోతున్న తూర్పు పాకిస్తాన్ ప్రజల ఆశయాలకు విరుద్ధంకాదు"

షేక్ ముజిబుర్ రహ్మాన్ ఎన్నడూ వేర్పాటు వాదాన్ని ప్రచారం చెయ్యలేదని ఆయన చెప్పారు.

చర్చలు జరుపుతుంటూ, పార్టీ నిషేధాజ్ఞ విధించి, నిమిత్తం లేకుండా బంగ్లాదేశ్‌పై అనుకోని దాడి చేశారు. దేశభక్తియుత శక్తులను సమర్థించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

నిన్న ఇక్కడ జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో శ్రీ మసానీ తన లేఖను విడుదల చేశారు.

తూర్పుబెంగాల్‌ను సైనికబలంతో జయించలేమని గుర్తించినప్పుడు పాక్ సైన్యం తన తుపాకులను భారతదేశం వైపుకు మళ్ళించవచ్చునని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

భారత విదేశాంగ విధానం క్రెమ్లిన్‌కు లొంగిపోయిందని. విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ తన కర్తవ్య నిర్వహణలో పూర్తిగా విఫలమయ్యారని శ్రీ మసానీ ఆరోపించారు.

యాహ్యాఖాన్ ప్రతిపాదన ఒక "వల"

స్వరణ్‌సింగ్ ప్రసంగం

[illegible] (పంజాబ్), జులై 18

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుంటానని యాహ్యాఖాన్ చెప్పినట్లు వచ్చిన వార్తలను ఒక "వల"గా విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

దీనికి బదులుగా సైనిక పాలకులు బంగ్లాదేశ్ సమస్యను పరిష్కరించేందుకు షేక్ ముజిబుర్ రహ్మాన్‌తో చర్చలు జరపవచ్చునని స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

పంజాబ్ కాంగ్రెసు కమిటీ జనరల్‌బాడీ సమావేశంలో ప్రసంగిస్తూ పాకిస్తాన్‌కు ఆయుధాలు సప్లయి చేస్తున్న అమెరికాను తీవ్రంగా విమర్శించారు. ఆయుధాల సప్లయి చేయని దేశాలను అభినందించారు.

పశ్చిమ పాకిస్తాన్, తూర్పు బెంగాల్‌లలో పరిస్థితి అదుపులో లేదు. [illegible] సైనిక పాలకులు ఎన్నికయిన ప్రజాప్రతినిధులకు అధికారాన్ని బదిలీ చేయకపోవడం వినాశకరమన్నారు. నూతన రాజ్యాంగాన్ని గురించి యాహ్యాఖాన్ ఇటీవల చేసిన ఒక ప్రకటన బూటకమని పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించాలని కోరుతూ సత్యాగ్రహం జరపాలనే జనసంఘ నిర్ణయాన్ని విమర్శిస్తూ దీనివలన లక్ష్యం బలహీనపడుతుందన్నారు.

బంగ్లాదేశ్ గుర్తింపుకై మధోక్ విజ్ఞప్తి

జైపూర్, జులై 18

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని వెంటనే గుర్తించి, ఆర్థిక, సైనిక, దౌత్యపరమైన మద్దతు నివ్వవలసిందిగా ప్రధానికి వ్రాసిన ఒక లేఖలో జనసంఘ్ నాయకులు శ్రీ బలరాజ్ మధోక్ కోరారు.

దేశంలో పాకిస్తాన్. చైనాల అనుకూల శక్తులను ఏరివేయుటానికి అన్ని

బంగ్లాదేశ్ సంఘీభావ మహాసభ సన్నాహాలు

న్యూఢిల్లీ, జులై 18

సెప్టెంబర్ 11, 12 తేదీలలో జరిగే అఖిల భారత బంగ్లాదేశ్ సంఘీభావ మహాసభ ఏర్పాట్లను చూసేందుకు సన్నాహక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఇండో-బంగ్లాదేశ్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో యీ నిర్ణయాన్ని తీసుకున్నారు.

శ్రీ డి. దాసుగుప్తా కన్వీనర్‌గా 44 మంది సభ్యులతో ఏర్పడే సన్నాహక కమిటీ మహాసభ ఏర్పాట్లను చేస్తుంది.

కమిటీలో డాక్టర్ త్రిగుణసేన్, వి. కె. కృష్ణమీనన్, శ్రీమతి సుభద్రజోషి. త్రిదిబ్ చౌదరి, [illegible]. [illegible], డాక్టర్ రణేన్‌సేన్, సత్‌పాల్ కపూర్ (అందరూ పార్లమెంటు సభ్యులే) వుంటారు.

యం. ఎ. పరీక్ష ఫలితాలు

విశాఖపట్నం, జులై 18

1971 మే లో ఆంధ్రాయూనివర్శిటీ నిర్వహించిన యం. ఎ. డిగ్రీ ఆంత్రోపాలజీ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారి నంబర్లు క్రింద యిస్తున్నాం.

ప్రథమ శ్రేణి: 2407 2410 2420

ద్వితీయ శ్రేణి: 2393 2401 2404 2408 2412 2413 2415 2417 2426

తృతీయ శ్రేణి: 2400 2402 2403 [illegible] 2418 2419 2422.

[illegible] 2395 2396 2397 2405 [illegible] 2411 2414 2416 2421 2423 ఈ నంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి.

హైదరాబాద్, జులై 18

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వరంగల్ వచ్చిన సందర్భంగా శాసనసభ్యులు శ్రీ పురుషోత్తమరావు నాయకత్వాన నల్లజెండాల ప్రదర్శన జరిపిన ప్రజాసమితి కార్యకర్తలపై లాఠీచార్జి జరిపారని ప్రజా సమితి కార్యదర్శి శ్రీ హయగ్రీవాచారి నేడిక్కడ ఒక ప్రకటనలో తెలిపారు.

కాలానుగుణ్యమైన డిజైనులకు
పాపులర్‌షూమార్ట్‌కు
దయచేయండి

కోనేరు వెంకట కృష్ణయ్య

దివి తాలూకా దాన్లపూడి గ్రామనివాసి శ్రీ కోనేరు రత్తయ్యగారి కుమారుడు వెంకట కృష్ణయ్యగారి ఆస్తులను బాకీవార్లచే ఎన్నుకో దత్త ట్రస్టుగా వేలం వేసి కంట్రాక్టుదారు వ్రాయించ యున్నారు. 12.8.71 పిమ్మట రిజిష్టరు చేయించి వచ్చిన మొత్తము దామాషా ప్రకారం పంచెదరు. ఎవరికైన న్యాయమైన అక్షేపణలున్నచో పై తేదీలోపల తెలియ చేయవచ్చును.

[illegible] ట్రస్టీ
కొడాలి దామోదరయ్య
M. A. L. L. B. అడ్వకేటు
కస్తూరిబాయి పేట, విజయవాడ-2


విశ్రాంతి పొందండి! చార్మినార్ త్రాగండి.
అచ్చమైన మేలిరకం పొగాకుల పరిమళము కమ్మదనం అనుభవించండి.
చార్మినార్ సిగరెట్లు యిండియాలో అతి విస్తారంగా అమ్ముడవటం కారణం.
CHARMINAR
THE VAZIR SULTAN TOBACCO CO.LTD HYDERABAD
38 పైసలకు 10
వజీర్ సుల్తాన్ తయారీ
CHVS-41-203 TEL

నాగార్జున సాగరు మహత్తు

నాగార్జున సాగరు వద్ద నీటిని పొదుపు చేసి, అదుపు చేసి, ఆనకట్టి కాలవలకు మళ్ళించి వినియోగిస్తారు. అలాగే "మార్గదర్శి" వద్ద డబ్బు కూడా. సభ్యుల డబ్బును పొదుపుచేసి, అదుపుచేసి, వారి ప్రయోజనాలకు అనుగుణంగా వినియోగించడంలో ఆంధ్రదేశంలో కల్లా పెద్ద "డబ్బు ఆనకట్ట" మార్గదర్శి.

అదుపు, ఆన, నిజాయితీలకు హామీ ఇస్తుంది ఆంధ్రప్రదేశ్ కొత్త చిట్ ఫండ్ చట్టం - మార్గదర్శి అనవరతం అమలు జరుపుతున్న ఆశయాలే ఇవి కాబట్టి ఈ కొత్త చట్టానికి సుస్వాగతం.

మీ భరోసా మా బాధ్యత. ప్రజాహితమే మా మతం!

మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ - సికింద్రాబాద్ - విజయవాడ - విశాఖపట్నం - గుంటూరు

kiron

చిన్న పొదుపు మొత్తాల మీద ఎక్కువ వడ్డీ రేటు పొందండి

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెంచిన వడ్డీ రేట్లు ఈ క్రింద కనుబరిచిన విధంగా ఇప్పుడు అమల్లో ఉన్నాయి.

ఇప్పుడు ఆదా చెయ్యకుండ ఉండగలరు !

	పాత రేటు	పెంచినరేటు
పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంకు:		
1) ఒక వ్యక్తి ఎకౌంటులు, కొందరు కలిసిన ఎకౌంటులు ప్రావిడెంట్ ఫండు.	3½%	4%
2) సంవత్సరం పొడుగునా రూ. 100 కనీసం మొత్తము	4%	4½%
3) రెండేండ్ల బ్లాక్‌డు డిపాజిట్లు	4½%	4¾%
పోస్టాఫీసు టైమ్ డిపాజిట్లు	6¼%నుంచి6¾% వరకు	6%నుంచి7¼% వరకు
పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్	6¼%	6½%
(7 ఏండ్ల నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు (4 వ ఇష్యూ))	7¼%	7½%

ఇంకా వివరాలను మీకు దగ్గరలోని పోస్టాఫీసు నుంచి తెలుసుకోండి. లేదా, రాష్ట్రంలో నేషనల్ సేవింగ్స్ ప్రాంతీయ డైరెక్టరుకు వ్రాయండి.

జాతీయ పొదుపు మొత్తాల వ్యవస్థ

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్, టి. వెంకటేశ్వరరావు. [illegible] వేములపల్లి శ్రీకృష్ణ, ముద్రాపకుడు: స్వతంత్ర భారత్ ప్రింటర్స్, విజయవాడ-4. R. No. 1136/57